RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

# లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రాంరెడ్డి

LGTV

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జిలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.
ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 14, | సంచిక ,259 | పేజీలు -12 | మంగళవారం -21 - జూలై - 2026 | వెల రూ.2/-

## పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం.. కోరలు చాస్తున్న పేదరికం

పాకిస్థాన్‌లో ప్రమాదకర స్థాయికి చేరిన పేదరికం




గడిచిన ఆరేళ్లలో 21.8శాతం నుంచి 28.9శాతానికి పెరిగిన వైనం




## తెలంగాణలో క్యూఆర్ కోడ్‌తో కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు..

### 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

- వారం రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కార్డుల పంపిణీ కార్యక్రమం
- క్యూఆర్ కోడ్‌తో పటిష్ఠ భద్రతా ఫీచర్లతో కొత్త కార్డుల రూపకల్పన
- ఆగస్టు నుంచి మూడు నెలల రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ
- రేషన్ సరుకులకు జులై 31 లోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోవడం తప్పనిసరి

## ఒకవైపు వర్షాలు, మరోవైపు సమావేశాలు..

# రెండూ దేశానికి మేలు చేయాలి

### తొలి ప్రైవేట్ రాకెట్ 'విక్రమ్-1' ప్రయోగాన్ని విజయవంతం చేసిన స్కైరూట్ యువతపై ప్రశంసలు

- పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ఫలప్రదం కావాలని ఆశాభావం వ్యక్తం చేసిన ప్రధాని
- దేశ యువత ఆకాంక్షలు, సామర్థ్యం అంతరిక్షంలానే అనంతమైనవని కొనియాడిన మోదీ
- భారత్ సాధిస్తున్న విజయాలు యాదృచ్ఛికం కాదని, ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు లభిస్తోందని వెల్లడి
- రాజస్థాన్ ఆయిల్ రిఫైనరీ, సెమీకండక్టర్ ప్లాంట్, గ్రీన్ హైడ్రోజన్ రైలు వంటి విజయాల ప్రస్తావన




ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడారు. ఈ వర్షాకాలం, అలాగే పార్లమెంట్ సమావేశాలు రెండూ దేశానికి ఫలప్రదంగా ఉండాలని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. దేశ యువత సాధిస్తున్న మిగతా 2 లో




## క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం దరఖాస్తులు..

- ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి ప్రభుత్వం శ్రీకారం
- జీహెచ్ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరిలో లక్ష ఫ్లాట్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది
- . క్యూర్ పరిధిలో తొలి విడతలో 26 నియోజకవర్గాల్లో.. ఒక్కో నియోజకవర్గానికి దాదాపు 500 ఇళ్ల చొప్పున ఇళ్ల నిర్మాణం
- ఉచితంగా స్థలం, రూ.5లక్షల సబ్సిడీని ప్రభుత్వం ఇవ్వనుంది

## డెంగీపై భారత్‌కు తొలి వ్యాక్సిన్.. 'క్యూడెంగా'కు ఆమోదం!

భారత్‌లో తొలి డెంగీ వ్యాక్సిన్‌కు ఆమోదం




- నాలుగు రకాల డెంగీ వైరస్‌ల నుంచి రక్షణ
- మూడు నెలల వ్యవధిలో రెండు డోసులు
- ప్రయోగాల్లో ఆస్పత్రి చేరికలను 84 శాతం తగ్గించిన వైనం
- దేశీయ తయారీతో ధర తగ్గే అవకాశం

## ఇరాన్ సైనిక స్థావరాలే టార్గెట్.. 'హర్మూజ్'లో సెంటకామ్ విధ్వంసం!

ఇరాన్‌పై వరుసగా తొమ్మిదో రోజు రాత్రి కూడా అమెరికా వైమానిక దాడులు




- వాణిజ్య నౌకలపై దాడులను అరికట్టడమే సెంట్‌కామ్ లక్ష్యం
- తీరప్రాంత నిఘా నేత్రాలు, వైమానిక రక్షణ వ్యవస్థలు, డ్రోన్ నిల్వ కేంద్రాలే లక్ష్యంగా దాడులు
- జోర్డాన్‌లోని అమెరికా సైనికులపై ఇరాన్ దాడికి ప్రతీకారం
- పశ్చిమాసియాలో 50,000 మందికి పైగా అమెరికా సైనికులు సర్వసన్నద్ధం

# అన్ని వర్గాలనూ కాంగ్రెస్ మోసం చేసింది

### కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయి

- ★ పనులు మాత్రం గడప కూడా దాటడం లేదు
- ★ వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. చేశారా?
- ★ రాష్ట్రంలోని అన్నివర్గాలనూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసింది
- ★ "కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయి.. మోటార్లు కాలిపోతున్నాయి.



హైదరాబాద్: కాంగ్రెస్ నేతల మాటలు కోటలు దాటుతున్నాయని.. పనులు మాత్రం గడప కూడా దాటడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. మిగతా 2 లో

## ప్రైవేట్ రాకెట్ ప్రయోగించిన యువతను ప్రశంసించిన ప్రధాని మోదీ

### స్కైరూట్ విజయం వేళ.. రాహుల్ వయసుపై ప్రధాని మోదీ చురకలు

- రాహుల్ గాంధీ వయసును ఉద్దేశించి పరోక్షంగా సెటైర్లు
- స్కైరూట్ బృందం సగటు వయసు 28 అని వెల్లడి
- తాను మాట్లాడుతోంది 56 ఏళ్ల యువకుడి గురించి కాదన్న ప్రధాని



ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై పరోక్షంగా విమర్శలు మిగతా 2 లో




## తెలంగాణలో ఎక్కువగా ఎల్‌నినో ప్రభావం

### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

- వరి వేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని.. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలి
- ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీళ్లు లేవని.. వర్షాలూ తక్కువే
- వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలి

## విపక్షాల నిరసనలతో హోరెత్తిన పార్లమెంటు...

# ఉభయసభలు నేటికి వాయిదా

### తీవ్ర గందరగోళం నడుమ ఉభయ సభలు రోజంతటికి వాయిదా

- నీట్ లీక్‌పై విపక్షాల నిరసనలతో ప్రారంభమైన పార్లమెంట్ సమావేశాలు
- నీట్ అంశాన్ని ప్రస్తావించకుండా మాట్లాడిన ప్రధాని మోదీ
- విద్యాశాఖ మంత్రి రాజీనామా కోరుతూ పార్లమెంట్ వద్ద ఆందోళనలు
- ఆగస్టు 13 వరకు 19 రోజుల పాటు కొనసాగనున్న సమావేశాలు



ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సోమవారం వాడివేడిగా ప్రారంభమయ్యాయి. నీట్-యూజీ పేపర్ లీక్ కుంభకోణంపై తక్షణమే చర్చ చేపట్టాలని డిమాండ్ చేస్తూ ప్రతిపక్షాలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగడంతో, తొలిరోజే ఉభయ సభలు రోజంతటికీ వాయిదా పడ్డాయి. ఈ సమావేశాలు ఆగస్టు 13 వరకు జరగనుండగా, మిగతా 2 లో




## పదో తరగతి ఫెయిల్.. గ్రేస్ మార్కులతో పాసయ్యా

### మంత్రి నారాయణ

- చదువుతో పేదరికాన్ని జయించవచ్చన్న మంత్రి నారాయణ
- పదో తరగతి ఫెయిల్ అయినా పట్టుదలతో పైకొచ్చానని వెల్లడి
- నెల్లూరులో ప్రతిభావంతులైన విద్యార్థులకు అవార్డుల ప్రదానం
- విద్యావ్యవస్థలో లోకేశ్ విప్లవాత్మక మార్పులు తెస్తున్నారని ప్రశంస
- అవకాశాలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు పిలుపు




## 'మన ఇల్లు -- మన లోకేశ్' కింద

### రెండో విడతలో 3 వేల మందికి పట్టాల పంపిణీ

- దశాబ్దాల మొండి సమస్యకు మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం
- మంగళగిరిలో దశాబ్దాల ఇంటి స్థలాల సమస్యకు మంత్రి లోకేశ్ పరిష్కారం
- ఈ నెల 21, 22 తేదీల్లో లబ్ధిదారులకు పట్టాలు అందించనున్న మంత్రి
- నిషేధిత జాబితాలోని భూములకు ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్లు జారీ

మంగళగిరి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని

# 'మన ఇల్లు -- మన లోకేశ్' కింద రెండో విడతలో 3 వేల మందికి పట్టాల పంపిణీ



మంగళగిరి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా నెలకొన్న జఠిలమైన భూ సమస్యకు రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం చూపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం కింద రెండో విడతలో సుమారు 3,000 కుటుంబాలకు ఈ నెల 21, 22 తేదీల్లో శాశ్వత పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని కొండవాలు, అటవీ, దేవాలయ భూముల్లో వేలాది కుటుంబాలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయి. అయితే, ఆ స్థలాలపై వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ ఆస్తులను పిల్లలకు బదిలీ చేయాలన్నా, అత్యవసరానికి రుణం పొందాలన్నా వీలుకాని దుస్థితి నెలకొంది. ఎన్నికల ప్రచారంలో ఈ సమస్యను గుర్తించిన లోకేశ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే తొలి విడతలో భాగంగా రత్నాల చెరువు, యర్రబాలెం, నీరుకొండ వంటి ప్రాంతాల్లో 3,002 మందికి సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములపై శాశ్వత హక్కులు కల్పించారు. ప్రస్తుతం రెండో విడతలో భాగంగా మంగళగిరి డీజీపీ కార్యాలయం సమీపంలోని సీకే కన్వెన్షన్ హాలులో పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ విడతలో అందించే పట్టాల మార్కెట్ విలువ కూడా సుమారు రూ.1,000 కోట్లు ఉంటుందని అంచనా.

వివిధ కేటగిరీల కింద పట్టాల పంపిణీ:

సెక్షన్ 22ఏ సమస్యకు పరిష్కారం: మంగళగిరి, నవులూరు గ్రామాల్లోని కొన్ని సర్వే నంబర్ల భూములు సెక్షన్ 22ఏ(1)(ఏ) కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉండటంతో 1,622 నివాస గృహాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఈ నిషేధాన్ని తొలగిస్తూ, ఆర్డీవో ధ్రువీకరించిన 'ప్రాపర్టీ ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ల'ను మంత్రి లోకేశ్ లబ్ధిదారులకు అందజేయనున్నారు. స్టీల్ బ్రిడ్జ్ నిర్వాసితులకు పట్టాలు: అమరావతిలో బకింగ్‌హామ్ కాలువపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంతో నిర్వాసితులైన 81 మందికి పునరావాసం కింద ఆత్మకూరు లేఅవుట్‌లో ప్లాట్లను కేటాయించారు. వీరికి సంబంధించిన పట్టాలను కూడా ఈ కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారు. G.O.Ms.No.30 కింద క్రమబద్ధీకరణ: 150 చదరపు గజాల లోపు విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరిస్తూ 906 పట్టాలను సిద్ధం చేశారు. వీటిలో తాడేపల్లి మండలానికి 630, మంగళగిరి మండలానికి 276 పట్టాలు ఉన్నాయి. మొత్తంమీద, దశాబ్దాలుగా కాగితాలపై హక్కుల్లేక అభద్రతాభావంతో జీవిస్తున్న వేలాది కుటుంబాలకు మంత్రి లోకేశ్ చొరవతో శాశ్వత భరోసా లభించనుంది.

## డెంగీపై భారత్‌కు తొలి వ్యాక్సిన్.. 'క్యూడెంగా'కు ఆమోదం!

ఢిల్లీ: వర్షాకాలం మొదలైతే డెంగీ భయం వెంటాడటం మనకు కొత్త కాదు. ఏటా వేలాది మంది ఆసుపత్రుల పాలవుతుంటారు. అలాంటి డెంగీ నియంత్రణలో భారత్ కీలక ముందడుగు వేసింది. దేశంలో తొలి డెంగీ వ్యాక్సిన్‌గా జపాన్‌కు చెందిన టకెడా కంపెనీ రూపొందించిన 'క్యూడెంగా'కు 'కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ (సీడీఎస్‌సీఓ) ఆమోదం తెలిపింది. దీంతో డెంగీ నివారణలో భారత్‌కు మరో కీలక ఆయుధం అందుబాటులోకి రానుంది. భారత్‌లో గత రెండు దశాబ్దాలుగా డెంగీ కేసులు వేగంగా పెరుగుతున్నాయి. పట్టణీకరణ, వాతావరణ మార్పులు, దోమల వ్యాప్తికి అనుకూల పరిస్థితులు, జనాభా పెరుగుదల ఇందుకు ప్రధాన కారణాలుగా నిపుణులు చెబుతున్నారు. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న డెంగీ కేసుల్లో దాదాపు మూడో వంతు భారత్‌లోనే ఉంటాయని అంచనా. ముఖ్యంగా వర్షాకాలం, ఆ తర్వాతి నెలల్లో ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులపై తీవ్ర ఒత్తిడి పడుతోంది. క్యూడెంగా (టీఏకే-003)ను జపాన్‌కు చెందిన ఔషధ సంస్థ టకెడా అభివృద్ధి చేసింది. ఇది లైవ్ అటెన్యుయేటెడ్ టెట్రావాలెంట్ వ్యాక్సిన్. అంటే డెంగీ వైరస్‌లోని నాలుగు రకాలైన డెన్‌వీ-1, డెన్‌వీ-2, డెన్‌వీ-3, డెన్‌వీ-4పై రోగనిరోధక శక్తిని పెంచేలా రూపొందించారు. ఈ వ్యాక్సిన్‌ను మూడు నెలల వ్యవధిలో రెండు డోసులుగా ఇస్తారు. చర్మం కింద ఇంజెక్షన్ రూపంలో వేస్తారు. డెంగీ అధికంగా ఉన్న దేశాల్లో సమగ్ర నియంత్రణ వ్యూహంలో భాగంగా దీన్ని వినియోగించాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) ఇప్పటికే సూచించింది. ఈ వ్యాక్సిన్‌కు మరో ప్రత్యేకత కూడా ఉంది. గతంలో అందుబాటులో ఉన్న డెంగ్‌వాక్సియా వ్యాక్సిన్ తీసుకునే ముందు వ్యక్తికి ఇప్పటికే డెంగీ సోకిందో లేదో రక్త పరీక్ష చేయాల్సి వచ్చేది. అలాంటి అవసరం క్యూడెంగాకు లేదు. డెంగీ వచ్చినా, రాకపోయినా ఈ వ్యాక్సిన్ ఇవ్వొచ్చు. దీంతో సామూహిక టీకా కార్యక్రమాలను సులభంగా నిర్వహించే అవకాశం ఉంటుంది. ప్రస్తుతం యూరోపియన్ యూనియన్, బ్రిటన్, బ్రెజిల్, ఇండోనేషియా, అర్జెంటీనా సహా 40కిపైగా దేశాల్లో ఈ వ్యాక్సిన్‌కు అనుమతులు లభించాయి. ఇప్పుడు ఆ జాబితాలో భారత్ కూడా చేరింది. క్యూడెంగా ప్రభావంపై నిర్వహించిన ట్రైడ్స్ ఫేజ్-3 క్లినికల్ అధ్యయనంలో 20 వేల మందికిపైగా పిల్లలు, యువత పాల్గొన్నారు. సుమారు నాలుగున్నరేళ్ల పరిశీలనలో ఆసుపత్రిలో చేరే పరిస్థితిని 84 శాతం వరకు తగ్గించినట్లు గుర్తించారు. ప్రయోగశాల పరీక్షల్లో నిర్ధారిత డెంగీ కేసులపై దాదాపు 61 శాతం రక్షణ కల్పించినట్లు వెల్లడైంది. గతంలో సోకిన వారికైనా, సోకని వారికైనా తీవ్రమైన డెంగీ ప్రమాదాన్ని తగ్గించడంలో మంచి ఫలితాలు కనిపించాయి. వైరస్ రకాన్ని బట్టి ప్రభావంలో కొంత తేడా ఉన్నప్పటికీ మొత్తం ఫలితాలు ఆశాజనకంగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. భారత్‌లో ఈ వ్యాక్సిన్ ధరను ఇంకా ప్రకటించలేదు. అయితే హైదరాబాద్‌కు చెందిన 'బయోలాజికల్-ఈ'తో టకెడా ఇప్పటికే ఉత్పత్తి ఒప్పందం కుదుర్చుకుంది. ఏడాదికి ఐదు కోట్ల డోసులు తయారు చేసే సామర్థ్యాన్ని లక్ష్యంగా పెట్టుకుంది. దేశీయంగా తయారీ ప్రారంభమైతే ధరలు తగ్గే అవకాశముందని భావిస్తున్నారు. మొదట ప్రైవేటు ఆసుపత్రుల్లో అందుబాటులోకి వస్తుందా, లేక ప్రభుత్వ టీకా కార్యక్రమంలో చేర్చుతారా అన్న విషయంపై త్వరలో స్పష్టత వచ్చే అవకాశం ఉంది.

## ఇరాన్ సైనిక స్థావరాలే టార్గెట్..
## 'హర్మూజ్'లో సెంటకామ్ విధ్వంసం!

ఢిల్లీ: పశ్చిమాసియాలో యుద్ధ మేఘాలు మరింతగా కమ్ముకున్నాయి. ఇరాన్ సైనిక సామర్థ్యాలను పూర్తిగా అణచివేయడమే లక్ష్యంగా అమెరికా సైన్యం తన దాడులను ఉద్ధృతం చేసింది. అమెరికా సెంట్రల్ కమాండ్ (సెంట్‌కామ్) అధికారికంగా వెల్లడించిన వివరాల ప్రకారం.. యూఎస్ దళాలు వరుసగా తొమ్మిదో రోజు రాత్రి కూడా ఇరాన్‌పై వ్యూహాత్మక వైమానిక దాడులతో విరుచుకుపడ్డాయి. అమెరికా కాలమానం ప్రకారం ఆదివారం రాత్రి 7 గంటలకు ఈ సరికొత్త దాడుల పర్వం ప్రారంభమైంది. అంతర్జాతీయంగా అత్యంత కీలకమైన హర్మూజ్ జలసంధి గుండా ప్రయాణించే వాణిజ్య నౌకలు, పౌర నావికులను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ దాడులకు పాల్పడుతోందని అమెరికా ఆరోపిస్తోంది. ఈ దాడులను తిప్పికొట్టేందుకే తాము వరుస దాడులు చేస్తున్నట్లు సెంటకామ్ ఎక్స్ ద్వారా స్పష్టం చేసింది. "ఇరాన్ సైనిక సామర్థ్యాలను నిర్వీర్యం చేసేందుకు మా దాడులు కొనసాగుతాయి" అని యూఎస్ కమాండ్ పేర్కొంది. అంతకుముందు జులై 18న కమాండర్ ఇన్ చీఫ్ ప్రత్యక్ష ఆదేశాల మేరకు ఇరాన్ దక్షిణ ప్రావిన్స్‌లలోని రక్షణ మౌలిక సదుపాయాలపై అమెరికా బాంబుల వర్షం కురిపించింది. గత 9 రోజులుగా జరుగుతున్న ఈ భీకర దాడుల్లో ఇరాన్‌కు చెందిన క్షిపణులు, డ్రోన్ నిల్వ కేంద్రాలు, తీరప్రాంత నిఘా వ్యవస్థలు, వైమానిక రక్షణ వ్యవస్థలను అమెరికా దళాలు విజయవంతంగా ధ్వంసం చేశాయి. జులై 17న జోర్డాన్‌లోని అమెరికా సైనికులను లక్ష్యంగా చేసుకుని దాడికి తెగబడిన ఇరాన్ రక్షణ దళానికి చెందిన 'ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్స్ కార్ప్స్' (ఐఆర్‌జీసీ) గ్రూపులపై కూడా అమెరికా గట్టి ప్రతీకారం తీర్చుకుంది. ప్రస్తుతం పశ్చిమాసియా ప్రాంతంలో 50,000 మందికి పైగా అమెరికా సైనికులు మోహరించి ఉన్నారని, ఏ క్షణంలోనైనా శత్రువులను తుత్తునియలు చేయడానికి వారు సిద్ధంగా ఉన్నారని సెంటకామ్ హెచ్చరించింది.

## పాకిస్థాన్‌ను చుట్టుముట్టిన ఆర్థిక సంక్షోభం..
## కోరలు చాస్తున్న పేదరికం

ఢిల్లీ: దాయాది దేశం పాకిస్థాన్‌ను పేదరికం చుట్టుముడుతోంది. గడిచిన ఆరేళ్లలో దేశ ఆర్థిక వ్యవస్థ తీవ్ర ఒడిదొడుకులకు లోనుకావడంతో నిరుపేదల సంఖ్య ప్రమాదకర స్థాయిలో పెరిగిపోయింది. వరుస ఆర్థిక సంక్షోభాలు, అధిక ద్రవ్యోల్బణం, బలహీనమైన వృద్ధి రేటు వంటి కారణాలతో కుటుంబ ఆదాయాలు గణనీయంగా క్షీణించాయి. ఫలితంగా దేశ జనాభాలో దాదాపు 29 శాతం మంది పేదరిక రేఖకు దిగువన జీవిస్తున్నారని ఒక తాజా నివేదిక వెల్లడించింది. 2018-19లో 21.8 శాతంగా ఉన్న పేదరికం, 2024-25 నాటికి 28.9 శాతానికి చేరింది. అంటే కేవలం ఆరేళ్లలోనే పేదరికం 7 శాతం పెరిగింది. హౌస్‌హోల్డ్ ఇంటిగ్రేటెడ్ ఎకనామిక్ సర్వే (హెచ్‌ఐఈఎస్), పాకిస్థాన్ సోషల్ అండ్ లివింగ్ స్టాండర్డ్స్ మెజర్‌మెంట్ (పీఎస్-ఎల్‌ఎం) డేటా ఆధారంగా 'డాన్' పత్రిక ఈ విశ్లేషణను ప్రచురించింది. దాదాపు ఆరేళ్ల విరామం తర్వాత విడుదలైన ఈ గణాంకాలు.. దేశం ఎదుర్కొన్న బహుళ సంక్షోభాల ప్రభావాన్ని స్పష్టం చేస్తున్నాయి. పట్టణ ప్రాంతాలతో పోలిస్తే గ్రామీణ ప్రాంతాలపై ఈ ప్రభావం మరింత తీవ్రంగా ఉంది. గ్రామీణ పాకిస్థాన్‌లో పేదరికం సుమారు 8 శాతం మేర పెరగగా, పట్టణ ప్రాంతాల్లో ఇది 6 శాతంగా నమోదైంది. పదేపదే తలెత్తిన చెల్లింపుల సంక్షోభం, కోవిడ్-19 మహమ్మారి, నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదల, దీర్ఘకాలిక స్థూల ఆర్థిక సర్దుబాట్లు వంటివి ఈ దుస్థితికి ప్రధాన కారణాలుగా నిలిచాయి. విశ్లేషకులు ఈ పరిస్థితిని జీవన ప్రమాణాల మెరుగుదల విషయంలో 'కోల్పోయిన దశాబ్దం'గా అభివర్ణిస్తున్నారు. గత రెండు సర్వేల మధ్య కాలంలో ద్రవ్యోల్బణాన్ని సర్దుబాటు చేసిన తర్వాత చూస్తే, సగటు కుటుంబ ఆదాయాలు, వినియోగం గణనీయంగా తగ్గినట్లు నివేదిక పేర్కొంది. ఆర్థిక వృద్ధి సానుకూలంగా ఉన్నప్పటికీ, పేదరికం పెరగడం ఆందోళన కలిగించే అంశం. ఈ వృద్ధి ఫలాలు ఎక్కువగా ఉన్నత ఆదాయ వర్గాలకే చేరాయని, దిగువ ఆదాయ వర్గాల వాస్తవ ఆదాయాలు, కొనుగోలు శక్తి తీవ్రంగా దెబ్బతిన్నాయని ఇది సూచిస్తోంది. పేద కుటుంబాలు ఎక్కువగా రోజువారీ వేతనాలపై ఆధారపడతాయి. అధిక ద్రవ్యోల్బణం, ఆర్థిక అంతరాయాల వల్ల ఈ వర్గాలే ఎక్కువగా నష్టపోయాయి. మరోవైపు, సంపన్న వర్గాలు రియల్ ఎస్టేట్, ఆర్థిక పెట్టుబడుల వంటి ఆస్తులను కలిగి ఉండటంతో, ధరల పెరుగుదల ప్రభావాన్ని తట్టుకోగలిగారు. దీంతో దేశంలో ఆదాయ అసమానతలు మరింత పెరిగాయి. ప్రస్తుత భౌగోళిక రాజకీయ అనిశ్చితులు, బాహ్య ఆర్థికపరమైన రిస్కుల మధ్య, పెరుగుతున్న పేదరికాన్ని, విస్తరిస్తున్న అసమానతలను పరిష్కరిస్తూనే ఆర్థిక వృద్ధిని కొనసాగించడం పాకిస్థాన్ ఆర్థిక వ్యవస్థకు పెను సవాలుగా మారింది.

## తెలంగాణలో ఎక్కువగా ఎల్‌నినో ప్రభావం
### మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

నల్గొండ: ఎల్‌నినో ప్రభావం తెలంగాణలో ఎక్కువగా ఉందని రాష్ట్ర మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. వరి వేస్తే ఇబ్బందులు ఎదురవుతాయని.. ఈ విషయంపై రైతులకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. నల్గొండ కలెక్టరేట్‌లో నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాల అధికారులతో మంత్రులు ఉత్తమ్, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ.. ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో నీళ్లు లేవని.. వర్షాలూ తక్కువేనన్నారు. వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా ప్రత్యామ్నాయ పంటల వైపు రైతులు మొగ్గు చూపాలన్నారు. తక్కువ నీరు అవసరమయ్యే పంటలు వేసుకోవాలని.. దీనిపై రైతులకు దిశానిర్దేశం చేయాలని అధికారులకు సూచించారు. ఎల్‌నినో పరిస్థితులకు తగ్గట్టుగా ఉమ్మడి నల్గొండ జిల్లా సిద్ధం కావాలని చెప్పారు.

## పదో తరగతి ఫెయిల్..
## గ్రేస్ మార్కులతో పాసయ్యా మంత్రి నారాయణ



అమరావతి: చదువుతో పేదరికాన్ని జయించవచ్చని, కష్టపడితే ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని ఏపీ పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం నెల్లూరు జిల్లాలో జరిగిన 'షైనింగ్ స్టార్ అవార్డ్స్ - 2026' కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లాతో కలిసి ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు, మెడల్స్, నగదు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మంత్రి స్ఫూర్తిదాయక ప్రసంగం చేశారు. ఈ కార్యక్రమంలో మంత్రి నారాయణ తన జీవితంలోని ఆసక్తికర విషయాలను విద్యార్థులతో పంచుకున్నారు. తాను పదో తరగతి ఫెయిల్ అయ్యానని, ఆ తర్వాత గ్రేస్ మార్కులతో పాస్ అయినట్లు వెల్లడించారు. ఆ వైఫల్యమే తనలో పట్టుదలను పెంచిందని, మూడేళ్ల డిగ్రీలో యూనివర్సిటీ టాపర్‌గా నిలిచి స్టాటిస్టిక్స్‌లో గోల్డ్‌మెడల్ సాధించానని గుర్తుచేసుకున్నారు. కష్టపడి చదివితేనే లక్ష్యాలను చేరుకోగలరని విద్యార్థులకు సూచించారు. చదువు పూర్తయ్యాక వీఆర్సీలో రూ.40 జీతానికి పార్ట్‌టైం లెక్చరర్‌గా పనిచేశానని, ప్రభుత్వ అధ్యాపకుడిగా అవకాశం వచ్చినా రాజీనామా చేసి, ట్యూషన్లు చెబుతూ కష్టపడి ఈ స్థాయికి వచ్చానని వివరించారు. యువనేత నారా లోకేశ్ ఆధ్వర్యంలో విద్యావ్యవస్థలో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయని మంత్రి కొనియాడారు. ఈ మార్పులను, అందివస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని ఆయన పిలుపునిచ్చారు.

## అన్ని వర్గాలనూ కాంగ్రెస్ మోసం చేసింది

వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని సీఎం రేవంత్‌రెడ్డి చెప్పారని.. చేశారా? అని ప్రశ్నించారు. రాష్ట్రంలోని అన్నివర్గాలనూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసం చేసిందన్నారు. తెలంగాణ భవన్‌లో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన పలువురు నేతలు బీఆర్‌ఎస్‌లో చేరిన సందర్భంగా కేటీఆర్ మాట్లాడారు. ప్రాణం ఉన్నంత వరకు బీఆర్‌ఎస్‌లోనే ఉంటానని చెప్పిన ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి మాటతప్పారన్నారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా పోచారంతోపాటు కాంగ్రెస్‌ను ఓడించాలని పిలుపునిచ్చారు. "కాంగ్రెస్ ప్రభుత్వంలో విద్యుత్ కోతలు ఎక్కువయ్యాయి.. మోటార్లు కాలిపోతున్నాయి. రైతులకు యూరియా అందించలేకపోతున్నారు. కేసీఆర్ హయాంలో రైతులకు అన్నీ ఇళ్ల వద్దకే వచ్చేవి. రూ.2లక్షల రుణమాఫీ చేశామని కాంగ్రెస్ నేతలు చెప్పారు. 30-40 శాతమైనా పూర్తిచేశారా? ఒక్క ఊరిలో అయినా వందశాతం రుణమాఫీ చేసినట్లు నిరూపించాలని సీఎం రేవంత్‌కు అసెంబ్లీలోనే సవాల్ విసిరా. కేసీఆర్ హయాంలో 11 సార్లు రైతుబంధు వేశారు. కాళేశ్వరంపై మాట్లాడినవన్నీ అబద్ధాలే అని ప్రజలకు తెలిసిపోతుందనే రేవంత్ నీళ్లు వదలడం లేదు. మేడిగడ్డ బ్యారేజ్‌లో కుంగిన రెండు పిల్లర్లకు మరమ్మతులు ఎందుకు చేయలేదు? ఎల్‌నినో వస్తుందని ఆరు నెలల ముందే శాస్త్రవేత్తలు చెబితే.. ప్రభుత్వం ఇప్పుడు సమీక్షలు చేస్తోంది. సరైన ప్రణాళిక లేకుండా సీఎం పనిచేస్తున్నారు" అని కేటీఆర్ విమర్శించారు.

## ప్రైవేట్ రాకెట్ ప్రయోగించిన యువతను ప్రశంసించిన ప్రధాని మోదీ

ఢిల్లీ: పార్లమెంట్ వర్షాకాల సమావేశాల ప్రారంభానికి ముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీపై పరోక్షంగా విమర్శలు గుప్పించారు. భారత్‌లో తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిన హైదరాబాద్ స్టార్టప్ 'స్కైరూట్ ఏరోస్పేస్'ను అభినందిస్తూనే, రాహుల్ గాంధీ వయసును ఉద్దేశించి ఆయన కీలక వ్యాఖ్యలు చేశారు. సోమవారం పార్లమెంట్ సమావేశాల సందర్భంగా మీడియాతో మాట్లాడిన ప్రధాని, దేశం సాధించిన ఇటీవలి విజయాలను ప్రస్తావించారు. "భారత్ నుంచి తొలి ప్రైవేట్ రాకెట్‌ను ప్రయోగించిన స్కైరూట్ స్టార్టప్ బృందం సగటు వయసు కేవలం 28 ఏళ్లేనని నాకు తెలిసింది. ఇంతటి అతి పిన్న వయస్కులు ఈ ఘనతను సాధించారు. నేను ఇక్కడ 56 ఏళ్ల 'యువకుడి' గురించి మాట్లాడటం లేదు... రోదసిలో త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించిన 28 ఏళ్ల యువత గురించి మాట్లాడుతున్నాను" అని మోదీ పేర్కొన్నారు. జూన్ మాసంలో 56వ ఏట అడుగుపెట్టిన రాహుల్ గాంధీని ఉద్దేశించే ప్రధాని ఈ వ్యాఖ్యలు చేసినట్లు స్పష్టమవుతోంది. హైదరాబాద్‌కు చెందిన స్కైరూట్ ఏరోస్పేస్ సంస్థ శనివారం 'విక్రమ్-1' రాకెట్‌ను విజయవంతంగా ప్రయోగించిన సంగతి తెలిసిందే. ఈ ప్రయోగం ద్వారా అమెరికా, చైనాల తర్వాత ప్రైవేట్ ఆర్బిటల్ ప్రయోగ సామర్థ్యాలను కలిగిన మూడో దేశంగా భారత్ రికార్డు సృష్టించింది. ప్రపంచవ్యాప్తంగా కేవలం కొన్ని దేశాలకు మాత్రమే పరిమితమైన ఈ ఘనతను భారత యువత సాధించడం దేశానికే గర్వకారణమని మోదీ కొనియాడారు. గత ఏడాది వర్షాకాల సమావేశాల కంటే ముందు ఓ భారత పౌరుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి చేరుకున్న అంశాన్ని కూడా ప్రధాని ఈ సందర్భంగా గుర్తుచేశారు. పార్లమెంట్ సమావేశాలు అర్థవంతంగా, ఫలప్రదంగా సాగాలని, ప్రజా సమస్యలపై లోతైన చర్చలు జరగాలని ఆయన ఆకాంక్షించారు.

## 'మన ఇల్లు -- మన లోకేశ్' కింద
### రెండో విడతలో 3 వేల మందికి పట్టాల పంపిణీ

మంగళగిరి: ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటూ, మంగళగిరి నియోజకవర్గంలో దశాబ్దాలుగా నెలకొన్న జఠిలమైన భూ సమస్యకు రాష్ట్ర ఐటీ, విద్య శాఖ మంత్రి నారా లోకేశ్ శాశ్వత పరిష్కారం చూపారు. ప్రభుత్వ భూముల్లో నివసిస్తున్న పేదలకు యాజమాన్య హక్కులు కల్పించే ప్రక్రియను వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, 'మన ఇల్లు -- మన లోకేశ్' కార్యక్రమం కింద రెండో విడతలో సుమారు 3,000 కుటుంబాలకు ఈ నెల 21, 22 తేదీల్లో శాశ్వత పట్టాలు పంపిణీ చేసేందుకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. మంగళగిరి నియోజకవర్గంలోని కొండవాలు, అటవీ, దేవాలయ భూముల్లో వేలాది కుటుంబాలు దశాబ్దాలుగా ఇళ్లు నిర్మించుకుని నివసిస్తున్నాయి. అయితే, ఆ స్థలాలపై వారికి ఎలాంటి చట్టబద్ధమైన హక్కులు లేకపోవడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. తమ ఆస్తులను పిల్లలకు బదిలీ చేయాలన్నా, అత్యవసరానికి రుణం పొందాలన్నా వీలుకాని దుస్థితి నెలకొంది. ఎన్నికల ప్రచారంలో ఈ సమస్యను గుర్తించిన లోకేశ్, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఆ మాట ప్రకారం, అధికారంలోకి వచ్చిన వెంటనే చర్యలు చేపట్టారు. ఈ ఏడాది ఏప్రిల్‌లోనే తొలి విడతలో భాగంగా రత్నాల చెరువు, యర్రబాలెం, నీరుకొండ వంటి ప్రాంతాల్లో 3,002 మందికి సుమారు రూ.1,000 కోట్ల విలువైన భూములపై శాశ్వత హక్కులు కల్పించారు. ప్రస్తుతం రెండో విడతలో భాగంగా మంగళగిరి డీజీపీ కార్యాలయం సమీపంలోని సీకే కన్వెన్షన్ హాలులో పట్టాల పంపిణీ కార్యక్రమం జరగనుంది. ఈ విడతలో అందించే పట్టాల మార్కెట్ విలువ కూడా సుమారు రూ.1,000 కోట్లు ఉంటుందని అంచనా.

వివిధ కేటగిరీల కింద పట్టాల పంపిణీ:

సెక్షన్ 22ఏ సమస్యకు పరిష్కారం: మంగళగిరి, నవులూరు గ్రామాల్లోని కొన్ని సర్వే నంబర్ల భూములు సెక్షన్ 22ఏ(1)(ఏ) కింద నిషేధిత ఆస్తుల జాబితాలో ఉండటంతో 1,622 నివాస గృహాల రిజిస్ట్రేషన్లు నిలిచిపోయాయి. ఈ నిషేధాన్ని తొలగిస్తూ, ఆర్డీవో ధ్రువీకరించిన 'ప్రాపర్టీ ఎంజాయ్‌మెంట్ సర్టిఫికెట్ల'ను మంత్రి లోకేశ్ లబ్ధిదారులకు అందజేయనున్నారు. స్టీల్ బ్రిడ్జ్ నిర్వాసితులకు పట్టాలు: అమరావతిలో బకింగ్‌హామ్ కాలువపై స్టీల్ బ్రిడ్జ్ నిర్మాణంతో నిర్వాసితులైన 81 మందికి పునరావాసం కింద ఆత్మకూరు లేఅవుట్‌లో ప్లాట్లను కేటాయించారు. వీరికి సంబంధించిన పట్టాలను కూడా ఈ కార్యక్రమంలో పంపిణీ చేయనున్నారు. G.O.Ms.No.30 కింద క్రమబద్ధీకరణ: 150 చదరపు గజాల లోపు విస్తీర్ణంలో ఉన్న ప్రభుత్వ స్థలాలను క్రమబద్ధీకరిస్తూ 906 పట్టాలను సిద్ధం చేశారు. వీటిలో తాడేపల్లి మండలానికి 630, మంగళగిరి మండలానికి 276 పట్టాలు ఉన్నాయి. మొత్తంమీద, దశాబ్దాలుగా కాగితాలపై హక్కుల్లేక అభద్రతాభావంతో జీవిస్తున్న వేలాది కుటుంబాలకు మంత్రి లోకేశ్ చొరవతో శాశ్వత భరోసా లభించనుంది.

## విపక్షాల నిరసనలతో హోరెత్తిన పార్లమెంటు...
## ఉభయసభలు నేటికి వాయిదా

మొదటి పేజి తరువాయి

ఈ సమావేశాలు ఆగస్టు 13 వరకు జరగనుండగా, మొత్తం 19 పనిదినాలు ఉన్నాయి. ఉదయం లోక్‌సభ ప్రారంభం కాగానే స్పీకర్ ఓం బిర్లా దివంగత సభ్యులకు నివాళులర్పించి, సభ గౌరవాన్ని కాపాడాలని సభ్యులను కోరారు. కానీ, ప్రతిపక్ష సభ్యులు నీట్ వివాదం, విద్యార్థుల ఆత్మహత్యలపై నినాదాలు చేస్తూ వెల్‌లోకి దూసుకెళ్లారు. దీంతో స్పీకర్ మొదట సభను మధ్యాహ్నం 12 గంటల వరకు, ఆ తర్వాత కూడా గందరగోళం కొనసాగడంతో రేపటికి వాయిదా వేశారు. రాజ్యసభలోనూ ఇదే తరహా దృశ్యాలు కనిపించాయి. సమావేశాలకు ముందు ప్రధాని నరేంద్ర మోదీ మీడియాతో మాట్లాడుతూ.. స్కైరూట్ రాకెట్ ప్రయోగం, హైడ్రోజన్ రైలు వంటి విజయాలను ప్రస్తావిస్తూ దేశ యువతను ప్రశంసించారు. అయితే, దేశవ్యాప్తంగా చర్చనీయాంశమైన నీట్ వివాదంపై ఆయన ఏమీ మాట్లాడలేదు. మరోవైపు, నీట్ లీక్‌లకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సీజేపీ (కాక్‌రోచ్ జనతా పార్టీ) ఆధ్వర్యంలో జంతర్ మంతర్ నుంచి పార్లమెంట్ వరకు ర్యాలీ చేపట్టారు. సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ నిరాహార దీక్ష కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో పార్లమెంట్ పరిసరాల్లో ఢిల్లీ పోలీసులు, ఆర్‌ఏఎఫ్ బలగాలతో భారీ భద్రత ఏర్పాటు చేసి, నిషేధాజ్ఞలు విధించారు. ఈ సమావేశాల్లో హోం మంత్రి అమిత్ షా 'జాతీయ గౌరవానికి అవమానాల నివారణ (సవరణ) బిల్లు'ను ప్రవేశపెట్టనున్నారు.

## క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం దరఖాస్తులు..

హైదరాబాద్: రాజధానిలో ఔటర్ రింగ్ రోడ్డు వరకు ఉన్న కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ(క్యూర్) పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. సచివాలయంలో ఈ పథకాన్ని మంత్రులు పొంగులేటి, పొన్నం, శ్రీధర్‌బాబు, అజారుద్దీన్ ప్రారంభించారు. పథకం విధివిధానాలు, అర్హతలు, దరఖాస్తుల ప్రక్రియపై ప్రకటన చేశారు. జీహెచ్‌ఎంసీ, సైబరాబాద్, మల్కాజిగిరిలో లక్ష ఫ్లాట్లు నిర్మించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. క్యూర్ పరిధిలో ఇల్లు, స్థలం లేని అల్పాదాయ వర్గాల కోసం ఈ పథకం తీసుకువస్తున్నారు. ప్రభుత్వ భూముల్లో హౌసింగ్ బోర్డు టవర్లను నిర్మించనుంది. క్యూర్ పరిధిలో తొలి విడతలో 26 నియోజకవర్గాల్లో.. ఒక్కో నియోజకవర్గానికి దాదాపు 500 ఇళ్ల చొప్పున ఇళ్ల నిర్మాణం చేపట్టనున్నారు. ఉచితంగా స్థలం, రూ.5లక్షల సబ్సిడీని ప్రభుత్వం ఇవ్వనుంది. లబ్ధిదారుల వాటా సుమారు రూ.6 లక్షలుగా హౌసింగ్ బోర్డు నిర్ణయించింది. ఎల్‌ఐజీ ఫ్లాట్ల దరఖాస్తు ఫీజు రూ.100, ఈఎండీ రూ.10 వేలుగా నిర్ణయించారు. ఫ్లాట్లు రాని వారికి ఈఎండీ రూ.10 వేలు తిరిగి ఇవ్వనున్నారు. ఈ మేరకు ఎల్‌ఐజీ ఫ్లాట్ల బ్రోచర్, అప్లికేషన్‌ను మంత్రులు విడుదల చేశారు. క్యూర్ పరిధిలో ఫ్లాట్ల కోసం రేపటి నుంచి ఆగస్టు 10 వరకు దరఖాస్తులు స్వీకరించనున్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. క్యూర్ పరిధిలో లక్ష ఇళ్ల కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. "పేదవాడి చిరుకోరిక సొంత ఇల్లు. గజం రూ. 2 లక్షల నుంచి రూ.3 లక్షలు ఉన్న ప్రాంతంలో కూడా ఇళ్లు నిర్మించి ఇస్తున్నాం. ఇందిరమ్మ రాజ్యంలోనే సొంత ఇల్లు సాకారం" అని తెలిపారు.

## తెలంగాణలో క్యూఆర్ కోడ్‌తో
## కొత్త స్మార్ట్ రేషన్ కార్డులు..
### 3 నెలల బియ్యం ఒకేసారి పంపిణీ

తెలంగాణ: తెలంగాణలో అర్హులైన పేదలకు కొత్త రేషన్ కార్డులు అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధం చేసింది. ప్రస్తుతం వినియోగిస్తున్న కాగితపు కార్డుల స్థానంలో అత్యాధునిక టెక్నాలజీతో కూడిన ప్లాస్టిక్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేయనుంది. వారం రోజుల్లోనే ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి ప్రారంభించేందుకు పౌరసరఫరాల శాఖ ముమ్మర ఏర్పాట్లు చేస్తోంది. హైదరాబాద్‌లో జరిగే ప్రధాన కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పీవీసీ స్మార్ట్ కార్డుల రూపంలో రేషన్ కార్డులు ఇవ్వడం ఇదే తొలిసారి. ప్రస్తుతం లబ్ధిదారులు వాడుతున్న ఏ4 సైజు కాగితపు కార్డులు త్వరగా చిరిగిపోవడం, పాడైపోతుండటంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. కొత్తగా అందించే స్మార్ట్ కార్డులపై లబ్ధిదారుడి వివరాలతో పాటు ప్రత్యేకమైన క్యూఆర్ కోడ్, ఆహార భద్రతా కార్డు నంబర్‌ను ముద్రించారు. భద్రతా ఫీచర్లతో పాటు సీఎం రేవంత్ రెడ్డి, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఫొటోలు కూడా ఉంటాయి. ఈ స్మార్ట్ కార్డుల ద్వారా ప్రజా పంపిణీ వ్యవస్థలో మరింత పారదర్శకత వస్తుందని అధికారులు విశ్వసిస్తున్నారు. రాజధానిలో సీఎం కార్యక్రమాన్ని ప్రారంభిస్తుండగా, అదే సమయంలో రాష్ట్రంలోని మొత్తం 119 అసెంబ్లీ నియోజకవర్గాల్లో స్థానిక ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీల చేతుల మీదుగా లబ్ధిదారులకు కొత్త కార్డులు అందజేయనున్నారు. ఈ బృహత్తర కార్యక్రమం కోసం పౌరసరఫరాల శాఖ సమగ్ర ప్రణాళికను రూపొందించింది.

ఒకేసారి మూడు నెలల బియ్యం

ఇదిలాఉంటే.. రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో పేదలకు ఇబ్బంది కలగకుండా కేంద్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఆగస్టు, సెప్టెంబర్, అక్టోబర్ నెలలకు సంబంధించిన రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయనుంది. ఆగస్టు 1 నుంచి నెల రోజుల పాటు రేషన్ దుకాణాలు తెరిచి ఉంటాయి. లబ్ధిదారులు మూడుసార్లు వేలిముద్రలు వేసి తమ కోటాను పొందవచ్చు. అయితే, ఈసారి రేషన్ సరుకులు పొందాలంటే ఈ-కేవైసీ తప్పనిసరి అని అధికారులు స్పష్టం చేశారు. ఈ-కేవైసీ పూర్తి చేసుకునేందుకు జులై 31ని ఆఖరి తేదీగా నిర్ణయించారు. ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన వారు కూడా తమకు దగ్గరలోని రేషన్ దుకాణంలో ఈ-కేవైసీ పూర్తి చేసుకోవచ్చని అధికారులు సూచించారు. గడువులోగా ఈ-కేవైసీ పూర్తి చేసుకోని వారికి రేషన్ సరుకులు అందవని స్పష్టం చేశారు.

## ఒకవైపు వర్షాలు, మరోవైపు సమావేశాలు..
## రెండూ దేశానికి మేలు చేయాలి

మొదటి పేజి తరువాయి



దేశ యువత సాధిస్తున్న అద్భుత విజయాలను కొనియాడుతూ, వారి సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలె అనంతమైనవని ప్రశంసించారు. "వర్షాకాలం అయినా, వర్షాకాల సమావేశాలైనా రెండూ చాలా ఫలప్రదమైనవి. ఈ రెండూ ఫలవంతంగా సాగినప్పుడు దేశ సంక్షేమానికి, సర్వ జీవుల సంక్షేమానికి మేలు జరుగుతుంది. అందుకే ఈసారి కూడా రెండూ సఫలం కావాలని కోరుకుంటున్నాను" అని ప్రధాని అన్నారు. గత నెలలో దేశం జాతీయ, అంతర్జాతీయ, అంతరిక్ష రంగాలలో అనేక మైలురాళ్లను అధిగమించిందని, ఈ విజయాల పరంపర దేశ పౌరులలో గర్వాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు. అంతరిక్ష రంగంలో యువత సాధిస్తున్న విజయాలను ప్రధాని ప్రత్యేకంగా ప్రస్తావించారు. గతేడాది వర్షాకాల సమావేశాలకు ముందు ఒక భారతీయుడు అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రానికి (ఐఎస్‌ఎస్) చేరుకున్నారని గుర్తుచేశారు. ఈసారి హైదరాబాద్‌కు చెందిన 'స్కైరూట్ ఏరోస్పేస్' అనే సంస్థ 'మిషన్ ఆగమన్' కింద దేశంలోనే తొలి ప్రైవేట్ ఆర్బిటల్ రాకెట్ 'విక్రమ్-1'ను విజయవంతంగా ప్రయోగించిందని తెలిపారు. "స్కైరూట్‌లో పనిచేస్తున్న యువత సగటు వయసు కేవలం 28 సంవత్సరాలు. నేను 56 ఏళ్ల యువకుడి గురించి మాట్లాడటం లేదు, 28 ఏళ్ల సగటు వయసున్న యువత గురించి మాట్లాడుతున్నాను. వీరు అంతర్జాతీయ స్థాయిలో భారత పతాకాన్ని సగర్వంగా ఎగరవేశారు" అని మోదీ అన్నారు. భారతదేశ ప్రతిష్ఠ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు, ఆమోదం పొందుతోందని ప్రధాని వివరించారు. "ఇది యాదృచ్ఛికంగా జరుగుతున్నది కాదు. ఇదొక శక్తిమంతమైన సందేశం. మన దేశ యువత సామర్థ్యం, ఆకాంక్షలు అంతరిక్షం వలె అపరిమితమైనవి అనడానికి ఇంతకంటే స్ఫూర్తిదాయకమైన సందేశం మరొకటి ఉండదు" అని ఆయన వ్యాఖ్యానించారు. ఇదే సమయంలో దేశంలో సాధించిన ఇతర విజయాలను కూడా ప్రధాని గుర్తుచేశారు. రాజస్థాన్‌లో భారీ ఆయిల్ రిఫైనరీని జాతికి అంకితం చేయడం, దేశంలో మూడో సెమీకండక్టర్ ప్లాంట్‌ను ప్రారంభించడం, ప్రపంచంలో అతికొద్ది దేశాల వద్ద మాత్రమే ఉన్న గ్రీన్ హైడ్రోజన్ ఆధారిత రైలును అందుబాటులోకి తీసుకురావడం వంటివి జరిగాయని తెలిపారు. "ఈ విజయాలన్నీ భారతదేశ శాస్త్రవేత్తలు, ఇంజనీర్లు, ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలు, కార్మికుల అంకితభావానికి నిదర్శనం. వీరంతా దేశం కోసం కలిసికట్టుగా పనిచేస్తున్నారు" అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

# వైద్య సేవకు అక్షర రూపం
# డాక్టర్ చిరంజీవి జీవిత గాథను ఆవిష్కరించిన గ్రంథం

అసాధారణ వైద్య సేవలు... అచంచల సంకల్పం... మానవత్వానికి ప్రతిరూపమైన డాక్టర్ చిరంజీవి జీవితాన్ని భావితరాలకు అందించిన రచయిత డాక్టర్ రాహుల్

వైద్య విద్యార్థులు, యువత, ప్రతి వైద్యుడు తప్పక చదవాల్సిన స్ఫూర్తిదాయక గ్రంథమని కొనియాడిన ప్రముఖులు




కుత్బుల్లాపూర్ జులై 20 (లోకల్ గైడ్ ప్రతినిధి) భారతదేశంలో తొలి మహిళా ఆర్థో రోబోటిక్ శస్త్రచికిత్స నిపుణురాలు, ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యురాలు డాక్టర్ చిరంజీవి అసాధారణ జీవిత ప్రయాణాన్ని అక్షరరూపంలో ఆవిష్కరిస్తూ రచయిత డాక్టర్ రాహుల్ రచించిన గ్రంథం నేడు ఘనంగా ఆవిష్కరించబడింది. ఈ కార్యక్రమానికి వైద్యులు, ప్రముఖులు, వైద్య విద్యార్థులు, సామాజికవేత్తలు, సాహితీ అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై రచయితను, డాక్టర్ చిరంజీవిని అభినందించారు. ఈ గ్రంథంలో ఒక సాధారణ వైద్యురాలిగా ప్రారంభమైన డాక్టర్ చిరంజీవి ప్రయాణం ప్రపంచ స్థాయి గుర్తింపు పొందిన శస్త్రచికిత్స నిపుణురాలిగా ఎలా ఎదిగిందో హృద్యంగా వివరించారు. కఠోర శ్రమ, క్రమశిక్షణ, అంకితభావం, మానవత్వం కలిస్తే అసాధ్యమంటూ ఏదీ ఉండదని ఈ గ్రంథం స్పష్టంగా తెలియజేస్తుంది. ఈ సందర్భంగా రచయిత డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ, తన జీవితంలో మూడు వేల మందికి పైగా వైద్యులను కలిసే అవకాశం లభించిందని, అయితే డాక్టర్ చిరంజీవి వ్యక్తిత్వం, సేవా దృక్పథం, రోగుల పట్ల ఆమె చూపించే ప్రేమ, ఆప్యాయత తనను ఎంతగానో ప్రభావితం చేశాయని అన్నారు. డాక్టర్ చిరంజీవి చేసిన శస్త్రచికిత్సలు వేల సంఖ్యలో ఉన్నాయని, ఆమె వద్ద చికిత్స పొందిన ప్రతి రోగి ఆమెను వైద్యురాలిగా మాత్రమే కాకుండా తమ కుటుంబ సభ్యురాలిగా భావిస్తారని చెప్పారు. రోగుల అనుభవాలు, వారి కృతజ్ఞతలు, వారి జీవితాల్లో వచ్చిన మార్పులే ఈ గ్రంథానికి మూలాధారమని తెలిపారు. కార్యక్రమంలో మాట్లాడిన డాక్టర్ పద్మలక్ష్మి తన అనుభవాన్ని పంచుకుంటూ, తనకు 66 సంవత్సరాల వయస్సులో తీవ్ర మోకాలి సమస్య కారణంగా నడవడం కూడా కష్టంగా మారిందని చెప్పారు. ప్రయాణాలు చేయడం, కొండ ప్రాంతాల్లో నడవడం తనకు ఎంతో ఇష్టమని, కానీ ఆరోగ్య సమస్యతో ఆ కల నెరవేరదనుకున్న సమయంలో డాక్టర్ చిరంజీవిని సంప్రదించానని తెలిపారు. ఆమె విజయవంతంగా శస్త్రచికిత్స నిర్వహించిన తర్వాత తిరిగి సాధారణ జీవితంలోకి వచ్చానని, ఇప్పుడు ఎలాంటి ఇబ్బంది లేకుండా కొండ ప్రాంతాల్లో కూడా నడుస్తూ, తన జీవిత ఆశయాలను నెరవేర్చుకుంటున్నానని భావోద్వేగంతో చెప్పారు. తన జీవితానికి కొత్త వెలుగు చూపిన వైద్యురాలు డాక్టర్ చిరంజీవేనని కొనియాడారు. రచయిత డాక్టర్ రాహుల్ సతీమణి మాట్లాడుతూ, ఈ గ్రంథ రచన కోసం డాక్టర్ రాహుల్ ఎంతో శ్రమించారని తెలిపారు. డాక్టర్ చిరంజీవి జీవితంలోని ప్రతి అంశాన్ని లోతుగా అధ్యయనం చేస్తూ ఎన్నో నెలల పాటు అర్ధరాత్రులు, తెల్లవారుజామున వరకు మేల్కొని రచన కొనసాగించారని చెప్పారు. ఈ గ్రంథం వెనుక అపారమైన పరిశోధన, కృషి, అంకితభావం దాగి ఉందన్నారు. డాక్టర్ రాహుల్ మాట్లాడుతూ, ఈ గ్రంథం రూపుదిద్దుకోవడానికి ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన ప్రతి ఒక్కరికీ తన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యంగా డాక్టర్ చిరంజీవి అందించిన సహకారం, విలువైన సమాచారం, తనపై ఉంచిన నమ్మకం, అలాగే తన సతీమణి అందించిన ప్రోత్సాహం లేకపోతే ఈ గ్రంథం వెలువడేదే కాదని అన్నారు. డాక్టర్ చిరంజీవి జీవితం కేవలం ఒక వైద్యురాలి విజయగాథ మాత్రమే కాదని, సేవ, మానవత్వం, క్రమశిక్షణ, అంకితభావం, ఆత్మవిశ్వాసం కలిస్తే సాధారణ మనిషి కూడా అసాధారణ శిఖరాలను అధిరోహించగలడని ఈ గ్రంథం చాటిచెబుతోందని పేర్కొన్నారు. ఈ గ్రంథం ప్రతి వైద్య విద్యార్థికి, ప్రతి వైద్యునికి, ప్రతి యువతకు స్ఫూర్తినిచ్చే మార్గదర్శక గ్రంథంగా నిలుస్తుందని కార్యక్రమానికి హాజరైన ప్రముఖులు అభిప్రాయపడ్డారు. డాక్టర్ చిరంజీవి వైద్య సేవలను, రచయిత డాక్టర్ రాహుల్ సాహిత్య కృషిని వారు ప్రశంసించారు. ఈ గ్రంథం వైద్యరంగంలో సేవ చేయాలనే సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరికీ ప్రేరణగా నిలుస్తుందని, మానవత్వమే గొప్ప వైద్యం అనే సందేశాన్ని సమాజానికి అందిస్తుందని వారు పేర్కొన్నారు.

## కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో
## గోద్రెజ్ అగ్రోవెట్ నిర్మాణం చేసిన సమీకృత ఆయిల్ ఫామ్ కాంప్లెక్స్



లోకల్ గైడ్: కొణిజర్ల :దేశంలోనే తొలి సమీకృత ఆయిల్ ఫామ్ కాంప్లెక్స్ ప్రారంభోత్సవం లో మంత్రి తుమ్మల కామెంట్స్...ఆయిల్ ఫామ్ హబ్ గా తెలంగాణ.సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆయిల్ ఫామ్ విస్తరణ .ప్రతి ఉమ్మడి జిల్లాలో లక్ష ఎకరాల్లో పామాయిల్ సాగు .దేశ వ్యాప్తంగా 70 లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగుకు అవకాశం.పామాయిల్ దిగుమతులు ఏటా 75 వేల కోట్లు దేశంలోనే తొలి సీడ్ గార్డెన్ గోద్రెజ్ అగ్రోవెట్ వారు ఏర్పాటు చేశారువిదేశాల పై ఆధార పడకుండా సొంతంగా పామాయిల్ సీడ్ తయారీ గోద్రెజ్ అగ్రోవెట్ సీడ్ గార్డెన్ లో తయారీ.తెలంగాణ లో పది లక్షల ఎకరాల్లో పామాయిల్ సాగు విస్తరణ రేవంత్ పాలనలోనే అన్ని ఉమ్మడి జిల్లాల్లో పామాయిల్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీలు నిర్మాణం ఎల్ నినో మహమ్మారి లాంటి ప్రకృతి వైపరీత్యాలు తలెత్తినా పామాయిల్ సాగు రైతులకు వరం.వాతావరణ కాలుష్యం తగ్గాలంటే ఉద్యాన పంటలు సాగు పెరగాలిపామాయిల్ సాగు చేసే రైతులు ఇళ్లలో చక్కగా చదువుతున్నారు కార్లు కొంటున్నారుఎన్టీఆర్ గారి చేతుల మీదుగా పామాయిల్ సాగుకు శ్రీకారం చుట్టారు నేషనల్ మిషన్ ఆన్ ఏడిబుల్ ఆయిల్స్ పథకంలో దేశంలోనే తొలి స్థానంలో తెలంగాణ దక్షిణ భారత వ్యవసాయ మంత్రులను కూడగట్టి దేశ ప్రధానిని కలుస్తాం.పామాయిల్ ఇంపోర్ట్ టాక్స్ 44 శాతం పెంచాలని డిమాండ్ చేస్తాం.పామాయిల్ సాగులో అంతర పంటలుగా వక్క జాజి కోకో సాగుతో రైతులకు అదనపు ఆదాయం దేశ వ్యవసాయ రంగానికి తెలంగాణ మార్గదర్శిగా మారుతుందిదేశ ఆయిల్ ఫామ్ రంగానికి ఖమ్మం జిల్లా మార్గదర్శి గా నిలిచింది పామాయిల్ రైతులకు గోద్రెజ్ అగ్రోవెట్ కంపెనీ వరంపామాయిల్ సాగు రైతులకు అండగా నిలిచిన ప్రైవేట్ ఫ్యాక్టరీలకు ప్రభుత్వం అండగా ఉంటుంది

## దివ్యాంగుడి భూమిని కాజేసిన ప్రభుత్వ అధికారులను అరెస్టు చేయాలి.ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అమలు సాధన సమితి.



కుత్బుల్లాపూర్ జులై 20( లోకల్ గైడ్ ప్రతినిధి)దివ్యాంగుడికి దక్కాల్సిన భూమిని కాజేసిన ప్రభుత్వ ఉద్యోగులను సస్పెండ్ చేసి అరెస్టు చేయాలని కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టో అమలు సాధన సమితి సోమవారం నాడు సిద్దిపేట జిల్లా కలెక్టరేట్లో జరిగిన ప్రజావాణిలో వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా ఎన్నికల కాంగ్రెస్ మేనిఫెస్టో అమలు సాధన సమితి కోర్ కమిటీ మెంబర్ ఎం చంద్రశేఖర్ యాదవ్ మాట్లాడుతూ అనంతసాగర్ గ్రామం చిన్నకోడూరు మండలంలోని సిహెచ్.రాజయ్యకు దక్కాల్సిన వారసత్వ భూమిని ఆయన సోదరుడు ప్రభుత్వ ఉద్యోగి లక్ష్మయ్య అక్రమంగా మరో ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగులకు అమ్మారని పేర్కొన్నారు. నంగునూరు మండలం రెవెన్యూ అధికారి పి. లింగయ్య అదే గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉపాధ్యాయుడు వెంకటరామిరెడ్డి ముగ్గురు కలిసి దివ్యాంగులు భూమిని కుట్రపూరితంగా కాజేశారని దక్కాల్సిన ఆస్తులు కాజేశినందున వీరిపై దివ్యాంగుల చట్టం కింద చర్యలు తీసుకుని తక్షణమే అరెస్టు చేయాలని వారు ప్రజావాణిలో అధికారులను ని కోరారు. దివ్యాంగులు కోర్టుల చుట్టూ ఇతర సామాన్య ప్రజలకు సమానంగా కొట్లాడలేరనే దివ్యాంగుల చట్టాన్ని కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిందని ఈ చట్టం ద్వారా రెవెన్యూ అధికారులు, పోలీసు అధికారులు స్పందించి ఈ ముగ్గురు ప్రభుత్వ ఉద్యోగులపై చర్యలు తీసుకోవాలని వారు కోరారు .దివ్యాంగుడు రాజయ్య కు దక్కాల్సిన భూమి తిరిగి అప్పజెప్పాలని వారు పిటిషన్ లో కలెక్టరేట్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఒకవేళ కలెక్టరేట్ అధికారులు,పోలీస్ అధికారులు స్పందించకపోతే సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు తెలంగాణ రాష్ట్రంలోని వికలాంగ సంఘాల అందరిది ఏకం చేసి ధర్నా చేస్తామని వారు హెచ్చరించారు.ఈ విషయం పై రాజయ్య గారి ఎన్నిసార్లు కలెక్టరేట్ ఆర్డీవో కార్యాలయ చుట్టూతిరిగినకనీసంస్పందించకపోవడాన్ని వారు తీవ్ర ఆవేదన వ్యక్తం చేసారు.దివ్యాంగులకు సంబంధించి ఇతర జిల్లాలో జరుగుతున్న న్యాయం సిద్దిపేట జిల్లాలో జరగడంలేదని పేర్కొంటూ ప్రభుత్వ అధికారులు చేస్తున్న మోసాలను దౌర్జన్యాలను సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ అధికారులు ప్రోత్సహిస్తున్నట్లు కనిపిస్తుందని వారు ఆరోపించారు. ఇప్పటికైనా కలెక్టరేట్ అధికారులు స్పందించి ప్రభుత్వ ఉద్యోగులైన రెవెన్యూ అధికారి లింగయ్య, టీచర్లు లక్ష్మయ్య,వెంకట రామ్ రెడ్డి చర్యలు తీసుకోవాలని వారు విన్నవించారు

# గిరిజన దర్బార్‌లో వచ్చిన ప్రతి విన్నపాన్ని సకాలంలో పరిష్కరించాలి : ఐటీడీఏ పీవో బీ రాహుల్



భద్రాచలం : లోకల్ గైడ్ :గిరిజన దర్బార్‌లో స్వీకరించిన ప్రతి విన్నపాన్ని నిర్దేశిత గడువులో పరిష్కరించి గిరిజనులకు న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి పీవో బీ రాహుల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. భద్రాచలం ఐటీడీఏ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన గిరిజన దర్బార్ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతాల నుంచి వచ్చిన గిరిజనుల విన్నపాలు, ఫిర్యాదులను పీవో బి. రాహుల్, ఎస్డీసీ ఆనందకుమార్, గురుకుల ఆర్సీఓ అరుణకుమారి, ఈఈ ట్రైబల్ వెల్ఫేర్ మధుకర్, డీడీ ట్రైబల్ వెల్ఫేర్ చందన, ఏడీఎంహెచ్‌వో సైదులుతో కలిసి స్వీకరించారు. ఈ సందర్భంగా గిరిజనులు భూ వివాదాలు, సంక్షేమ పథకాల అమలు, ఉపాధి అవకాశాలు, మౌలిక వసతులు, సామాజిక భద్రత తదితర అంశాలకు సంబంధించిన సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించిన పీవో, సమస్యల స్వభావాన్ని బట్టి సంబంధిత శాఖల యూనిట్ అధికారులకు వెంటనే పంపిస్తూ, సకాలంలో పరిష్కారం చూపాలని ఆదేశించారు. పీవో బీ రాహుల్ మాట్లాడుతూ, గిరిజన దర్బార్ కార్యక్రమం గిరిజన ప్రజలకు ప్రభుత్వాన్ని చేరువ చేసే ప్రత్యేక వేదిక అని పేర్కొన్నారు. వచ్చిన ప్రతి దరఖాస్తును కేవలం నమోదు చేయడమే కాకుండా, వాటి పరిష్కారానికి స్పష్టమైన కార్యాచరణ రూపొందించి ఫలితాలు కనిపించేలా అధికారులు పనిచేయాలని సూచించారు. శాఖల మధ్య సమన్వయం ఉంటే సమస్యల పరిష్కారం మరింత వేగవంతమవుతుందని అన్నారు. ఫిర్యాదుల పరిష్కారంలో నిర్లక్ష్యం, జాప్యానికి తావు లేకుండా ప్రతి అధికారి బాధ్యతతో వ్యవహరించాలని సూచించిన ఆయన, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సేవలు సకాలంలో అందేలా చిత్తశుద్ధితో పనిచేయాలని కోరారు. గిరిజనులు తమ వినతులతో పాటు సంబంధిత ఆధార పత్రాలు సమర్పిస్తే సమస్యల పరిష్కారం మరింత వేగంగా జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏపీవో పవర్ వేణు, ఏవో సున్నం రాంబాబు, హౌసింగ్ ఏఈ హేమంత్‌తో పాటు వివిధ విభాగాల సిబ్బంది విజయ్, స్వాతి, వెంకటేశ్వర్లు, జోగారావు, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం గవర్నమెంట్ హాస్పటలో ప్రాంగణంలో పబ్లిక్ టాయిలెట్లు ప్రారంభం



లోకల్ గైడ్. ఖమ్మంఖమ్మం గౌరవఖమ్మం జిల్లా కలెక్టర్ మరియు ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదేశాల మేరకు, స్వచ్ఛ భారత్ మిషన్‌లో భాగంగా ఈరోజు ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాధునిక సౌకర్యాలతో నిర్మించిన ఆస్పిరేషనల్ "పే అండ్ యూజ్" పబ్లిక్ టాయిలెట్స్ ప్రారంభించబడినవి. ఈ టాయిలెట్‌ను ప్రభుత్వ ఆసుపత్రికి ప్రతిరోజూ వచ్చే సుమారు 1,500 నుంచి 2,000 మంది ప్రజల అవసరాలకు అనుగుణంగా రూపకల్పన చేయడం జరిగింది. ఇందులో మహిళలు, పురుషులు, చిన్నారులు, దివ్యాంగుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించడంతో పాటు, ఇన్సినిరేటర్, వెండింగ్ మెషిన్, ఎగ్జాస్ట్ ఫ్యాన్లు, హ్యాండ్‌రైల్స్, వీల్‌చైర్ ర్యాంప్, శిశువులకు డైపర్ మార్చే (బేబీ చేంజింగ్) సౌకర్యం తదితర ఆధునిక వసతులు ఏర్పాటు చేయబడ్డాయి.ప్రజలకు పరిశుభ్రమైన, సురక్షితమైన, ఆరోగ్యకరమైన పారిశుద్ధ్య సౌకర్యాలు అందించాలనే లక్ష్యంతో ఈ పబ్లిక్ టాయిలెట్‌ను జన సువిధా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ నిర్మించింది. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్ శ్రీ శ్రీనివాస్ గారు, అసిస్టెంట్ మున్సిపల్ కమిషనర్ శ్రీ అనిల్ గారు, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా. ఎం. నరేందర్ గారు, ఆర్ఎంఓ డా. రాంబాబు గారు, ఆర్ఎంఎస్ శ్రీ సుధాకర్ గారు, ఖమ్మం నగరపాలక సంస్థ ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ శ్రీనివాస్ గారు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్రీ మల్లయ్య గారు, శ్రీ అహ్మద్ గారు, అలాగే జన సువిధా గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ప్రతినిధులు శ్రీ సుభాష్ గారు, శ్రీ రాజేష్ గారు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజలందరూ ఈ ఆధునిక పారిశుద్ధ్య సౌకర్యాలను బాధ్యతాయుతంగా వినియోగిస్తూ పరిశుభ్రతను కాపాడాలని, ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణంలో భాగస్వాములు కావాలని అధికారులు కోరారు.

# ప్రజావాణిలో రాళ్లాపురం గిరిజనుల గోడు

రోడ్డు, విద్య, వైద్య సౌకర్యాలు కల్పించాలని జాయింట్ కలెక్టర్‌కు వినతి



భద్రాచలం : లోకల్ గైడ్ :బాహ్య ప్రపంచానికి దూరంగా జీవనం సాగిస్తున్న రాళ్లాపురం గ్రామ గిరిజనులు తమ సమస్యలను ప్రజావాణి కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ దృష్టికి తీసుకువెళ్లారు. యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ సారథ్యంలో గిరిజనులు ప్రజావాణిలో పాల్గొని గ్రామంలో నెలకొన్న సమస్యలను వివరించారు. గ్రామానికి ఎన్నో ఏళ్లుగా సరైన రహదారి సౌకర్యం లేకపోవడంతో విద్య, వైద్య సేవలు సకాలంలో అందడం లేదని వారు వాపోయారు. ముఖ్యంగా వర్షాకాలంలో పరిస్థితి మరింత దయనీయంగా మారుతోందని తెలిపారు. ఎవరైనా అనారోగ్యానికి గురైతే జట్టిగట్టి అడవి మార్గం గుండా సుమారు 3 నుంచి 4 కిలోమీటర్ల దూరంలో ఉన్న ప్రధాన రహదారి వరకు తీసుకెళ్లాల్సిన పరిస్థితి ఉందన్నారు. గర్భిణీ స్త్రీలు వర్షాకాలంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయంతో ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని జీవిస్తున్నామని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామానికి రహదారి, విద్య, వైద్య, రవాణా సౌకర్యాలు కల్పించి తమ సమస్యలను పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్‌ను కోరారు. గిరిజనుల గోడును విన్న జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్ సానుకూలంగా స్పందించారు. గ్రామానికి అవసరమైన రహదారి, విద్య, వైద్య, రవాణా సౌకర్యాల అంశాలపై సంబంధిత అధికారులతో చర్చించి, త్వరితగతిన తగిన చర్యలు తీసుకునేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ముస్కి ప్రవీణ్, ముస్కి రాజయ్య, మడకం చిరంజీవి, ముస్కి బాలరాజు, మడకం ఇడమయ్య, మడివి చుక్కయ్య, సోడి సంతోష్, ముసయ్య, ఉంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లును అభినందించిన రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి..

భవిష్యత్ లో ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్ష..



హైదరాబాద్:లోకల్ గైడ్ : టీపీసీసీ ఎస్సీ డిపార్ట్ మెంట్ రాష్ట్ర వైస్ చైర్మన్ గా నారపోగు వెంకటేశ్వర్లు నియామకం కావడం పట్ల రాష్ట్ర రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అభినందించారు. సోమవారం రాష్ట్ర సచివాలయంలో ఆయన మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర వైస్ చైర్మన్ పదవి వచ్చిన సందర్భంగా మంత్రి ఆయనను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో పదవికి ప్రత్యేక గుర్తింపు తీసుకురావాలని, భవిష్యత్తులో ఉన్నత పదవులను అధిరోహించాలని ఆకాంక్షించారు. అనంతరం ఇరువురు కొద్దిసేపు ఆప్యాయంగా పలకరించుకొని పలు విషయాలు మాట్లాడుకున్నారు. మంత్రి పొంగులేటికి వెంకటేశ్వర్లు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# ఢిల్లీ లో నిరసనకారులపై లాఠీ చార్జిని ఖండించండి.

కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలి

సీపీఐ(ఎం ఎల్ )మాస్ లైన్



నారాయణపేట జూలై 20 లోకల్ గైడ్ ::సొనమ్ వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్ష విరమింప చేయాలని, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కేంద్ర కమిటీ నిరసన కార్యక్రమాలు చేపట్టాలనే పిలుపులో భాగంగా నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు .ఈ కార్యక్రమం లో మాస్ లైన్ నాయకులుకె కాశీనాథ్, ప్రశాంత్, ఎదురింటి నరసింహులు, సాయి కుమార్ మాట్లాడుతూ నీట్ పేపర్ లీక్ కారణంగా సుప్రీంకోర్టు జస్టిస్ వ్యాఖ్య లతోకాక్రోచ్ జనతా పార్టీ ఆధ్వర్యంలో జంత ర్మంతర్ దగ్గర జరుగుతున్న నిరసనలో భాగంగా సొనమ్ వాంగ్ చుక్ ఆమరణ నిరాహార దీక్షకు నీటి పేపర్ లీకేజీ చేసిన దొంగలను కఠినంగా శిక్షించాలని కోరారు. పేపర్ లీకేజ్ కి బాధ్యత వహిస్తూ ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ చలో పార్లమెంట్ కార్యక్ర మానికి కాక్రోచ్ పార్టీ పిలు పు ఇచ్చారన్నారు. శాంతి యుతంగా నిరసన కార్యక్ర మం లో పాల్గొంటున్న నిరసనకారులపై ప్రభుత్వం లాటి చార్జ్ చేసిందన్నారు. లాఠీచార్జి అమానుషం అని ఖండించారు. బిజెపి ప్రభు త్వం నిరంకుశంగా వ్యవహ రిస్తున్నదనీ విమర్శించారు. నీట్ పేపర్ లీకేజీ వ్యవహా రంలో ఉన్న కేంద్ర విద్యాశా ఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలనీ, సోనం వాంగ్చుక్ తో చర్చలు జరిపి అమర నిరాహార దీక్షను విరమింప చేయాలి డిమాండ్ చేశారు.లేనిపక్షంలో ఆందోళన దేశవ్యాప్తంగా ఉధృతం చేస్తామన్నారుఈ కార్యక్రమంలో నాయ కులు సలీం, చాకలి లాలూ ప్రసాద్, పృథ్వీరాజ్ , పిడి ఎస్ యు జిల్లా కార్యదర్శి మహేష్, పి డి ఎస్ యు నాయకులు, ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పేట కలెక్టరేట్ ప్రజావాణి కి 32 ఫిర్యాదులు



నారాయణపేట జూలై 20: లోకల్ గైడ్ :నారాయణపేట కలెక్టరేట్ లో సోమవారం ప్రజావాణి సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 32 ఫిర్యాదు లు వచ్చాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను అదన పు కలెక్టర్ రెవెన్యూ శ్రీను కి విన్నవిస్తూ అర్జీలు సమర్పిం చారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్క రించాలని అదనపు కలెక్టర్ అధికారులకుసూచించారు. ఈ కార్యక్రమంలో డి.ఆర్. ఓ.రాజేశ్వరి ఫణి రాజ్, డిప్యూటీ కలెక్టర్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వద్దు...ఓటును సురక్షితం చేసుకో
## కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు పిలుపు



నారాయణపేట జూలై 20లోకల్ గైడ్ : ఎన్నికల సంఘం నిర్వహిస్తున్న ఎస్ ఐ ఆర్ లో నిర్లక్ష్యం వహించకుండా పాల్గొని ప్రతి ఒక్కరు పాల్గొని తమ ఓటును సురక్షితం చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామాజీ ఒక ప్రకటనలో ప్రజలకు పిలుపునిచ్చారు.ప్రజల నిర్లక్ష్యం వల్లే ఎన్నికల సంఘం ఎన్యూమరేషన్ దరఖాస్తు గడువు ఆగస్ట్ 3 వరకు పొడిగించింద న్నారు.అయినప్పటికీ ప్రజలు శ్రద్ధ చూపడం లేదని అన్నారు.శ్రద్ధ చూపి ఎన్యూమరేషన్ దరఖాస్తు చేయకపోతే ఓటు గల్లంతు అవుతుందనిసూచించారు.అలాగే బి ఎల్ ఏ 2లు సహకరించి వేగవంతంవ చేయాలనికోరారు.నారాయణపేట జిల్లా కేంద్రంలో ఇప్పటి వరకు 50 శాతం కూడా పూర్తి కాలేదని తెలుస్తోందని అన్నారు. వంద శాతం సర్ ను పూర్తి చేసేందుకు బూత్ ల వారీ గా నియమించిన బిజెపి బి ఎల్ ఓ లు ఫారాలు భర్త...

# నారాయణపేట లేబర్ కార్యాలయం ముందు కార్మికుల ధర్నా

నారాయణపేట జూలై 20లోకల్ గైడ్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భవన నిర్మాణ సంక్షేమ స్కీములను ప్రైవేటు ఇన్సూరెన్స్ కంపెనీలకు అప్పజెప్పే విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, జీవో నెంబర్ 12ను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సోమవా రం రోజు నారాయణపేట లేబర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించా రు .ఈ ధర్నాలో సిఐటియు జిల్లా కార్యదర్శి బండమీది బలరాం మాట్లాడుతూ సంక్షేమం బోర్డులో ఉన్న నిధులు జీవో నెంబర్ 12 ద్వారా 346 కోట్లు నిధుల ను ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీలకు అక్రమంగా బదులు చేశారని విమర్శిం చారు.2025 జూలై 24న ప్రవేట్ ఇన్సూరెన్స్ కంపెనీ లకు అప్పజెప్పిన ప్రభు త్వం నేడు జూలై 24 వస్తే సంవత్సరం పూర్తవుతుం దని ఈ సంవత్సరంలో ప్రవేటు ఇన్సూరెన్స్ కంపె నీలను ఖర్చుపెట్టింది కేవ లం 150 కోట్లు మాత్రమే 200 కోట్ల రూపాయలు మిగిల్చుకున్నారని విమర్శించారు .కార్మికులకు ఎలాంటి ఉపయోగము లేని హెల్త్ టెస్టులు నిర్వహి స్తున్నారని హెల్త్ టెస్టుల పేరుతోనో సిఎస్సి ఏజెన్సీ వారికి 700 కోట్ల రూపాయ లు అక్రమంగా అప్పజెప్పా రనిమండిపడ్డారు .సంక్షేమం బోర్డులో ఉన్న నిధులన్నీ భవన నిర్మాణ కార్మికుల సంక్షేమానికి ఉపయోగించాలి తప్ప ఇతరులకు కాదన్న సంగతి ప్రభుత్వం గుర్తుతెరగాలని హెచ్చరించారు నారాయ ణపేట జిల్లా పరిధిలో 65లకు 10 గా 600కు పైగా ఫైలు పెండింగ్లో ఉన్నాయని ఐదు సంవత్సరాలు గడు స్తున్న నేటికీ ఒక్క రూపా యి కూడా మంజూరు కావడం లేదని విమర్శించా రు చిన్నచిన్న కారణాలతో దరఖాస్తులు వెనక్కి పంపు తున్నారని కార్మికులను ఆఫీస్ చుట్టూ తిప్పుకుం టున్నారని విమర్శించారు. లేబర్ అధికారుల తీరు మారకపోతే భవిష్యత్తులో పెద్ద ఎత్తునఉద్యమిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్ర మంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు జోషి భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు నర్సింలు హనుమంతు సిపిఎం సోషల్ మీడియా కన్వీనర్ సోఫీ మజార్ హుస్సేన్ సిఐటియు జిల్లా నాయకు లు బొమ్మల పాడు తదిత రులు పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కళాశాల లో జర్నలిజం పాఠ్య ప్రణాళిక ఆమోదం



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై20(లోకల్ గైడ్ న్యూస్): హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల (అటానమస్) బి.ఏ. జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించిన బోర్డ్ ఆఫ్ స్టడీస్ (బి.ఓ.ఎస్.) సమావేశం సోమవారం జర్నలిజం విభాగాధిపతి డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు.సమావేశంలో తెలంగాణ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి రూపొందించిన బి.ఏ. జర్నలిజం మూడవ, నాలుగవ సెమిస్టర్ల పాఠ్య ప్రణాళికపై సభ్యులు సమగ్రంగా చర్చించారు. విద్యార్థులకు సమకాలీన జర్నలిజం, ప్రసార మాధ్యమాలు, డిజిటల్ మీడియా, సమాచార సాంకేతికతకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అందించే విధంగా రూపొందించిన పాఠ్య ప్రణాళికను సభ్యులు ఏకగ్రీవంగా ఆమోదించారు.ఈ సమావేశానికి ఉస్మానియా విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగాధిపతి ప్రొఫెసర్ సతీష్, తెలంగాణ విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగ అధ్యాపకులు డాక్టర్ సత్య, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగ అధ్యాపకులు డాక్టర్ యాదగిరి తమ ఆమోదం చెర ధ్వని ద్వారా బాహ్య నిపుణులుగా హాజరై తమ సూచనలు, సలహాలను అందించారు. అలాగే జర్నలిజం ప్రతినిధిగా పి. శివకుమార్, కళాశాల పూర్వ విద్యార్థుల ప్రతినిధిగా పుల్ల సుధాకర్ పాల్గొని పాఠ్య ప్రణాళిక రూపకల్పనకు విలువైన సూచనలు చేశారు.ఈ సమావేశంలో హరికుమార్, పుల్ల రమేష్ మాధవి ఐలేష్, తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయానికి పరిశ్రమల తోడ్పాటుతోనే రైతుల ఆదాయం పెరుగుతుంది...

డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు

ఖమ్మంలో మరిన్ని అగ్రో ఆధారిత పరిశ్రమలకు ప్రభుత్వం ప్రోత్సాహంవిలువ ఆధారిత వ్యవసాయంతో రైతులు ఆర్థికంగా బలోపేతం కావాలికొణిజెర్లను పారిశ్రామిక మండలంగా తీర్చిదిద్దుతాంరాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగు 10 లక్షల ఎకరాలకు విస్తరణే లక్ష్యందేశంలో తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ప్రతి 10 వేల ఎకరాలకు ఒక ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు లక్ష్యంసీడ్ గార్డెన్‌తో దేశానికే ఖమ్మం కేంద్రంగా మారుతుంది

గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని ప్రారంభించిన డిప్యూటీ సీఎం






ఖమ్మం, జూలై -20:లోకల్ గైడ్ :వ్యవసాయాన్ని పరిశ్రమలతో అనుసంధానం చేసి విలువ ఆధారిత ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే రైతుల ఆదాయం స్థిరంగా పెరుగుతుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు.ఖమ్మం జిల్లా కొణిజెర్ల మండలం అంజనాపురంలో తెలంగాణ ప్రభుత్వ సహకారంతో నిర్మించిన గోద్రెజ్ సమీకృత (ఇంటిగ్రేటెడ్) ఆయిల్ పామ్ ప్రాసెసింగ్ ఫ్యాక్టరీని డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళీ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్‌పర్సన్ నాదిర్ బి. గోద్రెజ్, గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్, సిపి సునీల్ దత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ లతో కలిసి సోమవారం ఘనంగా ప్రారంభించారఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో డిప్యూటీ సీఎం శ్రీ భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ ఖమ్మం జిల్లా వ్యవసాయానికి చిరునామాగా నిలిచిందన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఒకప్పుడు హెవీ వాటర్ ప్లాంట్, థర్మల్ పవర్ స్టేషన్, నవభారత్ వంటి పరిశ్రమలు ఉండేవని, జిల్లా పునర్విభజన తర్వాత ప్రస్తుతం ఖమ్మం జిల్లా ప్రధానంగా వ్యవసాయంపైనే ఆధారపడుతోందన్నారు..రైతుల ఆదాయం పెరగాలంటే సంప్రదాయ పంటలతో పాటు ఆయిల్ పామ్ వంటి అధిక ఆదాయం ఇచ్చే వాణిజ్య పంటల సాగు వైపు మళ్లడం అవసరమన్నారు. ఈ అంశాన్ని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రైతులకు సమగ్రంగా వివరించారని కొనియాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఆయిల్ పామ్ సాగు చేపట్టే రైతులకు నాలుగు సంవత్సరాల కాలంలో ఎకరాకు సుమారు రూ. 52 వేల వరకు ప్రోత్సాహకాన్ని అందిస్తోందని తెలిపారు. సూపర్ ఎల్‌నినో వంటి ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లోనూ ఆయిల్ పామ్ సాగు నిలకడైన దిగుబడిని అందిస్తుందని చెప్పారు.దేశంలో వంటనూనెల అవసరం ఎక్కువగా ఉన్నదని, దేశీయ ఉత్పత్తి 12 మిలియన్ టన్నులకు మాత్రమే పరిమితమైందన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 3 మిలియన్ టన్నుల వంటనూనె దిగుమతుల కోసం రూ.1.5 లక్షల కోట్ల విదేశీ మారక ద్రవ్యం వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. ఈ పరిస్థితిని మార్చేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని స్పష్టం చేశారు.ఖమ్మం జిల్లాలో ఈ సమీకృత పరిశ్రమ ఏర్పాటవడం రైతులకు, యువతకు వరంగా నిలుస్తుందని పేర్కొంటూ, ఈ పరిశ్రమ ఏర్పాటుకు వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నిరంతరం కృషి చేశారని ప్రత్యేకంగా అభినందించారు. గోద్రెజ్ యాజమాన్యం, స్థానిక ఎమ్మెల్యే రాందాస్ నాయక్, అధికారులు అందరికీ అభినందనలు తెలిపారు ఈ సమీకృత ప్రాజెక్టులో సీడ్ గార్డెన్, మిల్లింగ్ యూనిట్, రిఫైనరీ వంటి అన్ని సౌకర్యాలు ఒకే ప్రాంగణంలో ఏర్పాటు కావడం విశేషమన్నారు. భవిష్యత్తులో ఆయిల్ పామ్ విత్తనాల కోసం ఇండోనేషియా, మలేషియా వంటి దేశాలపై ఆధారపడాల్సిన అవసరం ఉండదన్నారు. 113 ఎకరాల్లో ఏర్పాటు చేసిన ఈ సమీకృత పరిశ్రమ గంటకు 60 నుంచి 120 టన్నుల గెలలను ప్రాసెస్ చేసే సామర్థ్యాన్ని కలిగి ఉందని తెలిపారు. గోద్రెజ్ సంస్థ విస్తరణకు రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తుందని, మిర్చి, పత్తి, వరి ఆధారిత పరిశ్రమలను కూడా రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని సంస్థను కోరారు.రైతులు వాణిజ్య పంటలు, విలువ ఆధారిత వ్యవసాయంపై దృష్టి సారించాలని పిలుపు నిచ్చారు. రాష్ట్ర స్థూల ఆర్థికోత్పత్తి (+ూణూ) సుమారు రూ.17 లక్షల కోట్లు ఉండగా, వ్యవసాయ రంగం వాటా కేవలం 15 శాతం మాత్రమే ఉండటం రైతుల ఆర్థిక పరిస్థితిని సూచిస్తోందన్నారు. రైతుల ఆదాయం పెరగాలంటే వాణిజ్య పంటలు, విలువ ఆధారిత పరిశ్రమలే శాశ్వత పరిష్కారమని పేర్కొన్నారకొణిజెర్ల మండలం భవిష్యత్తులో రాష్ట్రం లోనే ప్రముఖ పారిశ్రామిక మండలంగా ఎదగాలని ఆకాంక్షించారు. ఇక్కడ ఏర్పాటు చేస్తున్న సీడ్ గార్డెన్ ద్వారా దేశవ్యాప్తంగా రైతులకు నాణ్యమైన ఆయిల్ పామ్ విత్తనాలు అందించే స్థాయికి ఈ కేంద్రం ఎదగాలని అన్నారు. సూపర్ ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ప్రత్యామ్నాయ పంటలపై ప్రతి గ్రామంలో రైతులతో చర్చలు నిర్వహించి అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారులకు సూచించారు.మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ ఆయిల్ పామ్ గెలల కొనుగోలు లో రైతులకు భాగస్వామిగా నిలుస్తోందని తెలిపారు. రాష్ట్ర విభజన అనంతరం తెలంగాణలో ఆయిల్ పామ్ ఆధారిత పరిశ్రమలను అభివృద్ధి చేసే అవకాశాలు మరింత విస్తరించాయని, దేశంలోనే ఆయిల్ పామ్ హబ్‌గా తెలంగాణను తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు.ఒకప్పుడు ఉమ్మడి ఖమ్మం జిల్లాకే పరిమితమైన ఆయిల్ పామ్ సాగు, నేడు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు విస్తరించిందని తెలిపారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు 3 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, రానున్న 2 నుంచి 3 సంవత్సరాల్లో దానిని 10 లక్షల ఎకరాలకు పెంచడమే ప్రభుత్వ లక్ష్యమని వెల్లడించారు.దేశం వంటనూనెల్లో స్వయం సమృద్ధి సాధించాలంటే సుమారు 70 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు అవసరమని చెప్పారు. ప్రస్తుతం దేశంలోని ఆయిల్ పామ్ సాగులో దాదాపు 90 శాతం తెలుగు రాష్ట్రాల నుంచే జరుగుతోందన్నారు. తెలంగాణలో ఇప్పటి వరకు మూడు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలు పనిచేస్తుండగా, గోద్రెజ్ ఏర్పాటు చేసిన ఈ పరిశ్రమ నాలుగో ఫ్యాక్టరీ అని తెలిపారు.దేశంలో ఇప్పటి వరకు ఆయిల్ పామ్‌కు ప్రత్యేక సీడ్ గార్డెన్ లేకపోవడం గమనార్హమని, గోద్రెజ్ సంస్థ మలేషియా భాగస్వామ్యంతో ఖమ్మంలో దేశంలోనే తొలి ఆధునిక సీడ్ గార్డెన్‌ను ఏర్పాటు చేస్తోందని చెప్పారు. సీడ్ గార్డెన్‌తో పాటు పరిశోధన కేంద్రం, రైతులకు అవగాహన కల్పించే ప్రదర్శన విభాగాలు, శిక్షణా కార్యక్రమాలు, నాణ్యమైన నర్సరీల ఏర్పాటు వంటి కార్యక్రమాలకు కూడా నేటి నుంచే శ్రీకారం చుడుతున్నామని తెలిపారు.ఈ సమీకృత ఆయిల్ పామ్ కేంద్రం రైతులకు అన్ని విధాలా ఉపయోగపడు తుందని మంత్రి పేర్కొన్నారు. రైతుల సందేహాల నివృత్తి, శాస్త్రీయ సాగుపై మార్గదర్శకాలు, నాణ్యమైన మొక్కలు, వ్యవసాయ పరికరాలు, ఎరువులు, పురుగు మందులు, అవసరమైన సాంకేతిక సేవలు ఒకే కేంద్రంలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. రైతులు శాస్త్రీయ పద్ధతుల్లో సాగు చేపడితే ఎకరాకు 15 నుంచి 16 టన్నుల వరకు ఆయిల్ పామ్ గెలల దిగుబడి సాధించవచ్చని చెప్పారు. రాష్ట్రంలో త్వరలోనే మరో ఆరు ఆయిల్ పామ్ ఫ్యాక్టరీలను ప్రారంభించనున్నట్లు వెల్లడించారు.ఆయిల్ పామ్ రైతులు ఆర్థికంగా ఎంతో అభివృద్ధి చెందుతున్నారని, ఆయిల్ పామ్ సాగు చేస్తున్న అనేక మంది రైతుల కుటుంబాలు ఆర్థికంగా స్థిరపడి, వారిపిల్లలు విదేశాల్లో ఉన్నత విద్యను అభ్యసించే స్థాయికి ఎదిగారని అన్నారు. ఇతర ఏ పంటతోనూ పోల్చలేనంత ఆదాయం ఆయిల్ పామ్ ద్వారా లభిస్తుందని పేర్కొన్నారు. తాను కూడా ఆయిల్ పామ్ సాగు చేస్తున్న రైతునేనని గుర్తు చేశారు.వ్యవసాయ అనుబంధ పరిశ్రమలను ప్రోత్సహించడం రాష్ట్ర ప్రభుత్వ విధానమని తెలిపారు. ఏ జిల్లాలోనైనా 10 వేల ఎకరాలకు పైగా ఆయిల్ పామ్ సాగు ఉంటే అక్కడే ప్రాసెసింగ్ పరిశ్రమ ఏర్పాటు చేయడానికి చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. ఆయిల్ పామ్ రైతుల ప్రయోజనాల కోసం కేంద్ర ప్రభుత్వం కనీస మద్దతు ధరను పెంచాలని, అలాగే దిగుమతులపై సుంకాలు పెంచాలని రాష్ట్ర ప్రభుత్వం కోరుతోందన్నారు.ఆయిల్ పామ్ తోటల్లో కంది, పత్తి, పప్పు ధాన్యాలు వంటి అంతర పంటలను విజయవంతంగా సాగు చేయవచ్చని చెప్పారు. తద్వారా రైతులకు ప్రారంభ సంవత్సరాల్లోనే అదనపు ఆదాయం లభిస్తుందని వివరించారు. ఖమ్మం జిల్లా దేశానికే స్ఫూర్తిగా నిలుస్తోందని మంత్రి పేర్కొన్నారు. ఇలాంటి పరిశ్రమల ఏర్పాటు ద్వారా రైతులకు మెరుగైన ఆదాయం, యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. గోద్రెజ్ సంస్థ మరో పరిశ్రమను కూడా ఖమ్మంలో ఏర్పాటు చేయాలనుకుంటే అవసరమైన భూమిని కేటాయించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని తెలిపారు. ఆయిల్ పామ్ సాగు విస్తరణతో పాటు వ్యవసాయ ఆధారిత పరిశ్రమల అభివృద్ధే తెలంగాణ రైతుల ఆర్థికాభివృద్ధికి బాటలు వేస్తుందని, ఖమ్మం జిల్లా దేశంలోనే ఆయిల్ పామ్ రంగానికి ఆదర్శంగా నిలుస్తుందని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆశాభావం వ్యక్తం చేశారు.వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం గత ఏడాది డిసెంబర్‌లో తెలంగాణ రైజింగ్--2047 విజన్ డాక్యుమెంట్ ను విడుదల చేసిందని తెలిపారు. ఆ విజన్‌కు అనుగుణంగా వ్యవసాయ రంగ అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ రూపొందించామని, ప్రస్తుతం సుమారు 40 బిలియన్ డాలర్లుగా ఉన్న వ్యవసాయ రంగ ఆర్థిక విలువను 2047 నాటికి 400 బిలియన్ డాలర్లకు పెంచడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.రాష్ట్రంలో ప్రస్తుతం 3.36 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగు జరుగుతోందని, గత మూడు సంవత్సరాల్లోనే 2 లక్షల ఎకరాల కొత్త విస్తీర్ణం ఆయిల్ పామ్ సాగులోకి రావడం దేశంలోనే అత్యధికమని తెలిపారు. గోద్రెజ్ సంస్థకు ఖమ్మం జిల్లాలో 113ఎకరాల భూమిని కేటాయించి, అవసరమైన అన్ని అనుమతులను వేగవంతంగా మంజూరు చేయడం ద్వారా, రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో దేశంలోనే తొలి సమీకృత ఆయిల్ పామ్ కాంప్లెక్స్ ను ఏర్పాటు చేయడం సాధ్యమైందన్నారు. గోద్రెజ్ ఇండస్ట్రీస్ చైర్మెన్ నాదిర్ బి. గోద్రెజ్ మాట్లాడుతూ ఆయిల్ పామ్ సాగు అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు. దేశం వంటనూనెల ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించడం జాతీయ లక్ష్యమని, ఆ లక్ష్య సాధనలో తెలంగాణ ప్రభుత్వం కీలక పాత్ర పోషిస్తోందన్నారు.గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ అండ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సునీల్ కటారియా మాట్లాడుతూ గత మూడు దశాబ్దాలుగా గోద్రెజ్ సంస్థ దేశ వ్యాప్తంగా ఆయిల్ పామ్ రంగంలో పని చేస్తోందన్నారు. ప్రస్తుతం దేశవ్యాప్తంగా వేల హెక్టార్లలో ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహిస్తూ, దేశంలోని ప్రముఖ ఆయిల్ పామ్ సంస్థల్లో ఒకటిగా గోద్రెజ్ ఎదిగిందని తెలిపారు. భారత్ ఇప్పటికీ వంటనూనెల అవసరాల కోసం విదేశీ దిగుమతులపై ఆధారపడుతోందని, దేశీయ ఉత్పత్తిని పెంచేందుకు ఆయిల్ పామ్ సాగు విస్తరణ అత్యంత అవసరమని పేర్కొన్నారు. ఈ దిశగా తెలంగాణ రాష్ట్రం దేశంలోనే వేగంగా ఎదుగుతున్న రాష్ట్రంగా నిలిచిందని కొనియాడారు.నాణ్యమైన ఆయిల్ పామ్ మొక్కల ఉత్పత్తి కోసం ఖమ్మంలోనే సీడ్ గార్డెన్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులకు మెరుగైన నాణ్యత గల నాట్లను అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ఆయిల్ పామ్ సాగు మరింత విస్తరించేందుకు సంస్థ కృషి చేస్తుందని చెప్పారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ అంజనాపురంలో సమీకృత ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ప్రారంభం కావడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి , ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు నాయకత్వంలో రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. గత 30 సంవత్సరా లుగా ఈ ప్రాంతంలో ఆయిల్ పామ్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయాలని రైతులు కోరుకుంటూ వచ్చారని తెలిపారు. నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ఫ్యాక్టరీ నిర్మాణ పనులు ప్రారంభమై, నేడు పూర్తై ప్రారంభోత్సవం జరగడం ఈ ప్రాంత ప్రజల కల సాకారమైన రోజుగా అభివర్ణించారు.గోద్రెజ్ సంస్థ ప్రతినిధులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఫ్యాక్టరీలో ఉద్యోగాల భర్తీలో స్థానిక యువతకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. ఈ ప్రాంత యువత ప్రతిభావంతులు, నైపుణ్యం కలిగిన వారని, వారికి ఎక్కువగా ఉపాధి అవకాశాలు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, వైరా వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్, సర్పంచ్ లు, గోద్రెజ్ సంస్థ ప్రతినిధులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, ఆయిల్ పామ్ రైతులు, పెద్ద సంఖ్యలో ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

## వియం బంజర పోలీస్ స్టేషన్




లోకల్ గైడ్: గత కొంతకాలంగా ఖమ్మం జిల్లా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో పలు దేవాలయాలలో పలు దొంగతనాలు చేసినటువంటి ముగ్గురు నిందితులు అయిన 1).షేక్ జానీ ఏ జానీ షరీఫ్, 2). పేరాల నరసింహారావు ఏ బాబీ, 3). అర్వ ఉదయ్ కుమార్ అను ముద్దాయిలు జతీ.చీశీ. 123/2026 ఖ/ం 331(4), 305 దీచీ శీట ఎవీ ధీఖఅయిఖీ కేసు లో పైన తెలిపిన ముద్దాయి లను నిన్న తేదీ: 19.07.2026 నాడు సాయంత్రం సమయంలో ఒక కారు, ఒక మోటార్ సైకిల్ పై దొంగిలించిన వెండి బంగారపు వస్తువులను అమ్ముకోవటానికి తిరువూరు వెళ్తుండగా సీతారామపురం గ్రీన్ ఫీల్డ్ హైవే సమీపంలో పట్టుకుని పంచుల సమక్షంలో విచారించి వారి వద్ద నుండి క్రైమ్ ప్రాపర్టీని రికవరీ చేయడం జరిగినది. ముగ్గురు ముద్దాయిలు కూడా పాత నేరస్తులే షేక్ జానీ, అర్వ ఉదయ్ కుమార్ పై భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో డెకాయిటీ కేసు ఉన్నది, అంతే కాకుండా షేక్ జానీ పై కొత్తగూడెం టూ టౌన్, పాల్వంచ, ఇల్లందు పోలీస్ స్టేషన్ లో ఇళ్ల యందు దొంగతనం కేసులు ఉన్నాయి, పేరాల నరసింహారావు ఏ బాబీ పై హైదరాబాదులోని ఎల్బీనగర్ ఐదు దొంగతనం కేసులు ములకలపల్లి, నేలకొండపల్లి, గోకవరం పోలీస్ స్టేషన్ లలో దేవాలయాలలో దొంగతనం కేసులు నమోదైనాయి, అర్వ ఉదయ్ కుమార్ పై లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ లో డెకాయిటీ కేసు ఉన్నది,

### షేక్ జానీ ఏ జానీ షరీఫ్ మరియు పేరాల నరసింహారావు ఏ బాబీ కలిసి

1).27.06.2026 న రాత్రి కొత్తగూడెం హనుమాన్ బస్తి లో హనుమాన్ టెంపుల్ లో (బంగారపు బొట్టును) 2). 28.06.2026 న రాత్రి పెనుబల్లి మండలం ఉప్పల్ చెలక గ్రామయంలో అక్కమ్మ గుడి రామాలయంలో హుండీ ( మూడు బంగారపు సూత్రాలను )3). 30.06.2026 న రాత్రి తల్లాడ మండలం అంజనాపురం గ్రామం లో హనుమాన్ టెంపుల్ లో(వెండి కిరీటం-1, వెండి నేత్రం-1, వెండి తమలపాకుల హారం -1) 4).30.06.2026 న రాత్రి కల్లూరు మండలం గనియా తండా గ్రామంలో హనుమాన్ టెంపుల్ లో (రెండు వెండి నేత్రాలు ) షేక్ జానీ ఏ జానీ షరీఫ్ పేరాల నరసింహారావు ఏ బాబీ మరియు అర్వ ఉదయ్ కుమార్ కలిసి5). 06.07.2026 న రాత్రి వేంసూర్ మండలం లింగపాలెం గ్రామంలోహరి హరి క్షేత్ర దేవాలయంలో (బంగారు సూత్రాలు-2, వెండి తమలపాకుల గొలుసు-1, వెండి యజ్ఞోపవీతము-1, వెండి నేత్రాలు-4 వెండి ఉత్తర జంజాలు-2)7) 07.07.2026 న అర్ధరాత్రి సమయంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం గోకవరం గ్రామంలో గంగాలమ్మ గుడిలో ( బంగారపు నేత్రాలు చిన్నవి -2 పెద్ద నేత్రాలు-2, బంగారపు సూత్రాలు -2 వెండి త్రాడు-1, వెండి ముక్కుపుడక-1 వెండి హారము-1)7) 10.07.2026 న అర్ధరాత్రి సమయంలో పెనుబల్లి మండలం బయన్న గూడెం లో (వెండి కిరీటం-1) ఇట్టి వాటిని దొంగతనం చేసినారు, ముద్దాయిల వద్ద నుండి మొత్తం 24 గ్రాముల బంగారం మరియు 1.536 గ్రాముల వెండి వస్తువులను అలానే నేరాలు చేయడాని ఉపయోగించిన ఒక మోటర్ సైకిల్ మరియు ఒక కార్ ను మరియు నేరం చేయడానికి ఉపయోగించిన ఇనుప రాడ్, సుత్తి , కటింగ్ ప్లేయర్ మరియు స్క్రూ డ్రైవర్ లను స్వాదినం చేసుకోవటం జరిగినది . ఇటువంటి దొంగతనాలు మరల జరగకుండా తగిన భద్రత మరియు జజ కెమెరా లను ఏర్పాటు చేయవలసిందిగా మండలం లోగల దేవాలయ ఆలయ కమిటీ వారిని కొరనైనది.

## కొడిచెర్ల తాండలో విద్యార్థులకు కంటి వైద్య శిబిరం ఏర్పాటు

ఎల్వి ప్రసాద్ సౌకర్యంతో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని ప్రారంభించిన

కొడిచెర్ల తాండ సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్



కొత్తూర్ జులై 20 (లోకల్ గ్రైడ్) కొత్తూరు మండలంలోని కొడిచెర్ల తాండలో సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు నాయక్ ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ సహకారంతో వారం రోజులు నుండి తాండలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థులు,సిబ్బంది,స్థానిక ప్రజల్లో కంటి ఆరోగ్యంపై అవగాహన పెంపొందించడం,



కంటి సమస్యలను ముందుగానే గుర్తించి చికిత్స అందించడం లక్ష్యంగా ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ శిబిరంలో సుమారు 50 మంది విద్యార్థులు,సిబ్బందికి కంటి పరీక్షలు చేశారు.దృష్టి లోపం, కంటి ఇన్ఫెక్షన్లు,వంటి సమస్యలతో బాధపడుతున్న వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొర్ర శాంతి విష్ణు మాట్లాడుతూ..విద్యార్థులు చదువుతో పాటు కంటి ఆరోగ్యంపై కూడా శ్రద్ధ చూపాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శాంతి రవి నాయక్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విద్యార్థులు,తాండ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంకుడు గుంతలు భవిష్యత్ తరాలకు భరోసా

కొత్తూరు ఎంపీడీవో సిహెచ్ అరుంధతి

తడి,పొడి చెత్తను వేరు చేయాలి మల్లాపూర్ సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి

ఇంకుడు గుంతలు,కంపోస్ట్ యాడ్ ను ప్రారంభించిన ఎంపీడీవో అరుంధతి,సర్పంచ్ నరసింహారెడ్డి



కొత్తూర్ జులై 20 ( లోకల్ గైడ్ )భూగర్భ జలాలు పెంపొందించి భవిష్యత్ తరాలకు భరోసానిచ్చేందుకు ఇంకుడు గుంతలు ఏర్పాటు చేయిస్తున్నామని ఎంపీడీవో సిహెచ్ అరుంధతి అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని మల్లాపూర్ గ్రామంలో సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇంకుడు గుంతలు,వ్యర్థాల ఉత్పత్తి కంపోస్టు తయారీకోసం ఏర్పాటుచేసిన కేంద్రాన్ని పరిశీలించి ఎంపీడీవో అరుంధతి తో కలిసి సర్పంచ్ ప్రారంభించారు.అలాగే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ఇంట్లో ప్రతి రోజు ఉత్పత్తి అయ్యే చెత్తను ఇంట్లోనే వేరు చేసి బుట్టల ద్వారా గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని వారు సూచించారు.చెత్తను సేకరించి ట్రాక్టర్ ద్వారా మల్లాపూర్ డంపు యార్డు వద్ద పొడి చెత్తలోని డబ్బాలు, అట్టముక్కలు,ఇతర వస్తువులను డీఆర్‌సీసీకి తరలించాలన్నారు.తడి చెత్తను స్థానికంగా ఉన్న వర్మికంపోస్టు పిట్స్ ద్వారా సేంద్రీయ ఎరువులుగా మార్చాలన్నారు.పారిశుధ్య పనులు సక్రమంగా నిర్వహించి కాలనీలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు.ప్రతి ఇంటి నుంచి చెత్తను కార్మికులు తప్పకుండా సేకరించి వంద శాతం సెగ్రిగేషన్ చేయాలని వారు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఈజీఎస్ సుహాసిని,ఎంపీఓ కృష్ణ కాంత్ రెడ్డి,సర్పంచ్ చిట్టెడి నరసింహారెడ్డి,ఉప సర్పంచ్ స్వరూప,సెక్రటరీ విక్రం రెడ్డి, వార్డు సభ్యులు పవిత్ర జయేందర్ రెడ్డి,స్వాతి రాజేష్, సురేందర్ రెడ్డి,వరుణ్ గౌడ్,చిర్ర ప్రశాంత్, సంతోష,నాయకులు పాపిరెడ్డి,పెంటా రెడ్డి,దామోదర్ రెడ్డి,మురళీధర్ రెడ్డి,శేఖర్ రెడ్డి,విట్టల్ రెడ్డి,కమల్ రెడ్డి,చిర్ర సుదర్శన్,చిర్ర యాదయ్య, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ తోనే గ్రామాల్లో అభివృద్ధి
## సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్
## పెంజర్ల లో సిసి రోడ్ పనులు ప్రారంభించిన సర్పంచ్ జగన్



కొత్తూర్ జులై 20 ( లోకల్ గైడ్ )కాంగ్రెస్ తోనే గ్రామాల్లో అభివృద్ధి జరుగుతుందని సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు ఎర్రోళ్ల జగన్ అన్నారు. సోమవారం కొత్తూరు మండలంలోని పెంజర్ల గ్రామంలో ఎమ్మెల్యే నిధుల నుండి రూ.ఏడు లక్షలతో గ్రామపంచాయతీ నుండి హనుమాన్ టెంపుల్ వరకు సిసి రోడ్ పనులను సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..ప్రతి గ్రామంలో, ప్రతి వీధిలో సీసీ రోడ్లు నిర్మించాలనే లక్ష్యంతో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇస్తూ నిధులు మంజూరు చేస్తున్నారని సర్పంచ్ ఎర్రోళ్ల జగన్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు మామిడి భారతమ్మ,కటికే మైబూజి, గ్రామస్తులు డీలర్ రాజేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు దేశాల రమేష్, మాజీ ఉపసర్పంచ్ కుమ్మరి రమేష్,కాంగ్రెస్ నాయకులు మామిడి అర్జున్ రెడ్డి,శ్రీకాంత్ రెడ్డి,ఆకనపల్లి సహదేవ్,డి బుచ్చయ్య,కే పెంటాజి, గ్రామస్తులు పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## దళితుల ఇళ్ళ ల్లోకి వెళ్ళడానికి దారి ఇవ్వరా??
## వక్స్ బోర్డ్ పేరుతో దళితుల ఇళ్లల్లోకి వెళ్లకుండా కంచె



లోకల్ గైడ్ న్యూస్ 20 కొందుర్గ్..కొందుర్గు మండలం చిన్న ఎల్కిచర్ల గ్రామంలో దళితుల ఇళ్ళ ముందు నుండి వక్స్ బోర్డ్ పేరుతో కంచె (పెన్సింగ్ ) వేయడం జరిగిందని, ఇంట్లో నుంచి బయటకు వెళ్లేందుకు బయట నుంచి ఇంట్లో కి వెళ్ళడానికి కూడా జాగ లేకుండా ఒక కంచె ఏర్పాటు చేశారని బాధితులు గోపి నర్సింలు, గోపి బాను చందర్, పి, మల్లేష్,ఎం వెంకటేష్,లతో కలిసి నేషనల్ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబు ను కలిసి సమస్య వివరించిన బీజేపీ ఎస్సీ మోర్చా రాష్ట్ర నాయకులు ఎంకనోళ్ళ వెంకటేష్ ఈ సందర్భంగా మాట్లాడుతూ చిన్న ఎల్కిచర్ల గ్రామంలో ఒక ఆరు కుటుంబాల ఇళ్ళ ముందు గ్రామస్థులు లతో కలిసి కొందరు వ్యక్తులు వక్స్ బోర్డ్ పేరుతో కంచె వేయడం జరిగిందని ఇళ్ళ ముందు దారి లేకుండా ఇంట్లో కి వెళ్లడం కానీ బయటకి వెళ్లడం కానీ కష్టం గా మారింది బైకు లు పెట్టుకొనుటకు, పిల్లలను స్కూల్ కి పంపాలన్న ఎలాంటి వాహనాలు రావడం లేదని బాధితులు వాపోయారని తెలిపారు దీని పై పై అధికారులకి పిర్యాదు చేస్తే పట్టించుకోవడం లేదని ఈ రోజు బాధితులతో కలిసి హైదరాబాద్ లో జాతీయ ఎస్సీ కమిషన్ డైరెక్టర్ సునీల్ కుమార్ బాబుని కలిసి సమస్య వివరించడం జరిగింది అని పేర్కొన్నారు

## ప్రజలకు మెరుగైన
## వైద్య సేవలు అందించేందుకే బస్తీ దావకానలు

మహిళా భవనాలకు నిధులు అందిస్తా యూరియా కొరత కేంద్ర ప్రభుత్వానిదే

ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులుచింతకుంట విజయరమణ రావు



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 20 (లోకల్ గైడ్ తెలంగాణ )సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఏడవ వార్డులో 20 లక్షల రూపాయలతో సోమవారం రోజున నూతన బస్తీ దవాఖాన నిర్మాణం కోసం స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ముందుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు ని స్థానిక వార్డు కౌన్సిలర్ ఇతర ప్రజాప్రతినిధులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ ప్రజలందరికీ వైద్య సేవలు అందించాలనే గొప్ప సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పల్లె దవఖానలు, బస్తీ దవాఖానలకు ప్రభుత్వ వైద్యశాలలో మెరుగైన చికిత్సలు అందిస్తూ ముందుకు పోతున్నారని



అందులో భాగంగానే ఏడవ వార్డులో 20 లక్షల రూపాయలతో బస్తీ దవాఖాన నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు.దవాఖాన కు కావలసిన బోర్వెల్, ప్రహరీ నిర్మాణం తోపాటు ఇతర సౌకర్యాలను కల్పించేందుకు మరో ఐదు లక్షల రూపాయలు మంజూరు కి కృషి చేస్తానని అన్నారు. అలాగే మున్సిపల్ పరిధిలో సుగ్లంపల్లి, పూసాల, సుల్తానాబాద్ లలో మహిళా భవనాలకు నిధులు మంజూరు చేస్తానని అన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని మహిళలందరికీ 10 గుంటల స్థలం కేటాయించి భవన నిర్మాణానికి నిధులు అందిస్తానని అన్నారు. కేంద్ర ప్రభుత్వం యూరియా కొరతను సృష్టిస్తుందని గతంలో ప్రధానిగా ఉన్న నెహ్రూ, ఇందిరా గాంధీ, రాజీవ్ గాంధీ లు ఎలాంటి కొరత లేకుండా యూరియాను అందించారని వివరించారు. ప్రస్తుతం ఎల్ - నోవా ప్రభావం ఉందని రైతులందరూ వరికి బదులుగా ఆరుతరి పంటలు వేసుకోవాలని ప్రస్తుతం నీటిమట్టం ఉన్న మరో రెండు నెలల్లో భూగర్భ జలాలు అడుగంటుతాయని రైతులు ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని వివరించారు. యూరియాకు బదులుగా సేంద్రియ ఎరువులను వాడి దిగుబడులను పెంచుకునే విధంగా రైతులు కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్, మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, సింగిల్ విండో చైర్మన్ శ్రీగిరి శ్రీనివాస్, మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ అంతటి పుష్పలత స్థానిక కౌన్సిలర్ ఊట్ల వరప్రదీప్, చింతల రాజు, బాకం సాయి, తరికొండ ప్రభాకర్, గాదాసి మంజుల రవి, అబ్బయ్య గౌడ్, మున్సిపల్ కౌన్సిలర్లు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధనాయక్ దామోదర్ రావు, సంతోష్ రావు, వైద్యులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు వార్డు ప్రజలు పలువురు పాల్గొన్నారు.

## చిన్నారులను ఆశీర్వదించిన
## మాజీ ఎమ్మెల్యే రాములు నాయక్

ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 20 : కామేపల్లి మండలంలోని కొత్త లింగాల ధనలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు కారేపల్లి మండలం గేట్ కారేపల్లి గ్రామానికి చెందిన చెరుకూరి కోటేశ్వరరావు - ఉమారాణి ల కుమార్తె , కుమారుడు ల ఓనిలా అలంకరణ వేడుక , పంచకట్టు వేడుకకు వైరా మాజీ ఎమ్మెల్యే శ్రీ లావుడియా రాములు నాయక్ హాజరై చిన్నారులు సంధ్యారాణి , పార్థు లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వెంట మాజీ వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు , సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్ , మాజీ సొసైటీ చైర్మన్ తోటకూరి శ్రీను , మాజీ ఎంపీటీసీ ల సంఘం అధ్యక్షులు దారావత్ పాండ్య నాయక్ , మాజీ ప్రధాన కార్యదర్శి అజ్మీర వీరన్న , మాజీ మార్కెట్ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్ , నాయకులు మండేపూడి సత్యనారాయణ , చెరుకూరి రమేష్ , చెరుకూరి నర్సయ్య , భూక్య రాంకిషోర్ , నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కారేపల్లి మండలంలో ప్రజావాణి
## కార్యక్రమం లో పాల్గొంటున్న కిందిస్థాయి ఉద్యోగులు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జూలై 20 : ప్రజావాణిలో వచ్చే ఫిర్యాదులకు తక్షణ పరిష్కారం కోసం నిర్ణయాధికారులు తీసుకునే అధికారం లేని కిందిస్థాయి అధికారులను, సిబ్బందిని ప్రజావాణికి ఎట్టి పరిస్థితుల్లో పంపవద్దని జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నప్పటికీ సింగరేణి మండల అధికార యంత్రాంగం పెడచెవిన పెడుతుంది. ప్రతి సోమవారం తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించే ప్రజావాణి కార్యక్రమానికి అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు విధిగా హాజరు కావాల్సి ఉండగా ఇక్కడ మాత్రం కొంతమంది మాత్రమే పాల్గొంటున్నారు. మండల స్థాయి ఉన్నతాధికారులకు సమస్యలు విన్నవిస్తే పరిష్కారమవుతాయనే నమ్మకంతో మండలంలోని మారుమూల దూర ప్రాంతాల నుంచి ప్రజలు తరలి వస్తుంటారు. వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా అధికారులు చిత్తశుద్ధితో పని చేయాల్సింది ఉండగా కిందిస్థాయి సిబ్బందిని ప్రజావాణికి పంపి చేతులు దులుపుకుంటున్నారు. దీంతో ప్రభుత్వ ప్రజా పాలన ప్రాధాన్యత ప్రజల్లో సన్నగిల్లుతోంది. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ స్పందించి బాధ్యత గల అధికారులను ప్రజావాణిలో అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

## పరిశీలించిన బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షులు యస్. రాజేందర్ రెడ్డి



నారాయణపేట జూలై 20 లోకల్ గైడ్,:నారాయణపేట జిల్లా కేంద్రంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు నిర్వహిస్తున్న 7వ, 11వ, 18వ, 19వ వార్డులలో ఏర్పాటు చేసిన ఎన్యుమరేషన్ హెల్ప్ సెంటర్లను మాజీ ఎమ్మెల్యే,బి ఆర్ ఎస్ జిల్లా అధ్యక్షుడు యస్. రాజేందర్ రెడ్డి సోమవారం పరిశీలించారు. హెల్ప్ సెంటర్లలో ప్రజలకు అందు తున్న సేవలు, దరఖాస్తుల నమోదు ప్రక్రియను ఉచితంగా సేవలు నిర్వహి స్తున్న వారినీ అభినందిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్యుమరేషన్ ప్రక్రియలో హెల్ప్ సెంటర్లకు వచ్చే ప్రతి ఒక్కరికీ త్వరితగతిన సేవలు అందేలా ప్రజలు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరిస్తూ తమ వివరా లను సకాలంలో నమోదు చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలీసు కుటుంబాలకు
## అండగా ఉంటాం ఎస్పీ డాక్టర్ వినీత్



నారాయణపేట జూలై 20:నారాయణపేట జూలై 20 : విధి నిర్వహణలో ఉన్న పోలీసు సిబ్బంది సంక్షేమా నికి తెలంగాణ పోలీసు శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబా లకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ తెలిపారు. నారాయణపేట జిల్లా డీఏ ఆర్‌కు చెందిన దివంగత ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కె. బాల నర్సింహులు (ఆ=ఎజ-347) సతీమణి కె. భారతమ్మకు గ్రూప్ పర్సనల్ యాక్సిడెంట్ ఇన్సూరెన్స్ కింద మంజూరై న రూ.5 లక్షల చెక్కును ఎస్పీ తన కార్యాలయంలో సోమవారం అందజేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీసు సిబ్బంది తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రజల రక్షణ కోసం నిరంత రం సేవలందిస్తున్నారని, అలాంటి పోలీసు సిబ్బంది కుటుంబాల సంక్షేమాన్ని ప్రభుత్వం, పోలీసు శాఖ అత్యంత బాధ్యతగా భావిస్తోందన్నారు. సేవలో ఉన్నప్పుడు లేదా అనుకోని పరిస్థితుల్లో మరణించిన పోలీసు సిబ్బంది కుటుంబా లకు ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు, బీమా సౌకర్యాలు, ఆర్థిక సహాయా న్ని సకాలంలో అందేలా చర్యలుతీసుకుంటున్నామని తెలిపారు.మరణించిన పోలీసు కుటుంబాలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా పోలీసు శాఖ అన్ని విధాలుగా తోడ్పాటు అందిస్తుందని, అవసరమైన సంక్షేమ ప్రయోజనాలనుత్వరితగతిన అందించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం కట్టుబడి ఉందని ఎస్పీ పేర్కొన్నారు.ఈ సందర్భం గా దివంగత ఏఆర్ హెడ్ కానిస్టేబుల్ కె. బాల నర్సిం హులు సేవలను ఎస్పీ స్మరించుకుని, వారి కుటుం బ సభ్యులకు ప్రగాఢ సాను భూతి తెలిపారు. అనంత రం కె. భారతమ్మ చెక్కును స్వీకరించి, ప్రభుత్వం, పోలీసు శాఖకు కృతజ్ఞత లు తెలిపారు.ఈ కార్యక్ర మంలో ఆర్ ఐ విజయ్ భాస్కర్,డీపీ ఓ సూపర్డెంట్ శ్యాంసుందర్ రాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## యం.జి.యం ను సందర్శించిన వరంగల్ సిపి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై20(లోకల్ గైడ్ న్యూస్):వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత, ఐపిఎస్ సోమవారం వరంగల్ యం.జి.యం హాస్పటల్ ను సందర్శించారు. సోమవారం రోజున ఉదయం యం.జి. యంకు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా పోలీస్ అవుట్ పోస్ట్ సందర్శించి సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, ఇక్కడికి వచ్చే మెడికో లీగల్ కేసులకు సంబంధించి ఏవిధమైన చర్యలు చేపడుతున్నారు. వీటికి సంబందించి వివరాలను నమోదు చేసే రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ మత్తు పదార్థాలకు బానిసలుగా మారిన యువతకు చికిత్స అందిస్తున్న డి అడిక్షన్ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కేంద్రంలో మత్తు పదార్థాలకు అలవాటు పడిన యువతను సాధరణ స్థితికి తీసుకవచ్చేందు.. వైద్యులు అందిస్తున్న చికిత్స విధానాన్ని వైద్యులు పోలీస్ కమిషనర్ కు వివరించారు. ఈ సందర్భంగా యం.జి.యం పరిసరాలను పరిశీలించిన పోలీస్ కమిషనర్ హాస్పటల్ కు సంబందించి ప్రధాన మార్గంతో పాటు, వాహన పార్కింగ్ ప్రదేశాలు,ముఖ్యమైన స్థలాల్లో సిసి కెమెరాల ఏర్పాటుపై సంబందించిన అధికారులకు పలు సూచనలు చేయడంతో పాటు, యం.జి.యం లో పార్కింగ్ ఏర్పాట్లు, హాస్పిటల్ సంబందించి ప్రధాన మార్గం నుండి హాస్పటల్ కు వచ్చే సందర్శకులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా హాస్పటల్ ప్రధాన ద్వారంలో ఆటోలను నిలపకుండా తీసుకోవాల్సిన చర్యలపై సిపి ట్రాఫిక్ అధికారులకు పలు సూచనలు చేశారు.పోలీస్ కమిషనర్ వెంట సెంట్రల్ జోన్ డీసీపీ దార కవిత,యం.జి.యం సూపరింటెండెంట్ రాంకుమార్ రెడ్డి, ఆర్.యం. ఓ, ఏసీపీలు జితేందర్ రెడ్డి, సదయ్య, సత్యనారాయణ,ప్రశాంత్ రెడ్డి ఇన్స్ స్పెక్టర్లు కరుణాకర్, రాఘవేందర్ తో పాటు ఆర్.ఎస్.ఐలు పూర్ణ చందర్ రెడ్డి, మనోజ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## జపాన్ ఓపెన్ సూపర్ 750 టోర్నీ విజేత పీవీ
## సింధూకు టీఆర్ఎస్ చీఫ్ కల్వకుంట్ల కవిత శుభాకాంక్షలు

థ్యాంక్స్ అక్క అంటూ రిప్లయ్ ఇచ్చిన పీవీ సింధూ

హైదరాబాద్ :జపాన్ ఓపెన్ సూపర్ 750 టోర్నమెంట్‌లో సరికొత్త చరిత్ర సృష్టించి, ఈ టైటిల్ గెలిచిన తొలి భారతీయురాలిగా నిలిచిన స్టార్ అథ్లెట్ పీవీ సింధును తెలంగాణ రక్షణ సేన (ఎ=ూ) అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత లింక్డ్ ఇన్ లో అభినందించిన సంగతి తెలిసిందే. ఐతే కవిత పోస్ట్ కు పీవీ సింధూ రిప్లయ్ ఇచ్చారు. దాదాపు రెండేళ్లుగా ఎంతో కష్టమైన సమయాన్ని ఎదుర్కొన్నానని ఈ సందర్భంగా ఆమె గుర్తు చేసుకున్నారు. పీవీ సింధూను ప్రశంసిస్తూనే ఆమె గత రెండేళ్లలో క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న సంగతిని కవిత ప్రస్తావించారు. ఆ సమయంలో మద్దతుగా ఉండాల్సిన చాలా మంది ఆమె కెరీర్ పైనే అనుమానాలు వ్యక్తం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రీడాకారులు కష్టాల్లో ఉన్నప్పుడు ఏ విధంగా మద్దతు తెలిపామన్నదే ముఖ్యమని...అలాంటి సమయంలో వారికి అండగా నిలబడటమే నిజమైన క్రీడాస్ఫూర్తి అని అన్నారు. ఎన్నో విమర్శలు, క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్నప్పటికీ అచంచలమైన ఆత్మవిశ్వాసంతో పీవీ సింధూ మళ్లీ అగ్రస్థానానికి చేరుకోవడం గర్వకారణమని కవిత అన్నారు. కవిత తనకు తెలిపిన మద్దతుపై పీవీ సింధూ ఆనందం వ్యక్తం చేశారు. తాను గడ్డు పరిస్థితుల్లో ఉన్నప్పుడైనా విజయాల పరంపరంలో ఉన్నప్పుడైనా తనకు ధైర్యం చెబుతూ ప్రోత్సహించే వ్యక్తుల్లో కవితక్క ఒకరు అంటూ పీవీ సింధు కృతజ్ఞతలు తెలిపారు.

## వర్షాలు సమృద్ధిగా కురవాలని వరుణ యాగం.

- రుద్రాభిషేకం, జలాభిషేకం, హోమాలతో ఆధ్యాత్మిక కార్యక్రమం.

- వరుణ యాగంలో పాల్గొన్న ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి.

- తాండూరు గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పూజలు.



లోకల్ గైడ్ / తాండూరు:వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలని, రైతులు సుఖసంతోషాలతో సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షిస్తూ సోమవారం తాండూరు గంజ్ ఆవరణలో ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు.ది గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ తాండూరు వారి ఆధ్వర్యంలో రుద్రాభిషేకం, జలాభిషేకం, పంచసూక్త పఠనం, హోమ సహిత వరుణ యాగాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతుల సంక్షేమం, సమృద్ధిగా వర్షాలు కురవడం, పంటలు ఆశించిన స్థాయిలో పండడం కోసం ప్రార్థనలు చేసినట్లు తెలిపారు. రైతులు అభివృద్ధి చెందితేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బలోపేతం అవుతుందని పేర్కొన్నారు.వరుణ యాగంలో వ్యాపారులు, రైతులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజల్లో భాగస్వాములయ్యారు. కార్యక్రమం విజయవంతంగా నిర్వహించిన గ్రేన్ అండ్ సీడ్స్ మర్చంట్స్ అసోసియేషన్ సభ్యులను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ నీరజ బాల్ రెడ్డి, మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు కట్కం వీరేందర్, సొసైటీ మాజీ డైరెక్టర్ మల్లేశం, అసోసియేషన్ సభ్యులు, గంజ్ వ్యాపారులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

## కృష్ణవేణి కాన్సెప్ట్ లో ఎన్నికల కోలాహలం..!

- ఎన్నికల్లో పాల్గొన్న విద్యార్థులు- హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కోసం ఎలక్షన్స్

- ఉత్సాహంగా పాల్గొన్న విద్యార్థులు- విజేతలను అభినందించిన

డైరెక్టర్ సతీశ్, ప్రిన్సిపాల్ ప్రశాంత్.




లోకల్ గైడ్/తాండూరు,తాండూరు పట్టణంలో కృష్ణవేణి కాన్సెప్ట్ స్కూల్లోఎన్నికల కోలాహలం నెలకొంది.ఆదివారం పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ కోసం ఎలక్షన్స్ నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాల విద్యార్థిని, విద్యార్థులు ఎన్నికల్లో ఉత్సహంగా పాల్గొన్నారు. ఎన్నికల కోసం విద్యార్థులు ప్రత్యేక గుర్తింపు కార్డుతో బారులు తీరారు. ప్రత్యేక బ్యాలెట్ బాక్సులలో ఓటు వేసిన పత్రాలను సమర్పించారు. ఉదయం నుంచి పాఠశాలలో ఎన్నికలుప్రశాంతంగా జరిగాయి. స్కూల్ మొత్తం అసెంబ్లీ ఎన్నికల వాతావరణాన్ని తలపించింది. ఈ ఎన్నికల్లో పాఠశాలకు చెందిన నాలుగో తరగతి నుంచి ప్రస్తుత పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు ఎన్నికల్లో పాల్గొన్నారు. ఎన్నికల్లో పాఠశాల డైరెక్టర్ సతీష్, ప్రిన్సిపల్ ప్రశాంత్ ఓటు వేశారు. ఈ ఎన్నికల్లో గెలుపొందిన విజేతలను పాఠశాల డైరెక్టర్, ప్రిన్సిపాల్ అభినందిస్తూ వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... స్టూ డెంట్ కౌన్సిల్ ఎన్నికలు నిజమైన ప్రజాస్వామ్య ఎన్ని కల విధానాన్ని విద్యార్థులకు పరిచయం చేసేందుకు ఎన్నికలు నిర్వహించడం జరిగిందన్నారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య విలువలు, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుత భావనను పెంపొందించేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నట్లు తెలిపారు. విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు కూడా ఓటు హక్కును వినియోగించడం ద్వారా ఎన్నికల ప్రాముఖ్యతను తెలుసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.అనంతరం విద్యార్థులు పలువురు మాట్లాడుతూ ... ప్రజాస్వామ్యం యొక్క గొప్పతనాన్ని తెలుసుకున్నామన్నారు. అంతేకాకుండా ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు ఎంత విలువైందో తెలుసుకుందామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంతో మాలోపల ఆత్మవిశ్వాసం తో పాటు క్రమశిక్షణను పెంపొందించుకున్నాము అని తెలిపారు.ఈ కార్య క్రమంలో పాఠశాల యాజమాన్యం, ప్రధానోపాధ్యా యులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం 3 టౌన్ కమిటీ ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ



లోకల్ గైడ్: ఖమ్మంఖమ్మం జూలై 20,2026:--స్థానిక గ్రైన్ మార్కెట్ ప్రజాసంఘాల భవనం నుండి కేంద్రంలో 2014 సంవత్సరం అధికారాలకు వచ్చిన బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్ఈటి జేఈఈ ప్రశ్నాపత్రాల 12సార్లు లీకేజీ అయింది దేశ యువత భవిష్యత్తు ప్రశ్నార్థ రకంగా మారింది 25 లక్షల మంది ఈ పబ్లిక్ పరీక్షల్లో పాల్గొన్నారు ఈ ప్రశ్న పత్రాల లీకేజీ బాధ్యులను విచారణ చేయకుండా వారితో కుమ్మక్కై జాప్యం చేస్తున్నారు. లికేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ బాధ్యులు వహిస్తూ రాజీనామా చేయాలని పౌర హక్కుల నేత వాంగు చెంగు అమర నిరాహార దీక్ష 20 రోజులుగా చేస్తున్న అక్రమ అరెస్టు చేసినందుకు ఖండిస్తూ రాజీనామా చేయాలని నిరసన కార్యక్రమం నిర్వహించడంజరిగింది . ఈ కార్యక్రమానికి సి.పి.ఎం ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు జిల్లా కార్యవర్గ సభ్యులువై విక్రమ్ ఎర్ర శ్రీనివాసరావు త్రీ టౌన్ కార్యదర్శి భూక్య శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ ఎల్లంపల్లి వెంకట్రావు బండారు వీరబాబు ఎస్కే సైదులు ఎస్కే ఇమామ్ పి జార్జి ఎస్.కె మస్తాన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## పుట్టినరోజు సందర్భంగా మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో అన్నదాన

పుట్టినరోజు అంటే హంగులు ఆడంబరాలు చేయకండి ఆకలితో ఉన్నవారికి ఒక పూట భోజనం పెట్టండి యువ సంకల్ప ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 20 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలోసుల్తానాబాద్ పట్టణానికి చెందిన కామ ప్రవంతి- కుమారస్వామి చిన్న కుమారుడు సాయి దత్త పుట్టినరోజు సందర్భంగా వారి మామ యువ సంకల్ప ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమం ఇన్చార్జి దేశెట్టి రమేష్ పట్టణంలోని మానసిక వికలాంగుల పునర్వాస కేంద్రంలో అన్నదాన



కార్యక్రమం నిర్వహించడం జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఫౌండేషన్ అధ్యక్షులు తుమ్మ రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ పుట్టినరోజు అంటే హంగులు ఆడంబరాలు చేయకుండా ఆకలితో ఉన్నవారికి ఒక పూట కడుపునిండా భోజనం పెడితే వేయి జన్మల పుణ్యం వస్తుందని సుల్తానాబాద్ పట్టణంలోని మానసిక వికలాంగుల కేంద్రంలో 20 మంది దివ్యాంగులు ఉంటారని మీ ఇంట్లో ఎలాంటి కార్యక్రమమైనా వీరికి ఒక పూట భోజనం పెట్టి ఆ భగవంతుని ఆశీస్సులు పొందాలని కోరడం జరిగినది. ఈ కార్యక్రమంలో సన్వీప్ సెంట్రల్ ఇంచార్జ్ శ్రీనివాస్, సరస్వతి, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ

జిల్లా కలెక్టర్‌కు టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నేతల వినతి



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జులై 20 (లోకల్ గైడ్ తెలంగాణ)పెద్దపల్లి,జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా చర్యలు తీసుకోవాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) రాష్ట్ర ఉపాధ్యక్షులు బుర్ర సంపత్ కుమార్ గౌడ్, జిల్లా అధ్యక్షుడు మల్లవర్జల వంశీ విద్యానంద్, జిల్లా కార్యదర్శి నారాయణదాసు అశోక్ , తదితరులు జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సోమవారం వినతిపత్రం సమర్పించారు. జిల్లాలో వివిధ దినపత్రికలు, ఎలక్ట్రానిక్ మీడియాలో సుమారు 600 మందికి పైగా జర్నలిస్టులు చాలీచాలని వేతనాలతో విధులు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వానికి-ప్రజలకు మధ్య వారధిగా పనిచేస్తున్న తమ పిల్లలు ప్రభుత్వ, ప్రైవేట్ విద్యా సంస్థల్లో చదువుతున్నారని పేర్కొన్నారు. గత కొంతకాలంగా జిల్లాలోని ప్రైవేట్ విద్యా సంస్థలు జర్నలిస్టుల పిల్లలకు ఫీజుల్లో రాయితీ కల్పిస్తున్నాయని, జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి కూడా ఈ విషయంలో సహకారం అందిస్తున్నారని గుర్తుచేశారు. ఈ నేపథ్యంలో జిల్లాలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ విద్యా సంస్థల్లో 100 శాతం ఫీజు రాయితీ కల్పించేలా జిల్లా యంత్రాంగం చొరవ తీసుకుని విద్యా సంస్థలతో సమన్వయం చేసి నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జాతీయ కౌన్సిల్ సభ్యులు పాలకుర్తి విజయ్ కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు టీకే శ్రీనివాస్, జిల్లా కమిటీ నాయకులు ముత్యాల నరసయ్య, జక్కుల సత్యనారాయణ, ఎండి జబ్బర్ ఖాన్, బాలసాని రాజయ్య, మంథని రమేష్, వీరమల్ల విద్యాసాగర్ రావు,ఆకుల రమేష్, తాటిపెల్లి శ్రీనివాస్, తిరుమల సురేష్, రంజిత్, జైపాల్, ఇబ్రహీం, జర్నలిస్టులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి కేటీఆర్ ను కలిసిన హనుమకొండ,వరంగల్ జిల్లా మైనార్టీ నాయకులు



హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై20(లోకల్ గైడ్ న్యూస్):మాజీ మంత్రి, భారత రాష్ట్ర సమితి పార్టీ కార్యానిర్వాహక అధ్యక్షులు కల్వకుంట్ల తారకరామా రావుని, మాజీ శాసనసభ్యులు దాస్యం వినయ్ భాస్కర్ తో కలిసి హనుమకొండ, వరంగల్ జిల్లాల మైనార్టీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో మైనార్టీలకు కేటాయించిన స్థలాలను కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి తీసుకొందని వారు కేటీఆర్ దృష్టి తీసుకెళ్లారు... వారిని ఉద్దేశిస్తూ... మైనార్టీలకు బీఆర్ఎస్ పార్టీ, వినయన్న, మేము అండగా ఉంటామని, అభివృద్ధి కి సైతం కట్టుబడి ఉన్నామని, వారి ఉద్యమానికి బాసటగా నిలుస్తామని వారి తరపున పోరాడుతామని భరోసా నిచ్చారు. ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ సైతం ఇచ్చారు.

## ఎనిమిదవ వార్డులో బస్తీ దవాఖాన కు కావలసినటువంటి భూమి సర్వే



పెద్దపల్లి జిల్లా ప్రతినిధి జూలై 20 (లోకల్ గైడ్ తెలంగాణ)సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలో గౌరవనీయులు పెద్దలు ప్రభుత్వ విప్ పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయ రమణారావు ఆదేశాల మేరకు ఎనిమిదవ వార్డులో బస్తీ దవాఖాన కు కావలసినటువంటి భూమి కొరకు మున్సిపల్ చైర్పర్సన్ బిరుదు కృష్ణ అవార్డు కౌన్సిలర్ చింతల రాజు తో కలసి మున్సిపల్ కమిషనర్ టి రమేష్ ఎంపీడీవో దివ్య దర్శన్ (దుబ్బ పల్లి) అవార్డు లోని ప్రైమరీ స్కూల్లో చూడడం జరిగింది. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు గాజుల రాజమల్లు, వర ప్రదీప్,పంచాయతీరాజ్ ఈవో ఆ స్కూల్ ప్రిన్సిపాల్, తదితరులు పాల్గొన్నారు.

# గుట్ట గృహాల్లో అరుదైన రాతి వర్ణ చిత్రాలు....

ములుగు జిల్లాలో వెలుగు చూపిన

అతి అరుదైన రాతి వర్ణ చిత్రాలు..

మదిలో మెదిలిన ఆలోచనలకు

రూపం ఇచ్చిన ఆదిమానవులు..

3 వేల ఎళ్ళ క్రితం కళాత్మక.

నగిసిలు. అలంకారాలతో మనిషి చిత్రాలు...

అప్పటికి ఆచరణలోకి రానీ ఊహ చిత్రాలు...



ములుగుజిల్లా( లోకల్ గైడ్ )- ఊహలకు రెక్కలు రావడం. వాటికి ఒక రూపం ఇవ్వడం ఇప్పుడే కాదు. రాతీ యుగంలోనూ ఉంది. ములుగు జిల్లాలో ఇటీవల వెలుగు చూపిన అతి అరుదైన రాతి వర్ణ చిత్రాలే ఇం దుకు నిదర్శనం. బృహత్ శిలా యుగంలో మనిషి కొన్ని అలంకార వస్తువులను రూపొందించే సృజనను సొంతం చేసుకున్నప్పటికీ. వస్త్రాలు. శరీరంపై ధరించే ఆభరణాలను. తయారు చేసుకోవడం మాత్రం తెలియని కాలం. అయితే మనసి సిత్రాన్ని నిలువెల్లా అలంకరిస్తూ తమ ఊహకు ప్రాణం పోశారు.



ఆదిమానవులు. మన చరిత్రలో కొత్త కోణాలను ఆవిష్కరించేందుకు ఉపకరించేలా ములుగు పట్టణానికి 30 కిలోమీటర్ల దూరంలోనే బండ్ల పహాడ్ అటవీ ప్రాంతం. మొద్దు గుట్ట. దర్వాజాల గుట్ట. నెమలిగుట్టలో ఈ సిత్రాలు వెలుగు చూశాయి..

### - గుట్ట గృహాల్లో రంగు చిత్రాలు...

- పబ్లిక్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ ఫర్ హిస్టరీ. ఆర్కియాలజీ. అండ్ హెరిటేజ్ ( ప్రిహా ). సభ్యులైన . గడ్డం క్రాంతి కుమార్. తాటి సాంబశివరావు. తెలుగు విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్.డా శ్రీనివాసన్ నేతృతంలో ఈ చిత్రాలను వెలుగులోకి తెచ్చారు. ఆదిమానవుల వేల ఎళ్ళ పరిణామా క్రమానికి ఆ ప్రాంతం సాక్ష్యంగా నిలిచింది. అక్కడ వారి మునగడకు సంబంధించిన ఆనవాళ్లు ఇప్పటికీ ఉన్నాయి. కాగా పదివేల ఏళ్ల నుంచి వేయి సంవత్సరాల క్రితం వరకు అంటే మధ్య రాతియుగం. కొత్త రాతియుగం. బృహత్ శిలా యుగం కాలంలో ఈ ప్రాంతంలోనే గుట్ట గృహాల్లో రంగు చిత్రాలు గీశారు. వేల ఎళ్ళ కాలంలో ఒక కాలంనాటి చిత్రాలపై మరో కాలంలో సూపర్ ఇంపోజ్ చేశారు. మానవ కృతులు. జింక. ఎద్దు. తాబేలు. నక్క. నెమలి. అడవి దున్న. వంటి చిత్రాలు ఉన్నాయి. కొన్ని అంతు చిక్కని గీతలతో కూడిన డిజైన్ చిత్రాలు కూడా ఉన్నాయి. వీటిల్లో కొన్ని ఎరుపు. కొన్ని తెలుపు. రంగుల్లో ఉన్నాయి. కాలక్రమంలో కొన్నికొంత మలిగిపోగా. కొన్ని పంట రాళ్లు పెచ్చులూ డి కొంతమేర కనుమరుగయ్యాయి...

### - అరుదైన మానవ కృతి చిత్రాలు..

- మానవకృతి చిత్రాలు వీటిల్లో అత్యంత అరుదైనవి. నిలువెత్తు చిత్రాల్లో ఓ నిలువు మనిషి చిత్రంలో శరీరం యావత్తు డిజైన్ తో నింపేసి ఉంది. డిజైన్లతో కూడిన చొక్కా వేసుకొని శరీరం నిండా ఆభరణాలు ధరిస్తే ఎలా ఉంటుందో అలా కనిపిస్తుంది కానీ. అప్పటికి వస్తదారణ పద్ధతి లేనందున. వాస్తవానికి అది చొక్కా కాదు. కానీ డిజైన్ల వల్ల అలా కనిపిస్తుంది. అంటే ఆ కాలంలో లేనిదాని ఊహ చిత్రంగా గిసారన్నమాట. ఇక అడ్డంగా ఉన్న మనిషి బొమ్మ తల నుంచి మిగతా భాగాలన్నీ అలంకారంతో నింపేశారు. దాని చూస్తే ఈ కాలం మోడ్రన్ ఆర్ట్ స్మరిస్తుంది. ఇందులో రకరకాల ఆకృతులతో అద్భుత కాన్వ సులగా మార్చారు. గతంలో బొమ్మల లొద్దిలో గుర్తించిన కళాత్మక మానవాళ్ళకి చిత్రాలతో పోలిస్తే ఇది మరింత భిన్నంగా. కొత్తగా కనిపిస్తుంది. ఇలాంటి చిత్రాలు కూడా అరుదు. భిన్నమైనవని శ్రీనివాసన్ పేర్కొన్నారు. ఇలాంటి కళాత్మక చిత్రాలను నేను ఇప్పటి వరకు చూడలేదు. చాలా అరుదైన ఈ చిత్రాలను కాపాడాల్సిన అవసరం ఉంది. వీటి ఆధారంగా పరిశోధిస్తే చరిత్రలో కొత్త కోణాలు వెలుగు చూస్తాయి.అని ఆదిమానవుల చిత్రాలు బండి. మురళీధర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ చిత్రాలను రసాయన పక్రియ ద్వారా మెరుగ్గా మార్చి భావితరాల చూసేందుకు వీలుగా పరిరక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు.....

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రవేశాలు ప్రారంభం..

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ - కోఆర్డినేటర్. డాక్టర్. రేణుక...



- ములుగు జిల్లా( లోకల్ గైడ్ )ఏటూరునాగారం.

- ములుగు జిల్లా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నిర్వహిస్తున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ 2026-27 విద్యా సంవత్సరానికి బి.ఏ. బీకాం. బిఎస్సి. మొదటి సంవత్సరం ప్రవేశాలు ప్రారంభమైనట్లు కోఆర్డినేటర్ డాక్టర్. రేణుక తెలిపారు. ఇంటర్మీడియట్ లేదా సమాన అర్హత ఉన్నవారు దరఖాస్తు చేసుకోవాలన్నారు. రెండో మూడో . సంవత్సర విద్యార్థులు ఆగస్టు 7 తేదీ లోపు ఫీజు చెల్లించాలని సూచించారు...

## మేరు సంఘం జిల్లా అధ్యక్షునిగా బోనగిరి సురేందర్ మేరు. ప్రధాన కార్యదర్శిగా గుంటి రామకృష్ణ మేరు. నల్లగొండ నగర అధ్యక్షులుగా నామ రాంప్రసాద్ మేరు.

ప్రధాన కార్యదర్శిగా రాపర్తి వెంకటేశ్వర్లు మేరు.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్.మేరు సంఘం జిల్లా అధ్యక్షునిగా బోనగిరి సురేందర్ మేరు. ప్రధాన కార్యదర్శిగా గుంటి రామకృష్ణ మేరు. నల్లగొండ నగర అధ్యక్షులుగా నామ రాంప్రసాద్ మేరు ప్రధాన కార్యదర్శిగా రాపర్తి వెంకటేశ్వర్లు మేరు భారీ మెజార్టీతో గెల్పొందడం జరిగింది ఆ తర్వాత గెలుపొందిన నల్లగొండ జిల్లా మరియు నగర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు మాట్లాడుతూ తాము మీరు కులస్తుల అభివృద్ధి కోసం తమ సహాయ శక్తుల కృషి చేస్తామని వెల్లడించారు.

### మేరు కులస్తుల ప్రధాన డిమాండ్స్ ...

మేరె కులస్తులను బిసి-డి నుండి బీసీ "ఏ "కు మార్చాలని, 50 సంవత్సరాలు దాటిన మేరువృత్తి చేస్తున్న మేరు కులస్తులకు పింఛన్ సాంక్షన్ చేయాలని, ఉచిత ఆరోగ్య భీమా, ఉచిత హెల్త్ కార్డు సాధన కొరకు కృషి చేస్తామని వెల్లడించారు .మేరు కార్పొరేషన్ ఏర్పాటు చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వ మా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తుందన్న నమ్మకం ఉన్నదని, ఈ ప్రభుత్వానికి ఎల్లవేళలా ఋణ పడి ఉంటామని తెలిపారు. నల్లగొండ జిల్లా నుండి నలుమూలల నుండి గ్రామ ,మండల, నియోజకవర్గంల నుండి వచ్చిన మేరు బంధువులు అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

## "కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటాం" కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు



ములుగు జిల్లా మంగపేట లోకల్ గైడ్ తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి,మహిళా మరియు శిశు సంక్షేమ,గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రివర్యులు డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క ఆదేశానుసారం,మరియు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు కాంగ్రెస్ పార్టీ మండలఅధ్యక్షులు చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో పార్టీ నాయకులతో కలసి పరామర్శించడం జరిగింది.ఈ రోజు పూరేడుపల్లి గ్రామంలో అనారోగ్యంతో మరణించిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్త తాటి చిన్ని కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. కీర్తిశేషులు తాటి చిన్ని పార్థివదేహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పుష్పాంజలి ఘటించి,ఆయన ఆత్మకు శాంతి చేకూరాలనీ కోరారు.అనంతరం ఆయన భార్య తాటి లక్ష్మీ,కుమారుడు తాటి వరదయ్య ని,వారి కుటుంబ సభ్యులను పరామర్శించి,వారికి మనోధైర్యాన్ని కల్పించారు.ఈ సందర్భంగా చెట్టిపెల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ప్రతి కార్యకర్తను వారి కుటుంబాన్ని కంటికి రెప్పలా కాపాడుకుంటుందని, కార్యకర్తల కుటుంబాలను కష్టకాలంలో అండగా నిలుస్తుందని తెలిపారు.అలాగే మంత్రి సీతక్క ,పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటారని కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి అయోరి యానయ్య, శ్రీ భద్రాచల సీత రామ చంద్ర దేవాలయం ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్,జిల్లా ప్రచార కమిటీ చైర్మన్ పూజారి సురేందర్, జిల్లా నాయకులు తుడి భగవాన్ రెడ్డి,జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు పాయం అనిత,ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ సభ్యులు మురుకుట్ల నరేందర్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు శ్రీ హేమాచల లక్ష్మీనరసింహస్వామి ట్రస్ట్ బోర్డ్ చైర్మన్ ఎర్రం సురేష్,డైరెక్టర్స్ బోడ బొరయ్య,మండల నాయకులు గంగినేని శేషగిరి,కాటెబోయిన నరసింహారావు, మీడియా ఇంచార్జ్ బసారీకారి నాగార్జున్, యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా ఇంచార్జ్ భూక్య కుమార్, గూడూరు రంజిత్, అజ్మాత్ ఖాన్, పూనెం నర్సయ్య, తోలెం నాగబాబు, జలాల్ మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మాగనూర్ పి ఎచ్ సి కి రెగ్యులర్ డాక్టర్ ను నియమించాలి బి సి పి ఎం నాయకుల డిమాండ్



మాగనూర్ జూలై 20( లోకల్ గైడ్ ):మాగనూరు మండల కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ డాక్టర్ ను నియమించాలని సిపిఎం,సి ఐ టి యు నాయకులు డిమాండ్ చేశారు..సోమవారం సిపిఎం మక్తల్ ఏరియా కమిటీ కార్యదర్శి పుంజనూ రు ఆంజనేయులు ఆధ్వ ర్యంలో నాయకులు ఆస్ప త్రిని సందర్శించి సర్వే చేశారు,ఈ సందర్భంగా పుంజనూర్ ఆంజనేయులు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెగ్యులర్ డాక్టర్ లేక ప్రజలు ఇబ్బంది పడతా ఉన్నారనీ అన్నారు. ఉన్న డాక్టర్లను రెగ్యులర్ డాక్టర్ గా నియమించాలని అదేవిధంగా 16 నెలల పెండింగ్ జీతాలు ఇవ్వాల ని డిమాండ్ చేశారు, హాస్పిటల్లో ఇప్పటివరకు అటెండర్ కూడా లేని పరి స్థితి ఉందన్నారు, అదేవిధంగా మంచినీటి మినరల్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని, పిహెచ్ సి కి అంబులెన్స్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.ఆస్పత్రిలో ఇద్దరు స్టాఫ్ నర్సులు కావాలనీ, ఒక హెల్త్ అసిస్టెంట్ కావాలని, పీహెచ్సీ పరిధిలో ఏడు మంది ఎంఎల్ హెచ్పి డాక్టర్లు కావాలని కోరారు. సిఐటియు జిల్లా నాయకులు భరత్ కుమార్ మాట్లాడుతూ మాగనూరు మండల కేంద్రంలో సబ్ సెంటర్ భవనాన్ని వెంటనే నిర్మించాలని , కాంట్రాక్టు పద్ధతిలో పనిచేసే స్టాఫ్ నర్స్ లకు రెండు మూడు నెలలైనా సక్రమంగా జీతాలు రాణి పరిస్థితి ఉంది వెంటనే రెగ్యులర్గా జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు .ఈ సర్వేలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కు సంబంధించి అనేక సమస్యలు తమ దృష్టికి వచ్చాయని తెలిపా రు .ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో హెచ్ పి ఎల్ సి, థైరాయిడ్ తదితర పరీక్ష లకు జిల్లా కేంద్రానికి పంపా ల్సిన పరిస్థితి ఏర్పడుతుం దన్నారు,స్కానింగ్,ఈసీజీ ,ఎక్స్ రే పరీక్ష యంత్రాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు . ఆసుపత్రి అభివృద్ధి నిధు లు గత మూడు సంవత్స రాలుగా రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులు గానీ కేంద్రం ప్రభుత్వం నుంచి నిధులు నుంచి రావడం లేదన్నారు.ఆసుపత్రి పరిసరాలు అపరి శుభ్రతతో పిచ్చిమొక్కలతో, ముల్లాకంపాలతో నిండి ఉందన్నారు.సర్వే కార్య క్రమంలో వాకిటి వెంకట య్య మంగలి అశోక్ గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

## వర్షం కోసం...మార్కండేయ స్వామి జలాభిషేకం



నారాయణపేట జూలై 20లోకల్ గైడ్ :వర్షాలు సకాలంలో కురవాలని కోరుతూశ్రీశ్రీశ్రీ భక్త మార్కండేశ్వర స్వామి వారి దేవాలయంలో సోమవారం వర్షాల కోసం శ్రీ మల్లికార్జున భజన మండలి ఆధ్వర్యంలో శివలింగానికి సహస్ర జలాభిషేకం నిర్వహించా రు. స్వామి వారికి విశేష పూజ కార్యక్రమం నిర్వహించారు. వర్షాలు సమృద్ధిగా కురవాలని ఆ దేవుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో నీలి బాలరాజ్ ,బండి రాజు, కుమ్మరి రామచందర్, నారాయణ గౌడ్ ,ఆంజనేయులు గౌడ్, కుమ్మరి ఆశప్ప ,వెంకటయ్య కుమ్మరి నర్సింలు ,కుమ్మరి తిరుపతి ,కుమ్మరి విశ్వనాథ్ మొదలగు వారు పాల్గొన్నారు.

## పాత్రికేయులపై దాడి అంటే ప్రజాస్వామ్యంపై దాడే దాడిని ఖండించిన బీజేపీ రాష్ట్ర నేత బి. కొండయ్య



నారాయణపేట జూలై 20లోకల్ గైడ్ :మాగనూరు మండలం, కృష్ణ మండలంలో జరుగు తున్న అక్రమ ఇసుక దోపిడీని కవర్ చేయడానికి వెళ్లిన రిపోర్టర్లపై అధికార పార్టీ నాయకులు దాడి చేయడం అత్యంత దారు ణం అని పాత్రికేయులపై దాడి చేయడమంటే ప్రజాస్వామ్యంపై దాడి చేయడమేనని బిజెపి రాష్ట్ర సీనియర్ నేత బి.కొండయ్య అన్నారు.పాత్రికేయులపై దాడిని ఆయన తీవ్రంగా ఖండించారు.అధికార పార్టీ అండదండలతో అక్రమ ఇసుక రవాణా కొనసాగు తూ పలువురు అమాయ కులు ప్రాణాలు కోల్పోతు న్నా జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఎందుకు మౌనంగా ఉన్నారనీ ప్రశ్నించారు. రిపోర్టర్లపై దాడి చేసిన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకొని, అక్రమ ఇసుక మాఫియాపై ఉక్కుపాదం మోపాలని డిమాండ్ చేశారు.

# ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో ఉత్తమం

ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు

ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో ప్రత్యామ్నాయ కార్యాచరణపై సుదీర్ఘ సమీక్ష

పాల్గొన్న ఉమ్మడి జిల్లా ప్రజాప్రతినిధులు, అధికారులు









నిజామాబాద్ జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 20 : ఈ ఏడాది సూపర్ ఎల్ నినో కారణంగా వర్షాభావ పరిస్థితులు నెలకొని ఉన్న ప్రస్తుత ప్రతీకూల పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగు ఎంతో శ్రేయస్కరమని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన సలహాదారు పి.సుదర్శన్ రెడ్డి హితవు పలికారు. ఈ మేరకు గ్రామగ్రామాన క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. ఎల్‌నినో ప్రభావ తీవ్రతను తగ్గించేందుకు రూపొందించిన ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై సోమవారం నిజామాబాద్ సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం ప్రధాన సమావేశ మందిరంలో ఉమ్మడి నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల సమీక్ష సమావేశం ప్రభుత్వ సలహాదారు సుదర్శన్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. సమావేశానికి ఎమ్మెల్సీ బి.మహేష్ కుమార్ గౌడ్, ఎమ్మెల్యేలు డా : ఆర్. భూపతి రెడ్డి, ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, పైడి రాకేశ్ రెడ్డి, తోట లక్ష్మీకాంత్ రావు, రాష్ట్ర మైనారిటీ కమిషన్ చైర్మన్ తారిక్ అన్సారి, నగర మేయర్ కే.ఉమారాణి, ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్, పోలీస్ కమిషనర్ సాయి చైతన్య, కామారెడ్డి ఎస్పీ రాజేష్ చంద్ర, వ్యవసాయ శాస్త్రవేత్తలు, ఉద్యానవన, ఆర్.డబ్ల్యూ.ఎస్, భూగర్భ జలాలు, విద్యుత్ తదితర శాఖల అధికారులు, ఆదర్శ రైతులు పాల్గొన్నారు. ఉమ్మడి జిల్లాలోని శ్రీరాంసాగర్, నిజాంసాగర్, కౌలాస్ నాల, పోచారం, సింగీతం, కల్యాణి, రామడుగు, అలీసాగర్, మంచిప్ప, మాసాని తదితర ప్రాజెక్టులు, రిజర్వాయర్లలో అందుబాటులో ఉన్న నీటి నిల్వలు, భూగర్భ జలాల స్థితి, తాగునీటి సరఫరా తీరుతెన్నులు, ప్రత్యామ్నాయ పంటల సాగు, ఆరుతడి పంటలకు అందిస్తున్న ప్రోత్సాహం, విద్యుత్ డిమాండ్ - సరఫరా తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా సమగ్రంగా చర్చించారు. తక్కువ నీటితో ఏయే పంటలను సాగు చేయవచ్చు? ప్రస్తుత పరిస్థితుల్లో ఎలాంటి పంటలు వేయవచ్చు అనే విషయాలను వ్యవసాయ శాత్రవేత్తలతో పాటు, ఆదర్శ రైతులు తమ అనుభవపూర్వక అంశాలను వివరించారు. ఎల్ నినో నేపథ్యంలో చేపట్టనున్న ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళిక గురించి కలెక్టర్లు ఇలా త్రిపాఠి, ఆశిష్ సంగ్వాన్ లు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ,ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం తగ్గే అవకాశం ఉన్న నేపథ్యంలో రైతులకు, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రభుత్వ యంత్రాంగం కృషి చేస్తోందని తెలిపారు. రైతు బాగుంటేనే సమాజంలోని అన్ని వర్గాల వారు బాగుంటారని, అందుకే ప్రస్తుత పరిస్థితులను రైతులు సమర్ధవంతంగా ఎదుర్కొనేలా వారికి అధికార యంత్రాంగం యావత్తు తోడ్పాటును అందిస్తూ అండగా నిలిచేలా ప్రభుత్వం అన్ని ఉమ్మడి జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ ప్రణాళికపై ఉన్నత స్థాయిలో సమీక్షలు ఏర్పాటు చేయించిందని తెలిపారు. ప్రభుత్వ అభిమతానికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేసి ఎల్ నినో ప్రభావాన్ని సమర్ధవంతంగా ఎదుర్కోవాలని సూచించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను పరిరక్షిస్తూ, తాగునీటి అవసరాలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, రైతులను ఆరుతడి పంటల సాగు వైపు ప్రోత్సహించాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు. తక్కువ నీటితో సాగయ్యే ఆయిల్‌పామ్, కందులు, నువ్వులు, వేరుశనగ, పప్పుధాన్యాలు, చిరుధాన్యాలు, కూరగాయలు, ఉద్యాన పంటల సాగును చేపట్టేలా అవగాహన కల్పించాలని సూచించారు. తీగజాతి, పందిరి కూరగాయల సాగుకు, పాడి పెంపకానికి ప్రభుత్వం నుండి రాయితీ ఇప్పించేలా కృషి చేస్తామన్నారు. అదేవిధంగా ఈ పంటలను కోతులు, అడవి పందులు వంటి వాటి బెడద నుండి కాపాడుకునేందుకు వీలుగా సోలార్ ఫెన్సింగ్ కోసం సబ్సిడీ అందించేలా చొరవ చూపుతామని అన్నారు. కోతులు, అటవీ జంతువులు జనావాసాలలోకి రాకుండా అటవీ ప్రాంతాల్లో విరివిగా పండ్ల మొక్కలు నాటాలని, వాటి సంరక్షణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అయితే ఉమ్మడి జిల్లాలోని జలాశయాల్లో ఆశించిన స్థాయిలో నీటి నిల్వలు లేవని, భూగర్భ జలాలు రోజురోజుకూ గణనీయంగా తగ్గుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రతి రైతుకు భూగర్భ జలాల పరిస్థితి, సాగునీటి లభ్యత, ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు, వర్షాభావ పరిస్థితులపై స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడ కూడా తాగునీటి కొరత తలెత్తకుండా ప్రణాళికాబద్దంగా వ్యవహరించాలని, చుక్క నీరు కూడా వృధా కాకుండా ప్రజల్లో చైతన్యం పెంపొందించాలని అన్నారు. శాసన మండలి సభ్యులు బి.మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ, ఎల్ నినో పరిస్థితులు కొత్త కాకపోయినప్పటికీ, దాని ప్రభావం బారి నుండి రైతులను, ప్రజలను కాపాడేలా ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేయాలని సూచించారు. ఇప్పటికే 45 శాతం లోటు వర్షపాతం నెలకొని ఉన్నందున ప్రతీకూల పరిస్తుతులను అధిగమించేందుకు చేపట్టాల్సిన చర్యల గురించి రైతులకు అవగాహన కల్పించాలని అధికారులను కార్యోన్ముఖులను చేశారు. ప్రస్తుత తరుణంలో పంటల వైవిధ్యం పాటించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని హితవు పలికారు. పరిస్థితులకు అనుగుణంగా పంట విధానాలలో మార్పులు చేయాలని, వరికి ప్రత్యామ్నాయంగా ఆయిల్ పామ్, కూరగాయలు, ఆరుతడి పంటల సాగు చేపడితే అధిక లాభాలు పొందవచ్చని సూచించారు. ఇదివరకటి తరహాలో ఉమ్మడి జిల్లాలో చెరకు పంటను ప్రోత్సహించే దిశగా, ఎన్.సీ.ఎస్.ఎఫ్ ఇతర చక్కర పరిశ్రమల పునరుద్ధరణ విషయమై దృష్టిని కేంద్రీకరిస్తామని అన్నారు. ఉమ్మడి జిల్లా స్పెషల్ ఆఫీసర్, రాష్ట్ర విద్యాశాఖ కార్యదర్శి డాక్టర్ యోగితారాణా మాట్లాడుతూ, ప్రకృతి వైపరీత్యాలను నిలువరించే శక్తి ఎవరికీ ఉండదని, అయితే ముందస్తుగానే అప్రమత్తమై ప్రత్యామ్నాయ కార్యాచరణను చేపడితే చాలా వరకు విపత్తు ద్వారా చేకూరే నష్టం నుండి బయటపడగల్గుతామని అన్నారు. ఈ దిశగా ప్రభుత్వం అన్ని జిల్లాలలో ప్రత్యామ్నాయ కార్యాచరణ అమలుకై విస్తృత స్థాయిలో కృషి చేస్తోందని అన్నారు. వర్షాభావం వల్ల నీటి లభ్యత తక్కువగా ఉన్న ప్రస్తుత తరుణంలో పంటల మార్పిడి వైపు దృష్టి సారించాలని రైతులకు సూచించారు. ఉమ్మడి జిల్లాలో ఆదర్శ రైతులు ఉన్నారని, ప్రతీకూల పరిస్థితులను ఎదుర్కోవడంలోనూ వారు సమర్ధులేనని అన్నారు. ఇప్పటికే 72 శాతం విస్తీర్ణంలో పంటలు విత్తుకున్నారని, అయితే మిగితా 28 శాతం విస్తీర్ణంలో ఆరుతడి పంటలు వేయాలని హితవు పలికారు. ఈ మేరకు వ్యవసాయ విస్తీర్ణ అధికారులు క్షేత్రస్థాయిలో విస్తృత అవగాహన కల్పించాలన్నారు. శాఖల వారీగా ప్రత్యామ్నాయ ప్రణాళిక రూపొందించడమే కాకుండా, దానిని పకడ్బందీగా అమలు జరిగేలా చూడాలని అధికారులను ఆదేశించారు. భూగర్భ జలాలను పెంపొందించేందుకు సోక్ పిట్స్, వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్స్ పెద్ద ఎత్తున నిర్మించేలా చూడాలన్నారు. నిజామాబాద్ జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ, ఎల్‌నినో ప్రభావాన్ని ఎదుర్కొనేందుకు ఇప్పటికే అన్ని శాఖల అధికారులతో సమీక్ష సమావేశాలు నిర్వహించి క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై దిశా నిర్దేశం చేశామని అన్నారు. పంటల మార్పిడి, ఆరుతడి పంటల సాగుపై రైతు వేదికల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. వరికి ప్రత్యామ్నాయంగా తక్కువ నీటి వనరులతో అధిక ఆదాయాన్ని అందించే పంటలను సాగు చేసేలా రైతులను ప్రోత్సహిస్తున్నామని అన్నారు. అదేవిధంగా ఎక్కడ కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేశామని, అవసరమైన చోట యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకునేలా అధికారులను సన్నద్ధం చేశామని అన్నారు. కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ, ప్రతీకూల పరిస్థితుల నేపథ్యంలో ఉద్యానవన పంటల సాగు వైపు దృష్టిని కేంద్రీకరిస్తే ఎంతో ప్రయోజనమని అన్నారు. కూరగాయలు, పప్పుదినుసులు, ఆయిల్ పామ్ వంటి పంటల సాగుకు ముందుకు రావాలని రైతులకు పిలుపునిచ్చారు. ముఖ్యంగా ఆయిల్ పామ్ సాగు వల్ల తక్కువ నీటి వసతి, సులభమైన యాజమాన్య పద్ధతులతో దీర్ఘకాలం పాటు అధిక మొత్తం ఆదాయం పొందవచ్చని సూచించారు. అంతర పంటలను సాగు చేసుకునే వెసులుబాటు ఉందని, ప్రభుత్వం కూడా పెద్ద ఎత్తున రాయితీ అందిస్తోందని గుర్తు చేశారు. ఎమ్మెల్యేలు ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా, టి.లక్ష్మీకాంత్ రావు, పైడి రాకేశ్ రెడ్డిలు మాట్లాడుతూ, తమ నియోజకవర్గాలలో నెలకొన్న పరిస్థితుల గురించి ప్రస్తావిస్తూ, ప్రభుత్వం చేపట్టాల్సిన చర్యలపై సూచనలు చేశారు. రైతులకు ఫసల్ బీమా వర్తించేలా చూడాలని, సబ్సిడీపై విత్తనాలు, డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యాలు కల్పించాలని, తాగునీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా భూగర్భ జలాలను పెంపొందించాల్సిన ఆవశ్యకతపై తెలంగాణ జలసిరి పేరిట రూపొందించిన గోడ ప్రతులను ఆవిష్కరించారు. సమీక్షా సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ చైర్మన్ తాహెర్ బిన్ హందాన్, రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ గవర్నింగ్ కౌన్సిల్ చైర్ పర్సన్ డాక్టర్ కవితా రెడ్డి, నుడా చైర్మన్ కేశ వేణు, అదనపు కలెక్టర్లు వి.భుజంగరావు, విక్టర్, ట్రైనీ కలెక్టర్ సురేష్, డీ.ఆర్.ఓ గీత, ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సర్ ప్రక్రియలో పొరపాట్లు లేకుండా చూడాలి

### ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం

నిజమైన ఓటర్లకు అన్యాయం జరగవద్దు

బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్



కొత్తూర్ జులై 20 ( లోకల్ గైడ్ ) బిఎల్వోలు సర్ (ఎస్ఐఆర్) ప్రక్రియ నమోదులో పొరపాట్లు లేకుండా చూసుకోవాలని ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్ సూచించారు. సోమవారం కొత్తూరు మండలంలోని గూడూరు గ్రామంలో ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్ ఇంటింటికి తిరిగి ఎన్యుమరేషన్ పారాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సర్ పత్రాల నమోదును సమగ్రంగా పరిశీలించాలని, కొత్తగా ఫోటోలను అతికించాలని వారు స్పష్టం చేశారు. ఓటర్ జాబితాలో పొరపాటులను సవారించడం, కొత్త ఓటర్ల నమోదు కోసం చేపట్టిన ఈ ప్రక్రియను ఓటర్లు సద్వినియోగం చేసుకోవాలని వారు సూచించారు.ఎన్నికల సంఘం నిబంధనల ప్రకారం ఒక వ్యక్తికి ఒక్కచోటే ఓటు ఉండాలని.. అలాకాకుండా రెండు, అంతకన్నా ఎక్కువ చోట్ల ఓటు ఉంటే అది చట్టవిరుద్ధమని ఆయన అన్నారు.అలా ఉంటే ఏడాది జైలు శిక్ష,జరిమానా పడుతుందని ఉప సర్పంచుల సంఘం మండల అధ్యక్షుడు మీసాల ఆరోగ్యం,బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు గుండు సురేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఎల్ఓ మైలారం సుజాత, నాయకులు దయానంద్,సుధాకర్ రెడ్డి, నర్సింలు,జగన్,అశోక్, పద్మారావు,తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ అధ్యక్షులు నిద్రపోతున్నారా...?



ములుగు జిల్లా, వాజేడు (లోకల్ గైడ్ ) :- ఐదో షెడ్యూల్ ఏరియాలో గిరిజనేతర రాజకీయ పార్టీలు ప్రవేశించిన నాటి నుండి ఆదివాసీల అస్థిత్వం ప్రమాదం లో పడిందని ఆదివాసీ నవనిర్మాణ సేన జిల్లా అధ్యక్షులు ఎట్టి విద్యాసాగర్ మండల అధ్యక్షులు మోడెం నాగరాజు లు ఆరోపించారు. రాజకీయ పార్టీలను అడ్డుపెట్టుకొని ఎల్ ఎల్ టి ఆర్, పెసా వంటి పార్లమెంట్ చట్టాలకు తూట్లు పొడుస్తున్నారని వారు ఆగ్రహం వ్యక్తం చేసారు. సోమవారం వాజేడు మండల సమస్యలను ములుగు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లాడానికి వెళ్లగా అక్కడ గ్రీవెన్స్ నామ మాత్రంగా జరిందని, జిల్లా కలెక్టర్ సరిగా దృష్టి పెట్టక పోవడం పైన సాగర్ అసంతృప్తి వ్యక్తం చేసారు. ములుగు ఏజెన్సీ జిల్లా అని ప్రజలు తమ పనులు వదులుకొని తమ సమస్యలు చెప్పు కోవడానికి గ్రీవెన్స్ వస్తే కలెక్టర్ కలవకపోవడం ఎంతో నిరుత్సాహనికి గురి అవుతున్నారు అని అయన తెలిపారు. వాజేడు వెంకటాపురం మండలాలకు చెందిన చింతూరు కొండాపురం గ్రామాల ఆదివాసీలు అంగన్వాడీ ఉద్యోగాల్లో ఆదివాసీలకు అన్యాయం జరిగిందని పెసా గ్రామసభ పెట్టి ఏక గ్రీవంగా తీర్మానం చేసినట్టు తెలిపారు. షెడ్యూల్ ఏరియాలో పెసా గ్రామసభ తీర్మానమే అత్యున్నత మైనది అని దీన్ని ప్రభుత్వం ఏమోధించి తీరాలని అన్నారు. ఆదివాసీలు తమకున్న స్వయం నిర్ణయాధికారాన్ని వినియోగించి తమకు ఎం కావాలో నిర్ణయించు కుంటే దాన్ని గౌరవించాల్సిన బాధ్యత ప్రభుత్వం పైన ఉందని అన్నారు. అధికారులు రాజ్యాంగ దిక్కరణకు పాల్పడుతున్నారని సాగర్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ ఆదివాసీల పైన ఉన్న వ్యతిరేఖతను ఎస్సి సెల్ నాయకుల ద్వారా ప్రకటించడం దుర్మార్గం అన్నారు. రాష్ట్రం లో అన్ని ఎస్టీ నియోజక వర్గాల్లో ఆదివాసీలు కాంగ్రెస్ ను గెలిపించి అధికారం లోకి రావడానికి పట్టం కడితే ఆదివాసీల గ్రామసభ తీర్మాననానికి వ్యతిరేకం గా ప్రకటనలు ఇప్పించడం సిగ్గు చేటు అన్నారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని గౌరవించలేని వారు అంబేద్కర్ వాదులు ఎలా అవుతారో సమాధానం చెప్పాలన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ తో పాటు ప్రతిపక్ష పార్టీలు అయిన బీజేపీ, బి ఆర్ ఎస్ పార్టీల్లో పని చేసే ఎస్టీ సెల్ నాయకులు నిద్రపోతున్నారని మండిపడ్డారు. అధికార, ప్రతిపక్ష పార్టీల్లో పని చేసే గిరిజనేతరులు ఆదివాసీల పెసా గ్రామసభ తీర్మాణాన్ని తప్పు పడుతున్నప్పుడు ఆయా పార్టీల్లో పని చేసే ఆదివాసీ నాయకులు తక్షణమే పార్టీలకు రాజీనామా ఎందుకు చేయడం లేదని ప్రశ్నించారు. వలస గిరిజనేతరుల కారణంగా ఐదో షెడ్యూల్ అస్తిత్వం ప్రమాదం లో పడితే ఏ ఒక్క రాజకీయ పార్టీ ఎందుకు మాట్లాడడం లేదన్నారు. 1/70, జీఓ3 వంటి షెడ్యూల్ చట్టాలను తొలిగించాలని కోర్టుల్లో కేసులు వేసిన మేక వన్నె పులులు ఈ గిరిజనేతర రాజకీయ పార్టీలు అన్నారు. రాజకీయ పార్టల్లో పని చేసే ఆదివాసీలు పార్టీలను వీడి ప్రజా పోరాటం లో పాల్పంచు కోవాలని పిలుపునిచ్చారు. వెంకటాపురం వాజేడు మండలాలకు చెందిన ఆదివాసీలు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు..

## బీఆర్ఎస్ కార్యకర్త వెంకటేష్ మృతి బాధాకరం

### మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్



( లోకల్ గైడ్ షాద్ నగర్ )ఫరూఖ్‌నగర్ మండలం రాయికల్ గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్త వెంకటేష్ అకాల మరణం అత్యంత బాధాకరమని మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఈరోజు రాయికల్ గ్రామానికి వెళ్లిన మాజీ ఎమ్మెల్యే అంజయ్య యాదవ్, వెంకటేష్ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. వెంకటేష్ ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుడిని ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు. సంతాపం తెలిపిన వారిలో స్థానిక మాజీ ప్రజా ప్రతినిధులు, బీఆర్ఎస్ శ్రేణులు ఉన్నారు

## గీతన్నల సామాజిక చైతన్య యాత్రను జయప్రదం చేయండి.బెల్లంకొండ వెంకటేశ్వర్లు

నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్.కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రణాళికలో గీత కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆగస్టు 2 నుండి 18 వరకు రాష్ట్రవ్యాప్తంగా కల్లుగీత కార్మిక సంఘం ఆధ్వర్యంలో బస్సు యాత్ర నిర్వహిస్తున్నామని రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బెల్లంకొండ వెంకటేశ్వర్లు అన్నారు. ఈరోజు నల్లగొండ జిల్లా కేంద్రం జ.అ విజ్ఞాన కేంద్రంలో జిల్లా అధ్యక్షులు కొండా వెంకన్న అధ్యక్షతన జరిగిన జిల్లా కమిటీ సమావేశానికి బెల్లం కొండ వెంకటేశ్వర్లు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ పెన్షన్ 4 వేలకు ఎక్స్‌గ్రేషియా 10 లక్షలు పెంచుతామని చెప్పి ఇప్పుడు దాని గురించి పట్టింపే లేదని అన్నారు. వృత్తిలో ప్రమాదం జరిగిన వారికి ఇవ్వాల్సిన ఎక్స్‌గ్రేషియా 20 కోట్ల రూపాయలు ఇప్పటికీ మంజూరు చేయలేదని అధికారంలోకి వచ్చి 30 నెలలు దాటినప్పటికీ మంజూరు చేయటం లేదని వీటిని వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. నీరా మరియు తాటి ఈత ఉత్పత్తుల పరిశ్రమలు నెలకొల్పాలని, వృత్తి చేసే వారందరికీ వెంటనే కాటమయ్య రక్షణ కవచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్ర బస్సు యాత్ర ఆగస్టు 2న మహబూబాబాద్ (మానుకోట)లో ప్రారంభమై అన్ని జిల్లాలలో ప్రచారం నిర్వహించి 18వ తేదీన హైదరాబాదులోని ట్యాంకు బండు వద్ద ముగుస్తుందన్నారు. యాత్రకు గీత కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ బస్సు యాత్ర ఆగస్టు 6వ తారీఖున నల్లగొండ జిల్లా లో వంగమర్తి గ్రామం నుండి ప్రవేశిస్తుందన్నారు. అక్కడి నుండి ర్యాలీతో నకిరేకల్ రోడ్ షో తో నల్లగొండ జిల్లా కేంద్రంలోని టీఎన్జీవో ఫంక్షన్ హాల్ లో సభ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్కడినుండి మిర్యాలగూడ డివిజన్ కేంద్రంలో సభ నిర్వహించి త్రిపురవరం హాలియా మీదుగా పాలెం గ్రామంలో సభ జరిపి దేవరకొండ మీదుగా నాగర్ కర్నూల్ జిల్లాకి వెళ్తుందని ఒక్కరోజు జరిగే ఈ బస్సు యాత్రలో సంఘంలో పనిచేసిన అమరులను యాది చేసుకుంటూ కల్లుగీత కార్మికుల సమస్యలపై అధ్యయనం చేస్తూ సాగే ఈ యాత్రలో కల్లుగీత కార్మికులు, మేధావులు,కవులు, కళాకారులు,ప్రజా సంఘాలు ఈ యాత్రలో పాల్గొని యాత్రను జయప్రదం చేయవలసిందిగా కోరారు. సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి చౌగాని సీతారాములు, సంగం జిల్లా గౌరవ అధ్యక్షులు పామనుగుల్ల అచ్చాలు, సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు లింగస్వామి, పాలకూరి జగన్, నర్సింగ్ సైదులు, బొడ్డు లక్ష్మి, జిల్లా కమిటీ సభ్యులు చన్నగాని లక్ష్మయ్య, టంగుటూరి జానయ్య, రాములు సురిగెల యాదయ్య, పందుల సైదయ్య, కాసాని సత్తయ్య, అయితగోని మల్లేష్ ,కట్టంగూరు శ్రీనివాస్, తదితరులుపాల్గొన్నారు.

## రానున్న రోజుల్లో బీసీ రాజ్యాధికారం తథ్యం రిజర్వేషన్లు వద్దు

## రాజ్యాధికారమే ముద్దు చట్టసభల్లో బీసీలు ప్రాతినిధ్యం పెరగాలి

బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఐత గోని రాఘవేంద్ర గౌడ్ ..



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్.బీసీలు ఇప్పటివరకు హక్కుల సాధన కోసం రిజర్వేషన్ల కోసం ఎన్నో ఉద్యమాలు పోరాటాలు చేశారు... రానున్న రోజుల్లో రాజ్యాధికారం కోసం ఉద్యమించాల్సిన సమయం ఆసన్నమైందని బీసీ రాజ్యాధికార వేదిక వ్యవస్థాపక అధ్యక్షులు ఐత గోని రాఘవేంద్ర గౌడ్ అన్నారు. నల్లగొండ పట్టణ కేంద్రంలో సోమవారం బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఆత్మీయ సదస్సు జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన రాఘవేంద్ర గౌడ్ మాట్లాడుతూ బీసీలు అంటే కేవలం ఎస్సీ ఎస్టీ మైనార్టీలు మాత్రమే కాదని అగ్రవర్ణాలలోని పేదలు సైతం బీసీ లేనని ఆయన స్పష్టం చేశారు. అగ్రవర్ణ పాలకులు నాయకులు బీసీల మధ్య చిచ్చుపెట్టి బీసీలను విడదీసే ప్రయత్నం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. బీసీలకు చైతన్యం లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని .. ఓటు అనే ఆయుధంతో బీసీల చైతన్యం ఏమిటో అగ్రవర్ణ పాలకులకు తెలియజేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన పేర్కొన్నారు. ఇప్పటివరకు ఎన్నో రాజకీయ పార్టీలు అగ్రవర్ణ నాయకులు అందలం ఎక్కడానికి బీసీ బిడ్డలు ఎంతో శ్రమించారని ఆయన తెలిపారు. ఇన్నాళ్లు అగ్రవర్ణ నేతల కోసం పనిచేసిన బీసీలు ఇకనుంచి బీసీ బిడ్డలు అధికారంలోకి రావడానికి రాజకీయాలకతీతంగా శ్రమించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. ప్రజల సమస్యలే ఎజెండాగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని అప్పుడే ప్రజల విశ్వాసాన్ని పొందగలుగుతామని అన్నారు. నాయకులు ఎక్కడి నుంచో రారని ప్రజల మధ్య నుంచే నాయకులు పుట్టుకొస్తారని తెలిపారు. అందుకు ఇటీవల తమిళనాడులో జరిగిన ఎన్నికల్లో ఎలాంటి రాజకీయ నే పద్యం లేని సామాన్యులు చట్టసభలకు ఎన్నిక కావడమే ఇందుకు నిదర్శనమని ఆయన వివరించారు. బీసీలకు పెన్షన్లు రేషన్ కార్డులు ఇవ్వడం కాదని, బీసీలకు రాజ్యాధికారం ఇవ్వాలని కోరారు. స్థానిక పరిశ్రమలలో బీసీలకు ఉద్యోగాలు కల్పిస్తే బీసీ బిడ్డలే లక్షాధికారులవుతారని , వారే ప్రభుత్వానికి లక్షల రూపాయలలో పన్నులు కడతారని ఎవరి వద్ద చేయి చాపి యాచించాల్సిన అవసరం ఉండదని స్పష్టం చేశారు. బీసీల బతుకులు మారాలన్న బీసీల హక్కుల సాధించాలన్న చట్టసభల్లో బీసీల ప్రాతినిధ్యం ఉన్నప్పుడే బీసీలకు న్యాయం జరుగుతుందని అందుకోసం బిసి రాజ్యాధికారమే ఏకైక మార్గమని రాఘవేంద్ర గౌడ్ వివరించారు.ఈ సమ్మేళనంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు దుడుకు లక్ష్మీనారాయణ , బిజెపి రాష్ట్ర నాయకులు పిల్లి రామరాజు యాదవ్ నాయకులు , మిరియాల యాదగిరి, కొండూరు సత్యనారాయణ,, కొంపెల్లి బిక్షపతి, గోపనబోయిన రమణ ముదిరాజ్,గుండు వెంకటేశ్వర్లు, పెండెం ధనంజయ, కట్టెల శివ, బోనగిరి సురేందర్, కర్నాటి యాదగిరి, చింతపల్లి శ్రీనివాస్ గౌడ్, వడ్డేపాక యాదయ్య, నజీర్, ఖదీర్, వెంకట్ నరసయ్య, చిలక రాజు చెన్నయ్య, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## ఎఐటియుసి జిల్లా నూతన కమిటీ ఎన్నికపల్లా దేవేందర్ రెడ్డి



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్. గుర్రంపోడులో జరిగిన ఏఐటీయూసీ నల్లగొండ జిల్లా 11వ మహాసభ లో నూతన నాయకత్వం ఎన్నుకున్నట్లు జిల్లా ప్రధాన కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి తెలిపారు. ఆదివారం గుర్రంపోడ్ లో కార్మికులు బారి ర్యాలీ నిర్వహించి అనంతరం ప్రతినిధుల సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ మహాసభలో జిల్లా వ్యాప్తంగా హాజరైన ప్రతిధులు నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులుగా నూనె రామస్వామి ప్రధాన కార్యదర్శిగా పల్లా దేవేందర్ రెడ్డి వర్కింగ్ ప్రెసిడెంట్గా కేఎస్ రెడ్డి, ఉపాధ్యక్షులుగా ఎడమ సుమతమ్మ, బరిగెల వెంకటేష్ బంటు రాజేశ్వరి సహాయ కార్యదర్శులుగా నూనె వెంకటేశ్వర్లు, దోటి వెంకన్న, ఎండి జానీ కోశాధికారిగా దోనకొండ వెంకటేశ్వర్లు మరియు 39 మందిని కౌన్సిల్ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది. తీర్మానాలుకార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ ఆపాలని, అసంఘటిత రంగ కార్మికులకు సమగ్ర చట్టం రూపొందించాలని, స్కీం వర్కర్ల వేతనాలు పెంచాలని, కాంట్రాక్ట్ ఔట్ సోర్సింగ్ విధానం రద్దు చేయాలని. కనీస వేతన చట్టాలు సక్రమంగా అమలు చేయాలని, కార్మిక శాఖలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలు భర్తీ చేయాలని, భవన నిర్మాణ సంక్షేమ బోర్డు ప్రవేట్ ఏజెన్సీలకు అప్పజెప్పిన విధానం వెంటనే రద్దు చేయాలి. జిల్లాలో పరిశ్రమలు నెలకొల్పి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనీ ఈ మహాసభలో తీర్మానాలని ఆమోదించడం జరిగిందనీ దేవేందర్ రెడ్డి తెలిపారు.

## రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటి ప్రధాన కార్యదర్శిగా ఎండి ఇబ్రహీం నియామకం

అధిష్టానానికి, ఎమ్మెల్యే శంకర్, నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు: ఎండీ ఇబ్రహీం



( లోకల్ గైడ్ షాద్ నగర్ )తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శిగా నియమితులైన ఎండి. ఇబ్రహీం పార్టీ అధిష్టానానికి, స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన టీపీసీసీ అధ్యక్షులు బి. మహేష్ కుమార్ గౌడ్ కు, రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి కి ఆయన హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ?ఈ సందర్భంగా ఎండి. ఇబ్రహీం మాట్లాడుతూ.. తనకు ఈ పదవి దక్కడానికి సహకరించిన స్థానిక షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ కు, మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అలాగే పార్టీ బలోపేతానికి నిరంతరం కృషి చేస్తున్న జిల్లా, నియోజకవర్గ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ కార్యకర్తలందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. ?పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, జిల్లాలో, నియోజకవర్గంలో పార్టీ అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని ఆయన ఆకాంక్షించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలోనూ, రాబోయే రోజుల్లో కాంగ్రెస్ జెండాను మరింత ఎగురవేసేందుకు శ్రమిస్తానని స్పష్టం చేశారు..

## జిల్లా న్యాయ సేవా సంస్థకార్యదర్శి పి. దేవి మానసతెలంగాణ మైనారిటీస్ రెసిడెన్షియల్ స్కూల్ జూనియర్ కళాశాలను సందర్శించి విద్యార్థినులకు న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు.




ఖమ్మం :లోకల్ గైడ్ :ఈ సందర్భంగా న్యాయ సేవా సంస్థల చట్టం సైబర్ నేరాలకు సంబంధించిన చట్టాలుపిల్లల హక్కులు మరియు బాలల రక్షణకు సంబంధించిన చట్టాలపై అవగాహన కల్పించారు. అలాగే ఆర్ట్స్ విద్య యొక్క ప్రాముఖ్యతను వివరించి, చరిత్ర, రాజకీయ శాస్త్రం, ఆర్థిక శాస్త్రం వంటి అంశాలు పరిపాలన, న్యాయశాఖ, సివిల్ సర్వీసులు, బోధన, జర్నలిజం తదితర రంగాల్లో ఉన్నత అవకాశాలకు పునాది అని తెలిపారు.విద్యార్థినులతో ప్రత్యక్షంగా ముచ్చటించి వారి సందేహాలను నివృత్తి చేశారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని క్రమశిక్షణతో చదివి భవిష్యత్తులో దేశానికి ఉపయోగపడే అధికారులు, న్యాయవాదులు, ఉపాధ్యాయులు, ప్రజా సేవకులుగా ఎదగాలని ప్రోత్సహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు మరియు విద్యార్థినులు పాల్గొన్నారు.

## ఆల్ పెన్షనర్స్ సీనియర్ నాయకులు రామ్ బ్రహ్మాచారికి ఘనంగా జన్మదిన వేడుకలు




భద్రాచలం : లోకల్ గైడ్ :ఆల్ పెన్షనర్స్ అండ్ రిటైర్డ్ పర్సన్స్ అసోసియేషన్ సీనియర్ నాయకులు ముగడ రామ్ బ్రహ్మాచారి జన్మదిన వేడుకలను సోమవారం భద్రాచలంలోని ఆల్ పెన్షనర్స్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. రామ్ బ్రహ్మాచారి 80వ సంవత్సరంలోకి అడుగుపెట్టిన సందర్భంగా భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు అధ్యక్షతన సన్మాన అభినందన సభ జరిగింది. ఈ సందర్భంగా మాదిరెడ్డి రామ్మోహనరావు, బంధు వెంకటేశ్వరరావు, కేఎస్ఎల్వీ ప్రసాద్, సుబ్బయ్య చౌదరి, ఎంవీఎస్ఎస్ నారాయణ, డి. కృష్ణమూర్తి, ఎస్. రాజబాబు, విష్ణు, మొలకల సుబ్రహ్మణ్యం తదితరులు రామ్ బ్రహ్మాచారికి పుష్పగుచ్ఛాలు అందజేసి, పూలమాలలు వేసి శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం సభలో మాట్లాడిన భద్రాచలం డివిజన్ అధ్యక్షులు బంధు వెంకటేశ్వరరావు రామ్ బ్రహ్మాచారి సేవలను కొనియాడుతూ శాలువాతో సత్కరించారు. తోట కోటేశ్వరరావు, మాదిరెడ్డి రామ్మోహనరావు, ఎం. బాలమణి, ఈశ్వరమ్మ తదితరులు ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తూ, మరెన్నో సంవత్సరాలు ఆయురారోగ్యాలతో ఆనందంగా గడపాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో విశ్రాంత ఉద్యోగులు పాల్గొని రామ్ బ్రహ్మాచారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం స్వీట్లు, హాట్ పంపిణీ చేయగా, తేనీటి విందు నిర్వహించారు.

## ఆదివాసి సంఘాల పోరాట ఫలితంగా కారం విద్యా శరణ్యకు సీటు మంజూరు

స్పందించిన ఐటిడిఏ పీవో, ఆర్‌సీవో అధికారులు - దివ్యాంగ విద్యార్థిని కారం విద్యా శరణ్యకు సీటు కేటాయింపు



భద్రాద్రి జిల్లా, ములకలపల్లి : లోకల్ గైడ్ :ములకలపల్లి మండలం కొమ్ముగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి దివ్యాంగ విద్యార్థిని కారం విద్యా శరణ్య పదో తరగతిలో 505 మార్కులు సాధించి వైరా గిరిజన గురుకుల కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం సీటు పొందింది. అయితే, కళాశాల హాస్టల్‌లో దివ్యాంగులకు అవసరమైన మౌలిక సదుపాయాలు లేవనే కారణంతో కళాశాల ప్రిన్సిపాల్ మాధవీలత అడ్మిషన్ నిరాకరించడంతో విద్యార్థిని, ఆమె కుటుంబ సభ్యులు తీవ్ర ఆవేదనకు గురయ్యారు. ఈ విషయం ఆదివాసి సంఘ నాయకుల దృష్టికి రావడంతో వారు వెంటనే స్పందించి ఐటిడిఏ పీవో, ఆర్‌సీఓ అధికారులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారు. పొలిటికల్ జేఏసీ కన్వీనర్ వాసం రామకృష్ణ దొర, జీఎస్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు అరేం ప్రశాంత్, కాకా శివశంకర వరప్రసాద్ చేసిన ప్రయత్నాల ఫలితంగా పాల్వంచలోని ఈఎంఆర్ఎస్ కొత్తగూడెం విద్యాసంస్థలో బైపీసీ గ్రూపులో విద్యా శరణ్యకు సీటు కేటాయించారు. సీటు కేటాయింపుతో విద్యార్థిని తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేస్తూ తమకు సహకరించిన ఐటిడిఏ అధికారులు, ఆదివాసి నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకులు మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఆదివాసి విద్యార్థుల విద్యా సమస్యల పరిష్కారానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని, విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి మంచి భవిష్యత్తు సాధించాలని ఆకాంక్షించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి నాయకులు వర్స వినోద్ కుమార్, విద్యార్థిని తల్లిదండ్రులు కారం వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ కోసం జారీ చేసిన జీవో నెంబర్ 641 వెంటనే రద్దు చేయాలి



( లోకల్ గైడ్ షాద్ నగర్ )సిద్దాపూర్ డంపింగ్ యార్డ్ ఏర్పాటు కోసం జారీ చేసిన జీవో నెంబర్ 641 వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వాన్ని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు బుద్ధుల జంగయ్య డిమాండ్ చేశారు ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోమండల కార్యదర్శులు ముఖ్యులతో దేవీ గ్రాండ్ హోటల్ మీటింగ్ హాల్ లో సమావేశం నిర్వహించి ఈ ప్రకటన ఆయన చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొత్తూరు మండలంలో సిద్దాపూర్ గ్రామ శివారులో ఏర్పాటు చేయబోయే డంపింగ్ యార్డ్ వల్ల చుట్టుపక్కల గ్రామాలతో పాటు గిరిజన తండాలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని పొల్యూషన్ బారినపడి అక్కడున్న ప్రజానీకంతో పాటు వర్షాకాలంలో అక్కడ నుంచి ప్రవహించే నీరు రాజేంద్రనగర్ హిమాయత్ సాగర్ చెరువులో కలవడంతో త్రాగునీరు సాగునీరు కూడా కలుస్తమైపోయి ప్రజలందరూ కూడా రోగాల బారిన పడి అనారోగ్యాల గురవుతారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు ఈ 641 జీవో కాంగ్రెస్ షాద్నగర్ఎమ్మెల్యే ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ విర్లపల్లి శంకర్ గారికి తెలియకుండానే వచ్చిందా అని ఆయన ప్రశ్నించారు జీవో రాకుండా ఆపాల్సింది పోయి జీవో వచ్చిన తర్వాత కాంగ్రెస్ పార్టీ కొత్తూరు కేశంపేట మిగతా మండలాల నాయకత్వం పోరాటాలకు సిద్ధం కావడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు వారు ఎవరి మీద పోరాటాలు చేస్తున్నారు కనీసం వారి కన్నా అవగాహన ఉందా అని ఆయన ఎదవ చేశారు కాంగ్రెస్ పార్టీ వారికి చిత్తశుద్ధి ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గరికి పోయి జీవో రద్దు కోసం ప్రయత్నించాలి కానీ ప్రజల విశ్వాసం పొందడానికి అదే ప్రజలను సమీకరించి పోరాటాలు చేయడం ఇది ఓట్ల రాజకీయం కాదా అని ఆయన అడిగారుషాద్నగర్ నియోజకవర్గం హైదరాబాద్ నగరానికి కూత పెట్టు దూరంలో ఉందని అతివేగంగా అభివృద్ధి అవుతున్న పట్టణాలలో షాద్నగర్ మొదటి స్థానంలో ఉందని భవిష్యత్తు తరాలకు ఈ డంపింగ్ యార్డ్ వల్ల తీవ్రమైన అనారోగ్యాలతో పాటు పుట్టే పసిపిల్లలకు కూడా కాలుష్య బారిన పడి అంగవైపర్యంతో పుట్టే అవకాశాలు ఉన్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వాలు ప్రజలకు మంచి చేస్తే భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ గా స్వాగతిస్తామని అదే ప్రజలకు నష్టం కలిగేదిగా ఉంటే కచ్చితంగా వ్యతిరేకిస్తామని ఆయన గంట పదంగా తెలిపారు గత టిఆర్ఎస్ ప్రభుత్వం కూడా సిద్దాపూర్ పరిధిలో బడుగు బలహీన వర్గాలు ఎస్సీ ఎస్టీల నుంచి అనేక భూములను సేకరించిందని ఆ భూములలో పరిశ్రమలు ఏర్పాటు చేయాలని ఆలోచన చేసిందని అప్పుడు కూడా మేము ప్రశ్నించామని ఆయన అన్నారు పరిశ్రమలు ఏర్పాటు చేయడానికి ఎస్సీ ఎస్టీల భూములే ఉన్నాయా మిగతా వర్గాల భూములు ఎందుకు సేకరించలేకపోయారు పొల్యూషన్ రాయిత పరిశ్రమలు అయితే స్వాగతిస్తాం పొల్యూషన్ పరిశ్రమలు అయితే ఇక్కడ పెట్టాల్సిన అవసరం లేదని ఆ సందర్భంగా మేము డిమాండ్ చేయడం జరిగింది ఆ ప్రభుత్వం పోయి ప్రజాపాలనట్టు కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చింది కానీ కాంగ్రెస్ రేవంత్ రెడ్డిప్రభుత్వం నేడు ప్రజలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపించే ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేయడం హేనమైన చర్యాని ఈ డంపింగ్ యార్డ్ ఏర్పాటును వెంటనే ఉపసంతించుకోవాలి లేనియెడల సిపిఐ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు ఈ సమావేశంలో సిపిఐ కొత్తూరు మండల కార్యదర్శి ఎండి షకిల్ సిపిఐ కేశంపేట మండల కార్యదర్శి గోవిందు నాయక్ ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు పవన్ చౌహాన్ జిల్లేడు చౌదరిగుడా మండల కార్యదర్శి జిల్లెల్ల వెంకటేష్ కొందుర్గు మండల కార్యదర్శి భాగాళ నరసింహ ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు ఆకాష్ నాయక్ ఎండి మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు

# నాయకులు,కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ పార్టీలో చేరిన బాన్స్ వాడ నియోజకవర్గానికి చెందిన మోరెలి శ్రీనివాస్

పదవులు, నిధులిచ్చిన కేసీఆర్ గుండెలపై తన్నిన పోచారం




నిజామాబాదు జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్ ), జూలై 20: ఉమ్మడి నిజామాబాదు జిల్లా బాన్సువాడ నియోజకవర్గంలో రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయదుందుభి మోగించడం ఖాయమని, తెలంగాణ అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేసిన బీఆర్ఎస్ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు కి ద్రోహం చేసిన వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని మాజీ మంత్రి, బాల్కొండ ఎమ్మెల్యే వేముల ప్రశాంత్ రెడ్డి స్పష్టం చేశారు.తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బాన్సువాడ నియోజకవర్గానికి చెందిన వ్యాపార వేత్త మొరెలి శ్రీనివాస్ రావుతో పాటు పలు గ్రామాల నుంచి వెయ్యి మందికి పైగా నాయకులు, కార్యకర్తలు సోమవారం కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడిన వేముల ప్రశాంత్ రెడ్డి, పార్టీలో చేరిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక స్వాగతం పలుకుతూ, బీఆర్ఎస్ కుటుంబం మరింత బలోపేతం అవుతోందని పేర్కొన్నారు.ప్రపంచం లోనే అత్యుత్తమ మంత్రిగా గుర్తింపు పొందిన కేటీఆర్ హైదరాబాద్ నగరాన్ని అభివృద్ధి చేసి ప్రపంచ పఠంలో నిలిపారని ప్రశాంత్ రెడ్డి కొనియాడారు. ఎన్నో జాతీయ, అంతర్జాతీయ పరిశ్రమలను తెలంగాణకు తీసుకువచ్చి లక్షలాది మంది యువతకు ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కేటీఆర్‌కే దక్కుతుందని అన్నారు.బాన్సువాడ నియోజకవర్గంలో కొందరు నాయకులు పార్టీని వీడినా, ప్రతి గ్రామంలో, ప్రతి ఇంట్లో కేసీఆర్‌ను అభిమానించే కార్యకర్తలు ఉన్నారని ఎమ్మెల్యే అన్నారు.గత కొంతకాలంగా మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అందరినీ ఏకం చేస్తూ పార్టీకి మార్గనిర్దేశం చేస్తున్నారని తెలిపారు. అలాగే జుబేర్, అంజిరెడ్డి, రత్నకుమార్, యలమంచిలి శ్రీనివాస్ తదితర నాయకులు పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని అభినందించారు.బాన్సువాడలో జరిగిన ప్రతి అభివృద్ధి పనికి కేసీఆర్ రే కారణమని, ప్రతి కుటుంబానికి ఏదో ఒక రూపంలో సంక్షేమ ఫలాలు అందాయని వేముల ప్రశాంత్ రెడ్డి గుర్తు చేశారు. పోచారం ని గౌరవించి అన్ని విధాలుగా ఆదరించినప్పటికీ, చివరకు ఆయన కేసీఆర్ కు మోసం చేయడం ప్రజలు జీర్ణించుకోలేకపోతున్నారని అన్నారు.శ్రీనివాస్ రావు కూడా పదేళ్ల పాటు పోచారం తో కలిసి పనిచేసినా, కేసీఆర్‌కు జరిగిన ద్రోహాన్ని సహించలేక నిజాయితీగా బీఆర్ఎస్‌లో చేరారని పేర్కొన్నారు. కేసీఆర్‌కు ద్రోహం చేసిన వ్యక్తిని తిరిగి పార్టీలోకి తీసుకోవద్దని బాన్సువాడ కార్యకర్తలు కోరుతున్నారని, వారి అభిప్రాయాన్ని పార్టీ నాయకత్వం దృష్టికి తీసుకువస్తున్నానని స్పష్టం చేశారు.ప్రస్తుతం వివిధ సంస్థలు నిర్వహించిన సర్వేలతో పాటు అధికార పార్టీ చేయించిన సర్వేలలో కూడా బాన్సువాడలో బీఆర్ఎస్ విజయమే ఖాయమని తేలిందని వేముల ప్రశాంత్ రెడ్డి వెల్లడించారు. ఎవరు పోటీ చేసినా బాన్సువాడ ప్రజలు బీఆర్ఎస్‌కే పట్టం కట్టనున్నారని ధీమా వ్యక్తం చేశారు.ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తున్న కేటీఆర్ కు సమాధానం చెప్పలేక ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలతో కాలక్షేపం చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు, దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా కేటీఆర్, హరీష్ రావు గార్ల నాయకత్వంలో బీఆర్ఎస్ శ్రేణులు రాష్ట్రవ్యాప్తంగా పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తాయని స్పష్టం చేశారు.రాష్ట్రంలో ఎక్కడ ఏ సమస్య వచ్చినా, ఏ కార్యకర్తకు ఇబ్బంది ఎదురైనా కేటీఆర్, హరీష్ రావు ముందుండి పోరాడుతున్నారని ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఆదిలాబాద్ నుంచి ఖమ్మం, నల్గొండ నుంచి మహబూబ్‌నగర్ వరకు రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ కార్యకర్తల్లో ధైర్యం నింపుతున్నారని చెప్పారు.చివరగా, తెలంగాణ ప్రజలకు నిజమైన శ్రీరామరక్ష బీఆర్ఎస్ పార్టీయేనని, కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణకు మళ్లీ సుభిక్షమైన పాలన వస్తుందని పేర్కొంటూ, పాత--కొత్త అనే తేడా లేకుండా అందరూ ఐక్యంగా పనిచేసి బాన్సువాడ నియోజకవర్గంలో మరోసారి గులాబీ జెండా ఎగురవేయాలని వేముల ప్రశాంత్ రెడ్డి పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో మాజీ ఎమ్మెల్యేలు బాజిరెడ్డి గోవర్ధన్, హన్మంత్ షిండే,జీవన్ రెడ్డి,మాజీ ఎమ్మెల్సీ విజి గౌడ్, విఠల్ రావు, ఆగయ్య, ఎలామంచిలి శ్రీనివాస్ రావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ జుబేర్, జిల్లా రైతుబంధు మాజీ అధ్యక్షులు అంజిరెడ్డి, రత్న కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## వాజేడు లో ఎఫ్ ఎల్ ఎన్ సెకండరీ గ్రేడ్ టీచర్స్ ట్రైనింగ్.




వాజేడు, (లోకల్ గైడ్ ) :- ములుగు జిల్లా వాజేడు మండల కేంద్రం లో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వాజేడు నాగారం లో మూడు రోజుల ఇంటిగ్రేటెడ్ ఇన్ సర్వీస్ టీచర్ ట్రైనింగ్ శిక్షణా కార్యక్రమశీ ఏర్పాటు చేయటం జరిగింది.ఈ కార్యక్రమమును ఉద్దేశించి మండల విద్య శాఖ ఆధికారి తేజావత్ వెంకటేశ్వర రావు మాట్లాడుతు గణితం మరియు భాషా సామర్థ్యాల యందు 1 నుంచి 5 వ తరగతి విద్యార్థులు వెనకబడి ఉన్నారని, దానిని అధిగమించటానికి ఈ సంవత్సరం కొత్తగా రెమిడేషన్ క్లాస్సేస్ ప్రతీ రోజు 3నుంచి 4 గంటల వరకు 60 నిమిషాలు బోధించాలి. వారం లో రెండు రోజులు తెలుగు, రెండు రోజులు ఇంగ్లీష్ , రెండు రోజులు గణితం బోధించాలి, అలాగే ప్రతీ రోజు 30 నిమిషాలు లైబ్రరీ బుక్స్ చదివించాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో కోర్సు డైరెక్టర్,మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ తేజవత్ వెంకటేశ్వర్లు, కాంప్లెక్స్ హెచ్ ఎం సోయం ఆనందరావు,ప్యానెల్ టీమ్ మెంబెర్స్ బి.జయేందర్ రావు ,మండల రిసోర్స్ పర్సన్స్ లు పి. జానక రావు, పూనెం రమేష్ కరుటూరి సతీష్ కుమార్, దాసుల నాగార్జున లు పాల్గొనటం జరిగింది.

## ప్రజలను నట్టేటా ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వం - రాబోయేది బిఆర్ఎస్ ప్రభుత్వమే బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్

బిఆర్ఎస్ మండల అధ్యక్షులు సుందరి అనిల్



లోకల్ గైడ్, వికారాబాద్ జిల్లా ప్రతినిధి :వికారాబాద్ నియోజకవర్గం,కోట్పల్లి మండలం, బీరోల్ మరియు జిన్నారం గ్రామాలలో పర్యటించిన వికారాబాద్ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ఎస్ఐఆర్ కార్యక్రమ వివరాలు ఆయన అడిగి తెలుసుకున్నారు. తదనంతరం పార్టీ నాయకులతో కలిసి సమావేశం ఏర్పాటు చేసుకొని ఈ కింది విధంగా స్పందించారు. రాబోయేది కెసిఆర్ ప్రభుత్వమే. కాంగ్రెస్ ప్రభుత్వము వచ్చిన తరువాత ఏమి కోల్పోయారో ప్రజలకు అర్థమైంది. గ్రామాలలో మంచినీళ్లు మరియు కరెంటు చక్కగా ఇవ్వలేకపోతున్న కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులను పూర్తిగా విస్మరించిన ప్రభుత్వం. వస్తుందని వాతావరణ శాస్త్రవేత్తలు ముందే హెచ్చరించినప్పటికీ ముందస్తు జాగ్రత్తలు తీసుకోని కాంగ్రెస్ ప్రభుత్వం. రైతులను నట్టేట ముంచిన కాంగ్రెస్ ప్రభుత్వంచాలాసార్లు రైతుబంధు ఎగ్గొట్టి, మొన్న కొద్ది మందికి వేసి,చేతులు దులుపుకున్న ప్రభుత్వం. ప్రజలందరూ అన్నీ గమనిస్తున్నారు. తొందరలో భారత రాష్ట్ర సమితి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభం అవుతుంది. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఎ చైర్మన్ రామచంద్ర రెడ్డి గారు బిఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు సుందరి అనిల్ గారు సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షులు వెంకటేశ్ యాదవ్ గారు. జిన్నారం సర్పంచ్ హుస్సేన్ బీరోల్ సర్పంచ్ మోముల సుధాకర్ గారు ఎంకేపల్లి సర్పంచ్ రవి గారు.కరీంపూర్ సర్పంచ్ సదత్ గారు ఉపసర్పంచ్లు అనిల్ గారు మహబూబ్ గారు మైసయ్య గారు నర్సింలు సురేష్ నాయక్ మాజీ సర్పంచ్ మల్ల రెడ్డి నాయకులు నర్సింలు అరుణ్ జయ్ కుమార్. ఆనందం యాకుబ్ ప్రభాకర్ దశరత్.గౌరి శంకర్.ప్రభాకర్ రెడ్డి సర్దార్. మైపాల్ రెడ్డి. శ్రీనివాస్ మొగులయ్య. దేవదాస్. ఖాజా లక్ష్మణ్.గోవర్ధన్ రెడ్డి. బిచ్చయ్య. అబ్బు పైజోదిన్. బంధయ్య. పూర్ణొతం మరియు కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

## గిరిజన విద్యార్థులకు విద్యా సామగ్రి పంపిణీ



భద్రాద్రి జిల్లా, చర్ల : లోకల్ గైడ్ :బోదనెల్లి, కొర్కటంపాడు, ఎర్రబోరు, రామచంద్రాపురం గిరిజన గ్రామాల విద్యార్థులకు శ్రీ ద్వాదశ జ్యోతిర్లింగ మహాక్షేత్రం చిన్న అరుణాచలం వ్యవస్థాపకులు శివ నాగస్వామి సారథ్యంలో, హైదరాబాదు దాతృత ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగులు, నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శివ నాగస్వామి మాట్లాడుతూ సనాతన హిందూ ధర్మాన్ని ప్రతి ఒక్కరూ పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదువుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, తద్వారా తమ గ్రామానికి, తల్లిదండ్రులకు, విద్యాబుద్ధులు నేర్పించిన ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు. మనం ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా మన ఆచార వ్యవహారాలు, సంస్కృతి, సంప్రదాయాలను మరువకూడదని విద్యార్థులకు సందేశమిచ్చారు. విద్యతో పాటు విలువలను కూడా అలవరచుకోవడం ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, శ్రావణ్, రాజేష్ కుమార్, రాకేష్, బన్నీ, తరుణ్, శ్రీకాంత్, శ్రీశర్మ, శ్రీహరి, ఫణీంద్ర, బంటి, బందా మధు, వేములపల్లి ప్రవీణ్ కుమార్, పాసిగంటి శ్రీదేవి, మైనేని పద్మజా, పెందుర్తి ఆంజనేయులు, సిద్ధాంతి శ్రీనివాస్, కుర్నపల్లి సర్పంచ్ శ్యామల తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు.

## నల్లగొండ నగరపాలక సంస్థ కమిషనర్‌గా బి. వంశీకృష్ణ బాధ్యతలు స్వీకరణ.!



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్.జూన్ 30న పదవీ విరమణ పొందిన బి. శరత్ చంద్ర స్థానంలో బి వంశీకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు..ప్రభుత్వం బదిలీ ఉత్తర్వుల మేరకు సోమవారం నల్లగొండ కార్పొరేషన్ కమిషనర్‌గా పదవీ బాధ్యతలు స్వీకరణ నిర్వహించారు.ప్రభుత్వ ఆదేశాలు, ఉన్నతాధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా పనిచేస్తానన్న కమిషనర్. వెల్లడించారు.నగరపాలిక మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాస్ రెడ్డి, కార్పొరేటర్లు, మున్సిపల్ సిబ్బంది సహకారంతో నగర అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## గోదావరి పుష్కరాలకు పకడ్బందీ ఏర్పాట్లు....

మంచిర్యాల డీసీపీ భాస్కర్.



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్)రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల సబ్ డివిజన్‌లోని లక్షెట్టిపేట,దండేపల్లి పోలీస్ స్టేషన్‌ల పరిధిలో ఉన్న గూడెం దేవాలయం ఘాట్‌ను మంచిర్యాల డీసీపీ ఎ భాస్కర్,మంచిర్యాల ఏసీపీ ఆర్ ప్రకాష్,సిఐ రమణమూర్తి,సంబంధిత శాఖల అధికారులతో కలిసి సోమవారం ప్రత్యక్షంగా సందర్శించారు.గోదావరి తీర ప్రాంతాల్లో పుష్కరాల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లను పరిశీలించి,సమగ్ర కార్యాచరణ ప్రణాళికను రూపొందించాలని అధికారులకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతు వచ్చే ఏడాది నిర్వహించనున్న గోదావరి పుష్కరాలను విజయవంతంగా నిర్వహించేందుకు తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికే విస్తృత స్థాయిలో ఏర్పాట్లు ప్రారంభించిందని తెలిపారు.మంచిర్యాల జిల్లాలో టైర్1కింద మంచిర్యాల టౌన్ ఘాట్,గూడెం దేవాలయం ఘాట్,చెన్నూరు ఉత్తరవాహిని గోదావరి ఘాట్‌లను ప్రధాన ఘాట్‌లుగా గుర్తించామని,లక్ష్మి పేట ఘాట్‌ను టైర్ 2 కింద,జిల్లాలోని మరో పది ఘాట్‌లను టైర్ 3 కింద గుర్తించినట్లు పేర్కొన్నారు.ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ముందస్తు ఏర్పాట్లపై ప్రత్యేక దృష్టి సారించిందన్నారు.రాష్ట్ర డీజీపీ ఘాట్‌లను స్వయంగా పరిశీలించి,భక్తుల భద్రతకు అవసరమైన వాచ్ టవర్ల ఏర్పాటు,వాటి పరిమాణం,నిర్మాణం,ఘాట్‌ల అభివృద్ధి తదితర అంశాలపై సంబంధిత శాఖలకు అవసరమైన సూచనలు చేసినట్లు తెలిపారు.పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు వచ్చే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని పోలీస్ శాఖ సమగ్ర భద్రతా ప్రణాళికను సిద్ధం చేస్తోందన్నారు.ఘాట్‌ల వద్ద కమాండ్ అండ్ కంట్రోల్ వ్యవస్థ,సీసీ టీవీ కెమెరాలు,వీడియో అనలిటిక్స్ సాంకేతికతను వినియోగించి భక్తుల రద్దీని నిరంతరం పర్యవేక్షిస్తామని పేర్కొన్నారు.ఏ మార్గం ద్వారా ఎంతమంది భక్తులు వస్తున్నారు,ఘాట్ సామర్థ్యం ఎంత ఉంది,రద్దీ పెరిగితే ఎక్కడి నుంచి ట్రాఫిక్‌ను మళ్లించాలి వంటి అంశాలపై ముందస్తు ప్రణాళికలు రూపొందిస్తున్నామని వివరించారు.పరిశీలనలో గుర్తించిన అవసరాలకు అనుగుణంగా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించి,పుష్కరాల సందర్భంగా భక్తులకు సురక్షితమైన,సౌకర్యవంతమైన వాతావరణం కల్పించేందుకు అన్ని శాఖల సమన్వయంతో చర్యలు చేపడుతున్నామని డీసీపీ తెలిపారు.ఈ పర్యటనలో మండల రెవెన్యూ అధికారి, తహసీల్దార్,ఇరిగేషన్ శాఖ ఏఈ,ఎస్ఐ సురేష్,రాజవర్ధన్, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నారాయణపేటలో వైభవంగా జగన్నాథ రథయాత్ర అశేషంగా పాల్గొన్న భక్తులు



**నారాయణపేట జూలై 20 (లోకల్ గైడ్): నారాయణపేట జిల్లా కేంద్రంలో సోమవారం శ్రీ జగన్నాథ రథయాత్ర అత్యంత వైభవంగా నిర్వహించారు. హరే రామ హరే కృష్ణ ఆలయ వ్యవస్థాపకులు అద్ బుద్ నర్సింహ స్వామీజీ ఆధ్వర్యంలో రథయాత్ర నిర్వహించారు. నిర్వహిస్తున్నారు.రథయాత్ర సరాఫ్ బజార్ లోని బాలాజీ మందిరం నుంచి ప్రారంభం అయి సెంటర్ చౌక్,మెయిన్ రోడ్,వీర సావర్కర్చౌరస్తా,సత్యనారాయణస్వామి చౌరస్తా గుండా ఎస్ ఆర్ గార్డెన్ వరకు సాగింది.గార్డెన్ లో జగన్నాథ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ రథ యాత్ర దారి పొడుగునా మహిళలు రకరకాల రంగవల్లులు తీర్చిదిద్దారు.రథయాత్రలో పాల్గొన్న భక్తులు జగన్నాథ నామస్మరణ,హరే రామ హరే కృష్ణ నామస్మరణతో భక్తి భజనలు చేస్తూ,పాట లుపాడుతూ,నృత్యాలు చేస్తూ రథయాత్ర నిర్వహించారు.ఈ వేడుకల్లో వి ఎచ్ పి,వివిధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.బిజెపి రాష్ట్ర సీనియర్ నాయకులు రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.**

## పత్రికా విలేకరులపై దాడి దారుణం

### బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డి



నారాయణపేట జూలై 20:నారాయణపేట జిల్లా కృష్ణ మండలంలో ఇసుక అక్రమ రవాణా జరుగుతున్న విషయం తెలుసుకొని ఫోటోలు తీసుకునేందుకు అక్కడికి వెళ్లిన విలేఖరి,ఫోటో గ్రాఫర్ పై ఇసుక మాఫియా దాడికి పాల్పడడం అత్యంత బాధాకరమని దారుణమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే ఎస్.రాజేందర్ రెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛ అత్యంత విలువైన హక్కు అని తెలిపారు. సమాజానికి నిజమైన సమాచారాన్ని అందించేం దుకు విధులు నిర్వహిస్తు న్న పత్రికా విలేకరులపై జరిగిన దాడి అత్యంత బాధాకరమన్నారు. విధి నిర్వహణలో ఉన్న జర్నలి స్టులపై భౌతిక దాడులు, బెదిరింపులు చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమన్నారు. ఈ ఘట నపై సంబంధిత అధికారు లు వెంటనే స్పందించి, దాడికి పాల్పడిన వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జర్నలిస్టు లకు తగిన భద్రత కల్పించా లని ప్రభుత్వాన్ని, పోలీసు శాఖను కోరారు.పత్రికా స్వేచ్ఛను పరిరక్షించ డం ప్రతి ఒక్కరి బాధ్యత అని జర్నలిస్టులపై దాడుల ను ఏ పరిస్థితుల్లోనూ సహించబోమని, బాధ్యుల పై నిష్పాక్షిక విచారణ జరిపి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## మ్యాచ్ పాయింట్‌లో ఘనంగా ముగిసిన యోనెక్స్--సన్‌రైజ్ 12వ తెలంగాణ రాష్ట్ర అండర్-15 బ్యాడ్మింటన్ ఛాంపియన్‌షిప్--2026



కుత్బుల్లాపూర్ జులై 20 (లోకల్ గైడ్ ప్రతినిధి)రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ సంఘం ఆధ్వర్యంలో, తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం (బ్యాట్) అనుమతితో నిర్వహించిన యోనెక్స్--సన్‌రైజ్ 12వ తెలంగాణ రాష్ట్ర సబ్‌జూనియర్(అండర్-15)బ్యాడ్మింటన్ఛాంపియన్‌షిప్--2026 ఆదివారం మణికొండలోని మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ స్టేడియంలో ఘనంగా ముగిసింది.మూడు రోజులపాటు ఉత్కంఠభరితంగా సాగిన ఈ రాష్ట్రస్థాయి పోటీల్లో తెలంగాణలోని వివిధ జిల్లాల నుంచి పాల్గొన్న యువ షట్లర్లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రేక్షకులను అలరించారు. బాలుర సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో అద్భుత ఆటతీరుతో చిన్మయ్ వాంకెడే విజేతగా నిలిచి డబుల్ క్రౌన్‌ను సొంతం చేసుకోగా, బాలికల సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో షాన్వి రెడ్డి నిమ్మ రెండు స్వర్ణ పతకాలు సాధించి తన ఆధిపత్యాన్ని చాటుకుంది.టోర్నమెంట్ రెండో రోజు భారత ప్రముఖ బ్యాడ్మింటన్ కోచ్ పుల్లెల గోపీచంద్ స్టేడియాన్ని సందర్శించి పోటీలను వీక్షించారు. యువ క్రీడాకారుల ఆటతీరును అభినందిస్తూ, మరింత కృషి చేసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని వారికి ప్రోత్సాహం అందించారు. ఆయన రాకతో క్రీడాకారులు, కోచ్‌లు, తల్లిదండ్రుల్లో మరింత ఉత్సాహం నెలకొంది.ముగింపు కార్యక్రమంలో విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమానికి పి.యు. భాస్కర్ బాబు, పి. రమేష్ రెడ్డి, తెలంగాణ బ్యాడ్మింటన్ సంఘం సలహాదారు కె. లక్ష్మణ్, బ్యాట్ కోశాధికారి కె. వంశీధర్, సంయుక్త కార్యదర్శి (ఈవెంట్స్ అండ్ ప్లేయర్స్) యూవీఎన్ బాబు, ప్రముఖ కోచ్ జేబీఎస్ విద్యాధర్, మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకులు, ఛైర్మన్ ముప్పాల వేణు, రంగారెడ్డి జిల్లా బ్యాడ్మింటన్ సంఘం కార్యదర్శి కారెడ్ల శ్రీనివాసరావు ముఖ్య అతిథులుగా హాజరై విజేతలను అభినందించారు.ఈ సందర్భంగా అతిథులు మాట్లాడుతూ యువ క్రీడాకారులు ఇలాంటి రాష్ట్రస్థాయి పోటీల్లో నిరంతరం పాల్గొనడం ద్వారా ఆత్మవిశ్వాసం, పోటీతత్వం పెంపొందించుకుని జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తెలంగాణకు పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వ్యవస్థాపకులు, ఛైర్మన్ ముప్పాల వేణు మాట్లాడుతూ, చిన్న వయస్సు నుంచే ఇలాంటి రాష్ట్ర, జాతీయ స్థాయి టోర్నమెంట్లలో పాల్గొనడం వల్ల పిల్లల్లో ఆటపై నైపుణ్యం, మానసిక ధైర్యం, పోటీతత్వం మరింత పెరుగుతాయని అన్నారు. ఇలాంటి పోటీలు భవిష్యత్ ఛాంపియన్లను తీర్చిదిద్దడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా మ్యాచ్ పాయింట్ బ్యాడ్మింటన్ అకాడమీ వేదికగా మరిన్ని రాష్ట్ర, జాతీయ స్థాయి ప్రతిష్టాత్మక టోర్నమెంట్లను నిర్వహించి యువ క్రీడాకారులకు అత్యుత్తమ అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.అనంతరం టోర్నమెంట్ విజయవంతానికి సహకరించిన క్రీడాకారులు, తల్లిదండ్రులు, కోచ్‌లు, సాంకేతిక అధికారులు, స్పాన్సర్లు, వాలంటీర్లు మరియు నిర్వాహకులకు నిర్వాహకులు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.

## పీవీ నరసింహారావు ఎక్స్ లెన్సీ అవార్డు అందుకున్న ప్రముఖ సంఘ సేవకులు బజారు బిక్షపతి



ఇబ్రహీంపట్నం జూలై20 ( లోకల్ గైడ్) భారతరత్న ఇండియా పూర్వ ప్రధాని డాక్టర్ పివి నరసింహారావు 105వ జయంతి సందర్భంగా నగరంలోని తెలంగాణ సరస్వత పరిషత్ హాల్ లొ కళా నిలయం సాంస్కృతిక సంఘ సేవ సంస్థ అవార్డుల ప్రధానోత్సవం లో ఇబ్రహీంపట్నం మండల పరిధిలోని ఎలిమినేడు గ్రామానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు బజారు బిక్షపతి, పోచారం గ్రామానికి చెందిన బండి శ్రీరాములు ఆదివారం సాయంత్రం రోజున కళానిలయం సేవా సంస్థ ఆధ్వర్యంలో అవార్డును పలువురు ప్రముఖుల అందజేయడం జరిగింది ఈ సందర్భంగా అవార్డు గ్రహీతలు మాట్లాడుతూ అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉంది అదేవిధంగా మన ముందు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ పేద విద్యార్థులకు చేయూతనిస్తూ వారికి పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ అందజేయడంతో పాటు పేద విద్యార్థులకు తమ వంతు ఎల్లవేళలా సహాయక సహకారాలు ఉంటాయన్నారు తమను అవార్డుకు ఎంపిక చేసిన కళానిలయం సేవా సంస్థ ఫౌండర్ సురేందర్ కి కృతజ్ఞతలు తెలిపారు

## వరుణుడి కరుణ కోసం ప్రత్యేక పూజలు..

### 23న వరద పాశకం కార్యక్రమం

### ప్రజలంతా పెద్ద సంఖ్యలో పాల్గొనాలి: మున్సిపల్ ఛైర్మన్ పత్య నాయక్



లోకల్ గైడ్ఆమనగల్లు, జూలై 20 వర్షాభావ పరిస్థితులతో రైతులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న నేపథ్యంలో వరుణదేవుడి కరుణ కోసం ఆమనగల్లు పట్టణంలో సంప్రదాయ వరద పాశకం కార్యక్రమాన్ని నిర్వహించాలని నిర్ణయించారు. ఈ మేరకు ఆమనగల్లు కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో సోమవారం మున్సిపల్ ఛైర్మన్ పత్య నాయక్ ఆధ్వర్యంలో గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఛైర్మన్ పత్య నాయక్ మాట్లాడుతూ, సకాలంలో వర్షాలు కురవక రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని అన్నారు. గ్రామ పెద్దల అభిప్రాయాలను సేకరించి, వారి ఏకాభిప్రాయంతో ఈ నెల 23వ తేదీ (గురువారం) ఆమనగల్లు పట్టణంలోని దేవాలయాలను సుందరీకరించి, సంప్రదాయబద్ధంగా నిర్వహించే వరద పాశకం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలని నిర్ణయించినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రజలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. వర్షాలు సమృద్ధిగా కురిసి రైతాంగం, ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించనున్నట్లు తెలిపారు.సమావేశంలో కౌన్సిలర్లు మొక్కల వెంకటయ్య, నాగిళ్ల జగన్, మల్యా నాయక్, కో-ఆప్షన్ సభ్యుడు చుక్క అల్లాజీ గౌడ్, గ్రామ పెద్దలు గుర్రం కేశవులు, వసుప్పుల జంగయ్య, వసుప్పుల మానయ్య, గంగిశెట్టి మల్లయ్య, కాలే మల్లయ్య, దూసకంటి యాదయ్య, పులికంటి మైసయ్య, రాగ్యా, చంద్రయ్య, జంతుక శంకర్, రేవల్లి రాజు, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## దళిత--గిరిజన గ్రామాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

### ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను వెంటనే విడుదల చేయాలి

### వ్యకాస నాయకులు కొండబోయిన నాగేశ్వరరావు



ఖమ్మం జిల్లా, కారేపల్లి (సింగరేణి ) : లోకల్ గైడ్, జులై 20 : తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో సింగరేణి మండలం లోని దళిత, గిరిజన ఆవాస ప్రాంతాల సమస్యలపై నిర్వహించిన సర్వేలో పలు కీలక సమస్యలు వెలుగులోకి వచ్చాయని సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొండబోయిన నాగేశ్వరరావు తెలిపారు.గ్రామాల్లో తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, విద్యుత్, గృహాలు, విద్య, వైద్యం వంటి మౌలిక సదుపాయాల కొరత తీవ్రంగా ఉందని, భూమిలేని వ్యవసాయ కార్మికులు ఉపాధి హామీ చట్టం సవరణతో, జీవనోపాధి కోల్పోయి ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందన్నారు.దళిత, గిరిజన ఆవాస ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం ప్రకారం కేటాయించిన నిధులను ఎలాంటి ఆలస్యం లేకుండా విడుదల చేసి, ఆ నిధులను దళిత, గిరిజన ప్రాంతాల అభివృద్ధికే వినియోగించాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణలో ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ప్రత్యేక అభివృద్ధి నిధుల చట్టం అమలులో ఉందని, దాని లక్ష్యం ఈ వర్గాల సామాజిక, ఆర్థిక అభివృద్ధిని వేగవంతం చేయడం కోసం జిల్లా లో ఐటీడీఏ ను ఏర్పాటు చేయాలి అన్నారు. అంతోదయ అన్నపూర్ణ కార్డు లబ్ధిదారులుగా పేద దళిత గిరిజనులు అత్యధిక మంది ఉన్నారని 35 కిలోల బియ్యం అందించే ఈ కార్డులు రద్దు చేయడం వల్ల వర్గాలకు తీవ్ర నష్టం జరుగుతుందని కేంద్రం అంతోదయ కార్డుల రద్దు ప్రయత్నం విరమించుకోవాలన్నారు.రాష్ట్ర ప్రభుత్వం లబ్ధిదారులకు మొదటి విడత లో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు పూర్తి చేసిన లబ్ధిదారులకు చివరి బిల్లులు నేటికీ విడుదల కాలేదా కేంద్రం ఇవ్వవలసిన ఎన్‌ఆర్‌ఈజీ ఎస్ కింద ఇచ్చే రూ 60 వేలు వెంటనే విడుదల విడుదల చేయాలని దళిత గిరిజనులకు 6 లక్షల రూపాయల బిల్లులు చెల్లిస్తామన్న హామీని అమలు చేయాలని రెండో విడతలో అర్హులైన వారందరికీ రాజకీయ పక్షపాతా లేకుండా ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారువిద్య వైద్యం ఇల్లు ఇళ్ల స్థలాలు పోడుహక్కుల ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలుపైసర్వేలో గుర్తించిన సమస్యలను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు ఆయన డిమాండ్ చేశారు. తీసుకోవాలని, నిరుపేద దళిత, గిరిజన కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని కోరారు.

## ప్రజావాణి కార్యక్రమంలో 15 ఫిర్యాదులు స్వీకరణ జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు



జోగులాంబ గద్వాల్ ప్రతినిధి (లోకల్ గైడ్ )జోగుళాంబ గద్వాల్ జిల్లా ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి బాధితులకు సత్వర న్యాయం చేయడానికి ప్రతి సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో సర్కిల్ అధికారుల సమక్షంలో ప్రజావాణి కార్యక్రమం నిర్వహిస్తున్నామని జిల్లా ఎస్పీ శ్రీ టి. శ్రీనివాస రావు, ఐపీఎస్., తెలిపారు.ఈ రోజు నిర్వహించిన గ్రీవెన్స్ డే కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి 15 ఫిర్యాదులు స్వీకరించి, ఆయా పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్ ద్వారా మాట్లాడి బాధితుల సమస్యలను చట్టపరంగా త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ, ప్రజలకు పోలీస్ సేవలను మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు. పోలీస్ అధికారులు, సిబ్బంది పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదపూర్వకంగా ప్రవర్తించి, వారి వినతులు, ఫిర్యాదులను స్వీకరించి, అవసరమైతే క్షేత్రస్థాయిలో పరిశీలించి చట్ట ప్రకారం బాధితులకు న్యాయం జరిగేలా చూడాలని సూచించారు. తద్వారా ప్రజల్లో పోలీస్ శాఖపై భరోసా, నమ్మకం పెరుగుతుందని అన్నారు.గ్రీవెన్స్ డేలో వచ్చిన ఫిర్యాదులను ఆన్‌లైన్‌లో నమోదు చేసి, వాటి పరిష్కార స్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ ప్రజలకు మరింత సమర్థవంతమైన సేవలు అందిస్తున్నామని తెలిపారు. గ్రీవెన్స్ డే ద్వారా ప్రజలు నేరుగా తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావడం వల్ల వాటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరించే అవకాశం ఉంటుందని ఎస్పీ గారు పేర్కొన్నారు.ఈ రోజు వచ్చిన ఫిర్యాదుల్లో కంది పంట పీకి వేసిన విషయంకు సంబంధించినది - 01, జుఖుంంజూశీతీ పోగొట్టుకున్న విషయం కు సంబంధించినది -- 01, గొడవలకు సంబంధించినవి -- 01, భూ వివాదాలకు సంబంధించినవి -- 07, ప్రాబ్లమ్స్ కు సంబంధించినవి - 01,ఇతర అంశాలకు సంబంధించినవి -- 04 ఫిర్యాదులు ఉన్నాయి.

## సమస్య చెప్పగానే స్పందించిన సర్పంచ్.

### గ్రామ సర్పంచ్ చొరవతో చేతిపంపు మరమ్మతులు పూర్తి

నాలుగో వార్డులో నీటి సమస్యకు చెక్

చేతిపంపు మరమ్మతులతో వార్డు ప్రజల్లో హర్షం



లోకల్ గైడ్ తాండూర్:వికారాబాద్ జిల్లా పెద్దేముల్ గ్రామంలోని నాలుగో వార్డులో గత కొద్దిరోజులుగా చేతిపంపు చెడిపోవడంతో నీటి సమస్య ఏర్పడి స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు.ఈ సమస్యను గ్రామ సర్పంచ్ డివై చిన్న నరసింహులు దృష్టికి తీసుకెళ్లగానే ఆయన వెంటనే స్పందించి సంబంధిత పంచాయతీ సిబ్బందిని అప్రమత్తం చేశారు. సర్పంచ్ ఆదేశాల మేరకు సోమవారం చేతిపంపుకు మరమ్మతులు చేపట్టి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. దీంతో నాలుగో వార్డు ప్రజలకు నీటి సరఫరా పునరుద్ధరించబడటంతో స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.ప్రజా సమస్యపై తక్షణమే స్పందించి పరిష్కారం చూపిన గ్రామ సర్పంచ్ నర్సింహులు చొరవను స్థానికులు అభినందించారు. చేతిపంపు మరమ్మతులను త్వరితగతిన పూర్తి చేసిన పంచాయతీ సిబ్బందికి కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఇదే విధంగా గ్రామంలో నెలకొనే ప్రజా సమస్యలపై ఎప్పటికప్పుడు స్పందించి పరిష్కారం చూపాలని గ్రామస్తులు కోరారు.

# క్షేత్రస్థాయి పరిస్థితుల అధ్యయనానికే జిల్లా సమీక్షా సమావేశాలు

అన్ని శాఖలు సమన్వయంతో ముందస్తు కార్యాచరణ చేపట్టాలి

వర్షపాతం లోటుపై ప్రతి రైతుకు స్పష్టమైన సమాచారం చేరాలి

గతేడాది--ఈ ఏడాది నీటి లభ్యతపై నివేదిక విడుదల చేయాలి

నాగార్జునసాగర్, పాలేరు నుంచి ఈ ఖరీఫ్‌లో సాగునీరు లేదు

త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలి

ప్రత్యామ్నాయ త్రాగునీటి వనరులను ముందుగానే సిద్ధం చేయాలి

రతు వేదికల ద్వారా వాస్తవ పరిస్థితులను వివరించాలి

బోర్ల ఆధారంగా నీటి అధిక అవసరమున్న పంటలు వేయొద్దు

రాజీవ్ లింక్ కాలువ ద్వారా నీటి తరలింపుపై వెంటనే నివేదిక ఇవ్వాలి






ఖమ్మం, జూలై -20:లోకల్ గైడ్ :ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే పరిస్థితులను శాస్త్రీయ అంచనాలు, క్షేత్రస్థాయి వాస్తవాలు, శాఖల సమన్వయంతోనే సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ఖమ్మం కలెక్టరేట్ సమావేశ మందిరంలో డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క మల్లు, రాష్ట్ర వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, వ్యవసాయ శాఖ ముఖ్య కార్యదర్శి సురేంద్ర మోహన్, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్., భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ అంకిత్, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు లతో కలిసి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఎల్‌నినో పరిస్థితులు, వర్ష పాతం, త్రాగునీటి లభ్యత, సాగునీటి పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, పంటల ప్రణాళికలపై సంబంధిత శాఖల అధికారులతో సమగ్ర సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ భూగర్భ జలాలు వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా రాబోయే రెండు నెలల్లో మరింత తగ్గిపోతాయని, రైతులు ఎవరు వరి పంట సాగు చేయవద్దని ఆయన కోరారు.క్షేత్రస్థాయిలో ఉన్న వాస్తవ పరిస్థితులను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకే జిల్లాల్లో సమీక్షా సమావేశాలను ప్రభుత్వం నిర్వహిస్తోందన్నారు. ఎల్‌నినో పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని నీటి పారుదల, ప్రణాళిక, వ్యవసాయ, భూగర్భ జలాలు, విద్యుత్ శాఖలు పూర్తి సమన్వయంతో పనిచేస్తూ ముందస్తు కార్యాచరణను అమలు చేయాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో ఇప్పటి వరకు నమోదైన వర్షపాతం లోటు ఎంత, దాని ప్రభావం ఏమిటనే అంశాలపై ప్రతి రైతుకు స్పష్టమైన అవగాహన కల్పించాలని సూచించారు. రైతులు సరైన నిర్ణయాలు తీసుకునేలా ప్రభుత్వం వద్ద ఉన్న వాస్తవ సమాచారం క్షేత్రస్థాయిలో నిరంతరం ప్రజలకు చేరేలా చర్యలు తీసుకోవాలని అధికారులరాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో వర్షపాతం పరిస్థితులు, నీటి వనరుల లభ్యత, భూగర్భ జలాల పరిస్థితిపై రైతులకు నిరంతరం అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. నీటి లభ్యతను బట్టి మాత్రమే రైతులు పంటల ఎంపిక చేసుకునేలా క్షేత్ర స్థాయిలో విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు.ప్రస్తుతం నాగార్జునసాగర్ ప్రాజెక్టు నుంచి ఈ ఖరీఫ్‌లో సాగునీరు వచ్చే పరిస్థితి లేదని, పాలేరు ఆయకట్టుకు కూడా సాగునీరు అందుబాటులో ఉండదని రైతులకు స్పష్టంగా తెలియజేయాలని అన్నారు. వాస్తవ పరిస్థితులను దాచకుండా అధికారులు నేరుగా రైతులతో మాట్లాడాలని సూచించారు.ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో త్రాగునీటి అవసరాలకు అత్యున్నత ప్రాధాన్యం ఇవ్వాలని ఆదేశించారు. ఎక్కడైనా త్రాగునీటి వనరులు సరిపోని పరిస్థితి ఉంటే వెంటనే ప్రత్యామ్నాయ వనరులను గుర్తించి అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. రాబోయే ఒక సంవత్సరం త్రాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకొని ఇప్పటి నుంచే సమగ్ర కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు.భూగర్భ జలాల లభ్యత ఆధారంగా మాత్రమే పంటల ప్రణాళిక రూపొందించాలని, వరి వంటి నీటి అధిక అవసరమున్న పంటలను ఎట్టి పరిస్థితుల్లోనూ ప్రోత్సహించవద్దని స్పష్టం చేశారు. పెసర, మినుములు, కందులు, అలసంద, చిరుధాన్యాలు వంటి తక్కువ నీటితో సాగయ్యే పంటలను మాత్రమే రైతులు సాగు చేసేలా అవగాహన కల్పించాలని సూచించారు. ఆగస్టు, సెప్టెంబర్ నెలల్లో నీటి సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశము ఉన్నందున బోర్ల ఆధారంగా వరి సాగు చేస్తే తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు.భారత వాతావరణ శాఖ (ఐఎండీ) అంచనాలు, భూగర్భ జలాల పరిస్థితిని ఎప్పటి కప్పుడు పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో కూడా ఎల్‌నినో ప్రభావంతో వర్షపాతం గణనీయంగా తగ్గిందని, నిపుణుల అభిప్రాయం ప్రకారం ఇటువంటి తీవ్రమైన కరువు పరిస్థితులు దాదాపు 150 సంవత్సరాలకు ఒకసారి సంభవించే అవకాశం ఉన్నందున ప్రతి మండల స్థాయి అధికారి అత్యంత అప్రమత్తంగా పనిచేయాలని సూచించార.రైతు వేదికలను పూర్తిస్థాయిలో వినియోగించి ప్రతి గ్రామంలో రైతులతో సమావేశాలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. అధికారులు మౌనంగా ఉండకుండా వాస్తవ పరిస్థితులను రైతులకు స్పష్టంగా తెలియ జేయాలని, సమాచార ప్రసారంలో సమర్థవంతమైన విధానాన్ని అవలంబించాలని సూచించారు. నీటి లభ్యత లేని పరిస్థితుల్లో వరి సాగు చేస్తే పంటలు ఎండిపోయే ప్రమాదం ఉందని, అటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం ఏమీ చేయలేదనే పరిస్థితి రాకుండా ముందుగానే స్పష్టమైన అవగాహన కల్పించాలని అన్నారు. నీటి లభ్యత లేని పరిస్థితుల్లో వరి సాగు చేస్తే అది పూర్తిగా రైతుల సొంత బాధ్యతేనని స్పష్టమైన సందేశం క్షేత్రస్థాయిలో చేరాలని పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో సాధ్యమైనన్ని ప్రాంతాల్లో గోదావరి బ్యాక్‌వాటర్‌ను ఎత్తిపోసి చెరువులను నింపేందుకు అవసరమైన మోటార్లు, విద్యుత్ సదుపాయాలు ఏర్పాటు చేసి ఇంజినీర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు.ప్రస్తుతం గోదావరి నీటిని వినియోగించి చెరువులను నింపగలిగితే వచ్చే వేసవి వరకు త్రాగునీటి అవసరాలను తీర్చే అవకాశం ఉంటుందని తెలిపారు. ఖరీఫ్‌లో సాగునీటికి నీరు అందుబాటులో లేని పరిస్థితుల్లో రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి జలాలను ఖమ్మం జిల్లా అవసరాలకు ఎలా వినియోగించాలనే అంశంపై సమగ్ర ప్రణాళిక రూపొందించాలని సూచించారు.ప్రస్తుతం వైరా, లంకా సాగర్ జలాశయాలను త్రాగునీటి అవసరాల కోసమే నింపుతున్నా మని, పాలేరు జలాశయంలో కూడా సెప్టెంబర్-2026 వరకు మాత్రమే తాగునీటి నిల్వలు ఉండే అవకాశం ఉందని తెలిపారు. రాజీవ్ లింక్ కాలువ ద్వారా గోదావరి నీటిని పాలేరు జలాశయానికి తరలించే అవకాశాలపై సమగ్ర నివేదిక సిద్ధం చేసి సమర్పించాలని అధికారులను ఆదేశించా.ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూ రాబోయే మూడు నెలల పరిస్థితులకే పరిమితం కాకుండా కనీసం ఒక సంవత్సరం కాలాన్ని దృష్టిలో ఉంచుకొని కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని అధికారులకు సూచించారు.ప్రతి మండలంలో జిల్లా కలెక్టర్లు ప్రత్యేక కమిటీలను ఏర్పాటు చేసి మండలానికి సంబంధించిన ధృవీకరించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు రైతులకు అందించాలని తెలిపారు. మండల స్థాయిలో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లు, జిల్లా స్థాయిలో సమగ్ర కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేసి వర్షపాతం, త్రాగునీటి పరిస్థితి, భూగర్భ జలాలు, విద్యుత్ సరఫరా, పంటల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు.జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ జూలై 31వ తేదీ వరకు జిల్లాలో పప్పు ధాన్యాలు, అలసంద, కందులు, పెసర వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు జరిగేలా గ్రామాల వారీగా కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.. అన్ని ప్రాంతాల్లో వరి సాగును నిరుత్సాహ పరుస్తూ కూరగాయల సాగును కూడా ప్రోత్సహిస్తున్నామని, అవసరమైన విత్తనాలను ఇప్పటికే సిద్ధంగా ఉంచామని చెప్పారు. క్షేత్రస్థాయిలో పూర్తి సమాచారం అధికారులకు అందుబాటులో ఉండాలని, ప్రస్తుతం జరుగుతున్న అన్ని ఎత్తిపోతల ద్వారా నీటి సరఫరా త్రాగునీటి అవసరాల కోసమేనని, సాగునీటి కోసం కాదనే విషయాన్ని రైతులకు స్పష్టంగా తెలియ జేయాలని సూచించారు. ఆగస్టు 1వ తేదీ నుండి ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి సారించాలని పేర్కొన్నారు. ఈ ఏడాది అదనంగా 8 వేల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు రైతులు ముందుకు వచ్చారని, మరో 5 వేల ఎకరాల్లో ఉద్యానవన పంటల విస్తరణ లక్ష్యంగా నిర్ణయించామని తెలిపారు.కృష్ణా, గోదావరి ప్రాజెక్టుల్లో నీటి నిల్వలు లేకపోవడం, భూగర్భ జలాలు కూడా వేగంగా తగ్గిపోతున్న పరిస్థితిని క్షేత్రస్థాయిలో రైతులకు పూర్తిగా వివరించి, అందుబాటులో ఉన్న నీటి వనరులకు అనుగుణంగా పంటల ప్రణాళిక అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు.అనంతరం డిప్యూటీ సీఎం, మంత్రివర్యులు, జిల్లా ప్రత్యేక అధికారి, జిల్లా కలెక్టర్ తెలంగాణ జలసిరి, ఎల్ నినో సూపర్ స్థితిలో తీసుకునే చర్యలకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు.ఈ సమావేశంలో పోలీస్ కమిషనర్ సునీల్ దత్, ఉద్యాన శాఖ డైరెక్టర్ యాస్మిన్ బాషా, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ, పి.శ్రీనివాస రెడ్డి, సుడా చైర్‌పర్సన్ దుర్గా ప్రసాద్ , రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, డీఎఫ్‌వో, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఖాదర్ బాబా, ఉమ్మడి ఖమ్మం జిల్లాల వ్యవసాయ, ఉద్యాన, నీటిపారుదల, భూగర్భ జలాలు, విద్యుత్, గ్రామీణ నీటి సరఫరా, పంచాయతీరాజ్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## నీట్ పేపర్ లీకేజ్ బాధ్యత వహిస్తూ కేంద్రం విద్యాశాఖ మంత్రి ధర్మేందర్ ప్రధాన్ రాజీనామా చేయాలి. సిపిఎం డిమాండ్

## మహాత్మా గాంధీ విగ్రహం ముందు సిపిఐఎం నిరసన.



నిర్మల్ : లోకల్ గైడ్ : సోను వాంగ్ చుక్ నిరాహార దీక్షను భగ్నం చేసిన దానిని నిరసిస్తూ నీట్ ఎగ్జాం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రానికి నిర్వహించాలని నీట్ ఎగ్జామ్ పేపర్ లీక్కు బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ నిర్మల్ పట్టణంలోని గాంధీ పార్క్ లో మహాత్మా గాంధీ విగ్రహం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్ ఆధ్వర్యంలో నిరసన తెలపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ ఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దుర్గం నూతన్ కుమార్, బొమ్మెన సురేష్ , వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు డాకూర్ తిరుపతి ,వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు నాగుల నరస గౌడ్ ,ఎండి రియాసత్ ,బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ నాయకులు రాకేష్, శంకర్ లింగం, రాజేష్, తదితరులు పాల్గొన్నారు .కేంద్ర నరేంద్ర మోడీ సర్కార్ విద్యార్థుల జీవత జీవితాలతో చెలగాటమాడుతుంది . విద్యార్థుల ఉసురు పోసుకుంటుంది. దేశంలో అనేక మంది విద్యార్థులు నీట్ ఎగ్జాం లీక్ కావడంతో ఆత్మహత్యలు చేసుకున్నారు .దీనిని నిరసిస్తూ కేంద్ర జాతీయ విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని కోరుతూ శాస్త్రవేత్త నోబెల్ అవార్డు గ్రహీత సోను వాంగ్ చుక్ 20 రోజుల నిరాహార చేశారు. కేంద్ర సర్కార్ దీక్షను భగ్నం చేసింది. సమస్యను పరిష్కరించకుండా సమస్యను సృష్టిస్తున్న సమస్యకు బాధ్యత వహించాల్సిన విద్యా శాఖ మంత్రిని తొలగించకుండా పోరాడే హక్కును కాల రాసింది. బిజెపి సర్కార్ అనుసరించే ప్రజా వ్యతిరేక చర్యలను వ్యతిరేకిస్తూ ఈరోజు దేశవ్యాప్తంగా భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు నిరసన కార్యక్రమాలు నిర్వహించింది. అందులో భాగంగా నిర్మల్ లో మహాత్మా గాంధీ విగ్రహం ముందు నిరసన తెలుపడం జరిగింది. వెంటనే కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను రాజీనామా చేయించాలని నీట్ ఎగ్జాం ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రం నిర్వహించే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల జీవితాలతో ఆటలాడుకోవడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఈ నెల 31 వరకు వర్షాలు కురవని పక్షంలో రైతులు ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాలి.

రంగారెడ్డి జిల్లా బ్యూరో (లోకల్ గైడ్ ): ఈ నెల 31వ తేదీ వరకు వర్షాలు కురవని పక్షంలో రంగారెడ్డి జిల్లాలోని రైతులు నష్టాలను తగ్గించుకొని అందుబాటులో ఉన్న తేమను సమర్థవంతంగా వినియోగించుకునేందుకు ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని రంగారెడ్డి జిల్లా వ్యవసాయ అధికారిణి ఎం. జ్యోతి తెలిపారు. వరి: మిగిలిన వరి సాగు విస్తీర్ణంలో టమాటా, పచ్చిమిర్చి, చిక్కుడు, కాకర, బీర, వంకాయ, ఆకుకూరలు వంటి కూరగాయల సాగు, అలాగే ఆయిల్ పామ్, పండ్ల తోటలు, పూల సాగు చేపట్టవచ్చునన్నారు. అదనంగా మొక్కజొన్న ం కంది లేదా కంది ం జొన్న (1:4) అంతర పంట విధానాన్ని అనుసరించాలని సూచించారు. అదే విధంగా జొన్న మిగులు విస్తీర్ణంలో ఉలవలు సాగు చేయాలన్నారు. అవసరమైన విత్తనాలు రైతుల వద్దే అందుబాటులో ఉన్నాయన్నారు. మొక్కజొన్న మిగులు విస్తీర్ణంలో ఆముదం , చిరుధాన్యాలు, కూరగాయల సాగు చేపట్టాలని సూచించారు. విత్తనాలు గుర్తింపు పొందిన విత్తన విక్రేతల వద్ద అందుబాటులో ఉన్నాయన్నారు. పత్తి: పత్తి సాగు సాధ్యం కాని ప్రాంతాల్లో అలసంద ,మేత జొన్న స్వల్పకాలిక కంది రకాలను సాగు చేయాలి.అలసంద, కంది విత్తనాలు విత్తన విక్రేతల వద్ద అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మేత జొన్న విత్తనాలను పశుసంవర్ధక శాఖ 75% రాయితీపై పంపిణీ చేస్తుందన్నారు. రైతులు స్వంత విత్తనాలను కూడా వినియోగించుకోవచ్చునని సూచించారు. కంది: స్వల్పకాలిక కంది రకాల సాగును ప్రోత్సహిస్తున్నారు. విత్తనాలు విత్తన డీలర్ల వద్ద అందుబాటులో ఉన్నాయి. ఇతర వివరములకు వారి యొక్క మండల వ్యవసాయ విస్తరణ అధికారిని లేదా మండల వ్యవసాయ అధికారిని సంప్రదించాలన్నారు.

# కల్లూరు స్థానిక విజ్ఞాన్ స్కూల్ నందు స్ఫూర్తి ఫౌండేషన్ తల్లి దండ్రులు సన్మానం




ఖమ్మం జిల్లా ప్రతినిధి లోకల్ గైడ్ జూలై 20 కల్లూరు స్థానిక విజ్ఞాన్ స్కూల్ నందు స్ఫూర్తి ఫౌండేషన్ తల్లి దండ్రులు సన్మానం ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో అతిథులు మున్సిపాలిటీ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్, చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, స్థానిక అంబేద్కర్ నగర్ జిల్లా అధికారులు జినుగు మరియన్న జిల్లా హార్టికల్చర్ అధికారి మాహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఖూ=ా శీలం శ్రీనివాసరావు, విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండంట్ ఒని ఇస్మాయిల్, కల్లూరు మున్సిపాలిటీ 16 వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, రేటైర్డ్ లెక్చరర్ ఉబ్బన నాగరాజు, స్ఫూర్తి ఫౌండేషన్ లబ్ధిదారులు తల్లిదండ్రులు, విద్యార్థులు స్ఫూర్తి కమిటీ సభ్యులు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, చింతలపూడి కృష్ణ, ఉబ్బన వేణుబాబు, ఒని ముజీమ్,మద్రెలు వెంకటేశ్వరావు, ఇందూరి దేవేందర్, దామల దయాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ ఉయ్యూరీ శ్రీవ్యాల్ గారు మాట్లాడుతూ ప్రతీ తల్లిదండ్రులు ప్రస్తుతం వారి యొక్క పిల్లలను పెద్ద పెద్ద చదువులు చదివించదానికి కష్టాన్ని కూడా లెక్కచేయకుండా ఆస్తులు కంటే పిల్లలు చదువులే ముఖ్యం అని భావించిన తల్లిదండ్రులు వారి జీవితాన్ని కావ్వొత్తి లాగా కరిగిపోతు త్యాగం చేస్తున్నారు కనుక ఎన్ని జన్మలెత్తిన వారి ఋణం తీర్చలేము, కనుక వారి కష్టాన్ని వమ్ము చేయకుండా దీపం వెలుగు కారుచీకట్లను తొలగించే వెలుగుగా మారాలని, మంచి ఉద్యోగాల్లో సెటిల్ అయ్యి మీ తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని విద్యార్థులకు తెలుపుతూ ఇదే మా స్ఫూర్తి ఫౌండేషన్ కు ఇచ్చే పెద్ద రిటర్న్ గిఫ్ట్ అని శ్రీవ్యాల్ గారు తెలియచేసారు. అంతేకాకుండా రానున్న కాలంలో మన రాష్ట్రాల్లో

. **నేటి అలంకృత**

కల్లూరు స్థానిక విజ్ఞాన్ స్కూల్ నందు స్ఫూర్తి ఫౌండేషన్ తల్లి దండ్రులు సన్మానం ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో అతిథులు మున్సిపాలిటీ చైర్మన్ దారావత్ మోహన్ నాయక్,ూవీజ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, స్థానిక అంబేద్కర్ నగర్ జిల్లా అధికారులు జినుగు మరియన్న జిల్లా హార్టికల్చర్ అధికారి మాహబూబాబాద్, జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఖూ=ా శీలం శ్రీనివాసరావు, విజ్ఞాన్ స్కూల్ కరెస్పాండంట్ ఒని ఇస్మాయిల్, కల్లూరు మున్సిపాలిటీ 16 వార్డ్ కౌన్సిలర్ ఉబ్బన రాంబాబు, రేటైర్డ్ లెక్చరర్ ఉబ్బన నాగరాజు, స్ఫూర్తి ఫౌండేషన్ లబ్ధిదారులు తల్లిదండ్రులు, విద్యార్థులు స్ఫూర్తి కమిటీ సభ్యులు ఉబ్బన బాబురావు, జల్ది రామకృష్ణ, కొత్తపల్లి వెంకటేశ్వర్లు, చింతలపూడి కృష్ణ, ఉబ్బన వేణుబాబు, ఒని ముజీమ్,మద్రెలు వెంకటేశ్వరావు, ఇందూరి దేవేందర్, దామల దయాకర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమం లో స్ఫూర్తి ఫౌండేషన్ చైర్మన్ శ్రీ ఉయ్యూరీ శ్రీవ్యాల్ గారు మాట్లాడుతూ ప్రతీ తల్లిదండ్రులు ప్రస్తుతం వారి యొక్క పిల్లలను పెద్ద పెద్ద చదువులు చదివించదానికి కష్టాన్ని కూడా లెక్కచేయకుండా ఆస్తులు కంటే పిల్లలు చదువులే ముఖ్యం అని భావించిన తల్లిదండ్రులు వారి జీవితాన్ని కావ్వొత్తి లాగా కరిగిపోతు త్యాగం చేస్తున్నారు కనుక ఎన్ని జన్మలెత్తిన వారి ఋణం తీర్చలేము, కనుక వారి కష్టాన్ని వమ్ము చేయకుండా దీపం వెలుగు కారుచీకట్లను తొలగించే వెలుగుగా మారాలని, మంచి ఉద్యోగాల్లో సెటిల్ అయ్యి మీ తల్లిదండ్రులను మంచిగా చూసుకోవాలని విద్యార్థులకు తెలుపుతూ ఇదే మా స్ఫూర్తి ఫౌండేషన్ కు ఇచ్చే పెద్ద రిటర్న్ గిఫ్ట్ అని శ్రీవ్యాల్ గారు తెలియచేసారు. అంతేకాకుండా రానున్న కాలంలో మన రాష్ట్రాల్లో ఎన్జీవో వారి యొక్క అవసరం లేకుండా సొంతంగా చదివించుకునే పరిస్థితులు, అభివృద్ధి ఉండాలని ఎన్జీవోం వారి అవసరం ఉండకుండా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలుపుతూ, సభకు హాజరైన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.'ం వారి యొక్క అవసరం లేకుండా సొంతంగా చదివించుకునే పరిస్థితులు, అభివృద్ధి ఉండాలని ఎన్జీవోవారి అవసరం ఉండకుండా ఉండాలని కోరుకుంటున్నాను అని తెలుపుతూ, సభకు హాజరైన ప్రతీ ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపా

## మెగా ప్రిన్స్, మెగా హీరో వరుణ్ తేజ్ ని మర్యాదపూర్వకంగా కలిసిన కళ్యాణదుర్గం నియోజకవర్గ జనసేన సీనియర్ ముఖ్య నాయకులు వి.హెచ్.రాయుడు!!



కళ్యాణదుర్గం గోవిందు జులై 20మెగా ప్రిన్స్, మెగా హీరో వరుణ్ తేజ్ నటించిన "కొరియన్ కనకరాజు" నూతన సినిమా ప్రమోషన్స్ లో భాగంగా సాంగ్ లాంచ్ ఈవెంట్ సందర్భంగా.మెగా ప్రిన్స్, మెగా హీరో "వరుణ్ తేజ్" అనంతపురం విచ్చేసిన నేపథ్యంలో ఘన స్వాగతం పలికిన అనంతరం హోటల్ మాసినేని గ్రాండ్ లో కళ్యాణదుర్గం జనసేన సీనియర్ ముఖ్య నాయకులు వి.హెచ్.రాయుడు, మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.వరుణ్ తేజ్ చాలా ఆప్యాయతతో పలకరించి మాట్లాడడం చాలా సంతోషంగా అనిపించింది. ఈ సందర్భంగా ఈ సినిమా ఘన విజయం సాధించాలని కోరుకుంటూ, శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

## కాలేజీ బస్సును ఢీకొన్న ద్విచక్ర వాహనం -- ఇద్దరికి స్వల్ప గాయాలు



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 20కళ్యాణదుర్గం నుంచి అనంతపురానికి విద్యార్థులను తీసుకెళ్తున్న పివికెకె కళాశాల బస్సు రోడ్డు పక్కన ఆగి ఉన్న సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన ఓ ద్విచక్ర వాహనం బస్సును ఢీకొట్టింది.సమాచారం ప్రకారం, ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న వారు మద్యం మత్తులో ఉన్నట్లు స్థానికులు తెలిపారు.ఈ ఘటనలో బస్సులో ఉన్న విద్యార్థులకు ఎటువంటి ప్రమాదం జరగలేదు.ద్విచక్ర వాహనంపై ఉన్న ఇద్దరికి స్వల్ప గాయాలు కావడంతో స్థానికులు వెంటనే వారిని చికిత్స నిమిత్తం సమీప ఆసుపత్రికి తరలించారు.

## మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల తొలి రోజు నిరసన

### కళ్యాణదుర్గం--రాయదుర్గం డివిజన్ సిబ్బంది ఆర్డీవో కార్యాలయానికి ర్యాలీ



కళ్యాణదుర్గం ప్రతినిధి బి గోవిందు జులై 20 మల్టీపర్పస్ ఎక్స్టెన్షన్ ఆఫీసర్ల (ఎంపిఈఓ) సమస్యల పరిష్కారం కోసం కళ్యాణదుర్గం ఏడీఏ కార్యాలయం ఎదుట సోమవారం తొలి రోజు నిరసన కార్యక్రమం నిర్వహించారు. కళ్యాణదుర్గం, రాయదుర్గం డివిజన్‌లకు చెందిన సిబ్బంది పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రభుత్వం ప్రభుత్వ అధికారులకు వినిపించేలా నినాదాలు చేశారు.ఉద్యోగులు 12 ఏళ్లుగా ఒకే వేతనంతో పనిచేస్తున్నామని, ప్రస్తుతం అందుతున్న రూ.35 వేల వేతనాన్ని తగ్గించకుండా పెంచాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, మహిళా ఉద్యోగులకు చైల్డ్ కేర్ సెలవులు మంజూరు చేయాలని, ఐదు నెలలుగా పెండింగ్‌లో ఉన్న జీతాలను వెంటనే విడుదల చేయాలని కోరారు.అనంతరం నిరసన ర్యాలీగా ఆర్డీవో కార్యాలయానికి వెళ్లి తమ సమస్యలను వినతిపత్రం ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. సమస్యలు వెంటనే పరిష్కరించకపోతే మంగళవారం నుంచి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.రాష్ట్ర అధ్యక్షుడు నాగరాజు ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించగా, రెండు డివిజన్‌ల నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో నరసింహారాజు,మోహన్,నరేష్, తిరుపతి, గంగాభవాని, హిమబిందు, నవనీత తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ సెక్రెటరీ గ్రామంలో ఉన్న డ్రైనేజీలలో చెత్తాచెదారం మురికి నీరు క్లీన్ చేపిస్తున్న సెక్రటరీ





ఏలూరు జిల్లా,కామవరపుకోట ,జులై 20 )ఏలూరు జిల్లా కామవరపుకోట మండలం తడికలపూడి గ్రామంలో పంచాయతీ సెక్రెటరీ నాగరాజు ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న డ్రైనేజీలలో చెత్తాచెదారం మురికినీరుతో నిండిపోయిన డ్రైనేజీలను ఈరోజు సెక్రెటరీ నాగరాజు డ్రైనేజీ పూడికలు తీయించడం జరుగుతుంది డ్రైనేజీలలో మురుకు నీరు నిలువ ఉండటం వల్ల దోమలు ఏర్పడటం మలేరియా డెంగ్యూ వంటి వ్యాధులు రావడం జరుగుతుంది ముందస్తు జాగ్రత్తగా వర్షాలు పడకముందే ఈరోజు డ్రైనేజీ పూడికలు తడికలపూడి గ్రామంలో ఎస్సీ కాలనీ ఏరియాలో పరిశుభ్రం చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ పారిశుధ్య కార్మికులు పాల్గొని డ్రైనేజీ పూడికలు తీశారు.

## పాతూరు ప్రసన్న ఇళ్లకు అగ్ని ప్రమాదం జరిగింది .



ఏలూరు జిల్లా ,కామవరపుకోట ,జులై 20 ఎంపీపీ విజయలక్ష్మి ఆర్థికసాయం అందజేత పాతూరు : ప్రసన్న ఇళ్లు అగ్నికి దగ్ధం అయిన విషయం తెలుసుకున్న ఎంపీపీ మేడవరపు విజయలక్ష్మి అశోక్ అందించిన రు. 5000 వేల ఆర్థికసాయాన్ని వైసీపీ నాయకులు, కార్యకర్తల ద్వారా అందజేశారు. సోమవారం ఉదయం పాతూరులోని ప్రసన్న ఇంటికి వెళ్లిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు ప్రసన్నకు ధైర్యం చెప్పి ఆర్థిక సాయం అందజేశారు. కార్యక్రమంలో మిడతా రమేష్ మాజీ ఉప సర్పంచ్ మేడూరి రంగబాబు మాజీ వార్డు మెంబర్లు యర్రా ఆదినారాయణ ఘంటా భాస్కరరావు డాక్టర్ తమ్మిశెట్టి లక్ష్మయ్య యువనేత ఆరుమళ్ల ధర్మ చుక్కల్ల కొండ- తుమ్మలపల్లి శ్రీను గారు - ఆకుల అప్పారావు - మండల వైసీపీ యువజన విభాగం అధ్యక్షులు చింతనబోయిన సుబ్రహ్మణ్యం యాదవ్ తాడిచర్ల మోహన్ వేటా దుర్గారావు కాళాబత్తుల ప్రశాంత్ అడవికొట్టు దుర్గారావు - సహదేవుడు పాల్గొన్నారు. చింతనబోయిన సుబ్రహ్మణ్యం యాదవ్ ఓ బియ్యం కట్ట ప్రసన్న కి అందించారు .

# జీవో 396 రద్దు చేయాలి.. లేదంటే పోరాటం ఉధృతం కళ్యాణదుర్గంలో డాక్యుమెంట్ రైటర్స్ పెన్‌డౌన్..

### సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట నిరసన




కళ్యాణదుర్గం ఆర్టీఐ ఎక్స్ ప్రెస్ న్యూస్ ప్రతినిధి బి గోవిందు జులై 20రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో నెం.396ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ కళ్యాణదుర్గం రెవెన్యూ దస్తావేజు లేఖరుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సోమవారం సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఎదుట డాక్యుమెంట్ రైటర్లు భారీ నిరసన చేపట్టారు. రాష్ట్ర సంఘం పిలుపు మేరకు ఈ నెల 31వ తేదీ వరకు నిరవధిక 'పెన్‌డౌన్' కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నట్లు ప్రకటించారు. దీంతో సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద నిరసన నినాదాలతో సందడి నెలకొంది.ఈ సందర్భంగా సీనియర్ డాక్యుమెంట్ రైటర్ బోయ శ్రీనివాసులు, వడ్డే ఆనంద్ రాజు, నాగభూషణ ,రమేష్ ,కరుణాకర్ , గౌని మంజునాథరెడ్డి,రామమూర్తి, ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, 1872 నుంచి కొనసాగుతున్న దస్తావేజు లేఖరుల వ్యవస్థను నిర్వీర్యం చేసేలా జీవో 396 ఉందని మండిపడ్డారు. ప్రైవేట్ భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఈ విధానం అమల్లోకి వస్తే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది మంది డాక్యుమెంట్ రైటర్ల కుటుంబాలు ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.రిజిస్ట్రేషన్ వ్యవస్థలో గోప్యత, పారదర్శకత దెబ్బతినే అవకాశం ఉందని, ప్రజలకు కూడా ఇబ్బందులు తప్పవని పేర్కొన్నారు. దస్తావేజు లేఖరుల హక్కుల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడబోమని, అవసరమైతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం జీవోను వెంటనే ఉపసంహరించుకునే వరకు పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్, రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ తక్షణమే జోక్యం చేసుకుని జీవో నెం.396ను రద్దు చేసి దస్తావేజు లేఖరుల జీవనోపాధిని కాపాడాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో డాక్యుమెంట్ రైటర్స్ పాల్గొన్నారు.

## ప్రసన్న కుటుంబానికి తడికలపూడి మానవత శాఖ సాయం



ఏలూరు జిల్లా ,తడికలపూడి ,జులై 20పాతూరు అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన ప్రసన్న కుటుంబానికి తడికలపూడి మానవశాఖ రు. 5000 ఆర్థిక సాయం అందజేత అగ్ని ప్రమాదం జరిగిన విషయం సుభాష్ - మధు కె.కోట అప్‌డేట్స్ మరియు దినపత్రికల ద్వారా తెలుసుకున్న తడికలపూడి మానవత సభ్యులు వెంటనే స్పందించారు. సోమవారం ఉదయం మానవత సభ్యులు ప్రసన్న ఇంటికి విచ్చేసి రు. 5000 వేలు ఆర్థిక సాయం.. 5 దుప్పట్లు అందజేసి ధైర్యం చెప్పారు

### కార్యక్రమంలో

1) మానవత తడికలపూడి శాఖ అధ్యక్షులు మిరియాల చంద్రశేఖర్ 2) జిల్లా కార్యవర్గ సభ్యులు నెక్కలపూడి సురేష్ 3) మానవత తడికలపూడి శాఖ చైర్మన్ కరుటూరి గంగాధర ప్రసాద్ 4) మానవత సెక్రటరీ వాడపల్లి శివ 5) మానవత ఆత్మీయ కమిటీ వైస్ చైర్మన్ మెరుగు సుందరరావు 6) డైరెక్టర్ సత్యనారాయణ 7) కోలా శ్రీనివాసరావు 8) పెరవలి శ్రీను 9) మలకలపల్లి రాఘవయ్య 10) కామవరపుకోట మానవత నుంచి సాయిన కనకరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి జిల్లా యాదవ సమాజం అండ..!



శ్రీకాకుళం జిల్లా పలాస 20పలాస--కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలోని సూదికొండ గ్రామంలో ఇటీవల దురదృష్టవశాత్తు మరణించిన దుబ్బ దానయ్య గారి కుటుంబాన్ని ఈరోజు జిల్లా యాదవ కుల



సభ్యులతో కలిసి పరామర్శించడం జరిగింది.ఈ సందర్భంగా ఇంతకముందే ఆ కుటుంబాన్ని కలిసి తమ వంతు ఆర్థిక భరోసా కల్పిస్తామని చెప్పిన విధంగా, బాధిత కుటుంబ సభ్యులకు మనోధైర్యం కల్పించి, వారి కష్టకాలంలో అండగా నిలవాలనే సంకల్పంతో నా ఆధ్వర్యంలో జిల్లా యాదవ సమాజం తరఫున రూ.1,25,000/- (ఒక లక్ష ఇరవై ఐదు వేల రూపాయలు) నగదు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.ఈ సహాయానికి తమ వంతు సహకారం అందించిన జిల్లా యాదవ సమాజ సభ్యులందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు. కష్టాల్లో ఉన్న కుటుంబానికి తోడుగా నిలవడం మనందరి సామాజిక బాధ్యత.దుబ్బ దానయ్య గారి కుటుంబానికి న్యాయం జరిగే వరకు, వారికి అవసరమైన సహకారం అందే వరకు మా మద్దతు నిరంతరం కొనసాగుతుంది.ఈ కార్యక్రమంలో జిల్లా యాదవ కుల పెద్దలు, కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, తదితరులు పాల్గొన్నారు.

## కౌతాళంలో బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ఏర్పాటు చేయాలని సబ్ కలెక్టర్‌కు వినతి



కౌతాళం, (ప్రతినిధి జూలై 20) కౌతాళం మండలంలో బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్‌ను తక్షణమే ఏర్పాటు చేయాలని కోరుతూ కౌతాళం వాసులు సోమవారం సబ్ కలెక్టర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కౌతాళం మండలానికి చెందిన అనేక మంది బీసీ బాలికలు ఉన్నత విద్యను అభ్యసించేందుకు ఇతర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. స్థానికంగా బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ లేకపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థినులు వసతి, రవాణా సమస్యలతో పాటు అదనపు ఆర్థిక భారం ఎదుర్కొంటున్నారని వివరించారు.మండల కేంద్రంలో బీసీ వెల్ఫేర్ బాలికల హాస్టల్ ఏర్పాటు చేస్తే గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థినులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, వారి విద్యాభివృద్ధికి ఇది దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి అవసరమైన చర్యలు చేపట్టాలని సబ్ కలెక్టర్‌ను కోరారు.వినతిపత్రాన్ని స్వీకరించిన సబ్ కలెక్టర్ సంబంధిత శాఖ అధికారులతో చర్చించి ప్రభుత్వ దృష్టికి ఈ ప్రతిపాదనను తీసుకెళ్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.ఈ కార్యక్రమంలో కౌతాళం మండలానికి చెందిన పలువురు గ్రామ పెద్దలు, ప్రజాప్రతినిధులు, యువకులు, విద్యార్థుల తల్లిదండ్రులు మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీల భూ సమస్యలు పరిష్కరించేంతవరకు పోరాటం

### కళ్యాణదుర్గం ఆర్డీవో కార్యాలయం ముందు జేఏసీ ఆధ్వర్యంలో ధర్నా



కళ్యాణదుర్గం గోవిందు జులై 20ఎస్సీ ఎస్టీల భూ సమస్యలు వెంటనే పరిష్కరించాలని లేదంటే పెద్ద ఎత్తున ఆందోళనలకు సిద్ధమవుతామని ఎస్సీ,ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకేరి పేర్కొన్నారు. సోమవారం కళ్యాణదుర్గం పట్టణ కేంద్రంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయం చేరుకొన్నారు.జేఏసీ తాలూకా అధ్యక్షులు చెలిమప్ప అధ్యక్షతన ధర్నా జరిగింది.ఈ సందర్భంగా సాకే హరి, చెలిమప్ప మాట్లాడుతూ.దళిత గిరిజనులకు సంబంధించి వ్యవసాయ భూములు,ఇళ్లస్థలాలు,స్మశాన వాటిక సమస్యలు అధికంగా ఉన్నాయని వాటిని వెంటనే






పరిష్కరించకపోతే తాహసిల్దార్,ఆర్డీవో కార్యాలయాలు ముట్టడిస్తామని హెచ్చరించారు. ఏళ్ల తరబడి భూ సమస్యల పరిష్కారం కోసం ఎస్సీ ఎస్టీలు కాళ్లు అరిగేలా తిరుగుతున్న పట్టించుకోకపోవడం అన్యాయమన్నారు.దళితుల భూములు దౌర్జన్యంగా ఆక్రమించుకొని వారి మీద దాడులు చేసే పరిస్థితి గ్రామాల్లో ఉందన్నారు.చస్తే పూడ్చుకోవడానికి స్మశాన వాటికలు లేని గ్రామాలు ఉన్నాయంటే భారత దేశ అభివృద్ధి ఏ పార్టీతో అర్థం చేసుకోవచ్చన్నారు. కుల వివక్షత నానాటికి పెరిగిపోతూ దళితుల పట్ల అసభ్యకర పదజాలంతో దూషిస్తూ దాడులు జరిగితే పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పట్టించుకోవడంలేదని దళితులపైన కౌంటర్ కేసులు నమోదు చేయడం సమంజసం కాదన్నారు. దళిత గిరిజనులపై జరుగుతున్న దాడులు దౌర్జన్యాలు అత్యాచారాలపై రాజకీయ నాయకులు అధికారులు వ్యవహార తీరు ఒకేలా ఉందన్నారు. న్యాయమైన సమస్యలు పరిష్కారం చేద్దాం పెద్ద ఎత్తున ఆందోళన ఉద్యమాలకు సిద్ధపడాలని పిలుపునిచ్చారు.ధర్నాకు మద్దతుగా వివిధ సంఘాల నాయకులు అచ్యుత్ సిపిఎం తాలూకా కార్యదర్శి జి ఎస్ ఎస్ రాష్ట్ర అధ్యక్షులు తిప్పే నాయక్ ఎరుకల సంఘం తాలూకా అధ్యక్షులు సుబ్బరాయుడు ప్రసంగించారు. ధర్నాలు రాయదుర్గం జేఏసీ తాలూకా అధ్యక్షులు రాయంపల్లి కృష్ణప్ప కళ్యాణ్ దుర్గం మండలం జేఏసీ అధ్యక్షులు మల్లేపల్లి మధు,కంబదూరు మండల అధ్యక్షులు కురాకులపల్లి గోపాల్, కుందుర్పి మండల అధ్యక్షులు మారుతి,బ్రహ్మసముద్రం మండల అధ్యక్షులు వన్నూరు స్వామి, సెట్టూరు మండల అధ్యక్షులు వెంకటేశులు జేఏసీ నాయకులు కంబదూరు బాలు,బ్యాంకు నారాయణ, లక్ష్మీ దేవి, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీకే లింకులు ఓపెన్ చేయొద్దు - సీఐ పులి శేఖర్ హెచ్చరిక



పత్తికొండ, "తల్లికి వందనం", ఏపీకే "ఆర్టీఓ చలానా" పేరుతో మొబైల్ కు వచ్చే ఏపీకి లింకులను ఎట్టి పరిస్థితుల్లోనూ ఓపెన్ చేయొద్దని పత్తికొండ సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి శేఖర్ ప్రజలకు సూచించారు.సైబర్ నేరగాళు ప్రభుత్వ పథకాల పేరుతో, పోలీస్, ఆర్టీఓ చలానాల పేరుతో నకిలీ లింకులు పంపి మోసం చేస్తున్నారని తెలిపారు. ఆ లింకులు క్లిక్ చేయగానే బ్యాంక్ వివరాలు, ఫ్యా లు చోరీ అయ్యే ప్రమాదం ఉందన్నారు.మన సర్కిల్ పరిధిలోని ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఎవరైనా అనుమానాస్పద లింకులు, మెసేజ్ లు వస్తే వెంటనే డిలీట్ చేయాలని కోరారు."ఏదైనా అనుమానం వస్తే తమ పరిధిలోని పోలీస్ స్టేషన్ ను సంప్రదించండి. మోసపోయిన వెంటనే 1930 కు కాల్ చేయండి" అని సీఐ పులి శేఖర్ స్పష్టం చేశారు.

## స్థానిక ఎన్నికల్లో వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించాలి - జిట్టా నగేష్ యాదవ్



తుగ్గలి , జూలై 20రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీని భారీ మెజార్టీతో గెలిపించేందుకు ప్రతి కార్యకర్త కష్టపడి పనిచేయాలని కర్నూలు జిల్లా వైసీపీ ఉపాధ్యక్షులు జిట్టా నగేష్ యాదవ్ పిలుపునిచ్చారు.వైసీపీ అధ్యక్షులు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు జిల్లాలో పార్టీని మరింత బలోపేతం చేయాలని అన్నారు. గ్రామ స్థాయి నుంచే కార్యకర్తలు చురుగ్గా ఉండి, ప్రజల్లోకి వెళ్లి పార్టీ విధానాలను వివరించాలని సూచించారు."ఎక్కడా రాజీ లేకుండా ఏకపక్షంగా వైసీపీ అభ్యర్థులను గెలిపించాలి. పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయమే మనందరి లక్ష్యం. అత్యధిక మెజార్టీతో గెలిపించే బాధ్యత ప్రతి ఒక్క కార్యకర్త తీసుకోవాలి" అని జిట్టా నగేష్ యాదవ్ స్పష్టం చేశారు.గతంలో జగన్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, నవరత్నాలను ప్రతి ఇంటికి తీసుకెళ్లాలి గుర్తుచేయాలని , ప్రస్తుత ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేయాలని కోరారు.బూత్ కమిటీలను యాక్టివ్ చేయాలని, యువత, మహిళలు, సీనియర్లను సమన్వయం చేసుకుని ఎన్నికల్లో గెలుపు సాధించాలని దిశానిర్దేశం చేశారు. కార్యకర్తలే పార్టీకి వెన్నెముక అని, అందరూ ఐక్యంగా ముందుకు సాగితే విజయం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.

# ఖమ్మం జిల్లా కొణిజర్ల మండలం అంజనాపురం గ్రామంలో సుమారు రూ.300 కోట్ల వ్యయంతో

ఏర్పాటు చేసిన గోద్రెజ్ ఇంటిగ్రేటెడ్ పామ్ ఆయిల్ పరిశ్రమను వ్యవసాయ శాఖ మంత్రి శ్రీ తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు ప్రారంభించారు.



కొణిజర్ల / అంజనాపురం :లోకల్ గైడ్ :ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం మాట్లాడుతూ..లి ఖమ్మం వంటి వ్యవసాయ ఆధారిత జిల్లాల్లో రైతులకు అధిక దిగుబడి, మెరుగైన ఆదాయాన్ని అందించే పంటగా ఆయిల్ పామ్‌కు అపార అవకాశాలు ఉన్నాయి.లి ఎల్‌నినో, వర్షాభావ పరిస్థితుల్లో కూడా రైతుకు స్థిరమైన ఆదాయాన్ని అందించే కమర్షియల్ పంటగా ఆయిల్ పామ్ నిలుస్తుంది. ఆయిల్ పామ్ సాగును ప్రోత్సహించేందుకు ప్రభుత్వం ఎకరాకు రూ.4 వేల నుంచి రూ.45 వేల వరకు సబ్సిడీ అందిస్తోంది. దేశంలో పెరుగుతున్న పామ్ ఆయిల్ అవసరాలను స్వదేశీ ఉత్పత్తితో తీర్చగలిగితే రైతుకు లాభం, దేశానికి విదేశీ మారకద్రవ్య ఆదా అనే ద్వంద్వ ప్రయోజనం చేకూరుతుంది. ఇప్పటివరకు మలేషియా, ఇండోనేషియా వంటి దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్న ఆయిల్ పామ్ విత్తనాలను భవిష్యత్తులో కొణిజర్ల నుంచే దేశానికి అందించే స్థాయికి తీసుకెళ్లడమే లక్ష్యం. ఈ పరిశ్రమలో సీడ్ జెనెటిక్స్, సీడ్ గార్డెన్, నర్సరీ, ఆర్ అండ్ డి, మిల్లింగ్, రిఫైనింగ్ వంటి సమగ్ర సౌకర్యాలు 113 ఎకరాల్లో ఏర్పాటు కావడం ద్వారా ఈ ప్రాంతం ఆగ్రో ఆధారిత పరిశ్రమలకు కేంద్రంగా అభివృద్ధి చెందనుంది.రైతు కేవలం పంట పండించే స్థాయిలోనే కాకుండా, విలువ ఆధారిత ఉత్పత్తులు, కమర్షియల్ వ్యవసాయం వైపు అడుగులు వేస్తేనే "రైతే రాజు" అనే భావన సాకారమవుతుందని ఉప ముఖ్యమంత్రి శ్రీ భట్టి విక్రమార్క మల్లు గారు పేర్కొన్నారు. రైతు సంక్షేమమే లక్ష్యంగా ఇందిరమ్మ ప్రజా ప్రభుత్వం రైతు భరోసా సహా పలు కార్యక్రమాల ద్వారా రైతాంగానికి అండగా నిలుస్తోందని ఆయన తెలిపారు.

# బుగ్గ దేవాలయంలో గంగమ్మకు పూజలు.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని కన్నాల గ్రామపంచాయతీ పరిధిలోని బుగ్గ దేవాలయంలో ఆషాడ మాసం సందర్భంగా గంగమ్మ తల్లికి పలువురు మహిళా భక్తులు సోమవారం ప్రత్యేక పూజలు చేశారు.ఈ సందర్భంగా ఆలయ సమీపంలోని కోనేరులో మహిళ భక్తులు పసుపు కుంకుమలతో పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బుగ్గ రాజేశ్వరస్వామి అన్న దాన ట్రస్ట్ ఛైర్ పర్సన్ మాసాడి శ్రీదేవి,కె జ్యోతి,గుగ్గిళ్ల సునీత రాజబాబు,అధిక సంఖ్యలో మహిళ భక్తులు పాల్గొన్నారు.

# గుండె వైపల్య రోగులలో గుండె పనితీరు మెరుగుపరిచే ప్రత్యేక చికిత్స

కన్సల్టెన్సీ కార్డియాలజీ ఎలక్ట్రో ఫిజియాలజిస్ట్ అండ్ హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్ట్ డాక్టర్ ఎం.ఎస్.చంద్రమౌళి




హనుమకొండ జిల్లా ప్రతినిధి,జూలై20(లోకల్ గైడ్ న్యూస్):యశోద హాస్పిటల్ లో కార్డియాక్ ఎలక్ట్రో ఫిజియోలజీ విభాగం గుండె స్పందనలో వచ్చే అసాధారణ నిర్ధారణ చికిత్స ప్రతి మనిషిలో గుండె వైపల్య గుండె పనితీరు మెరుగుపరిచే ప్రత్యేక చికిత్స అని అన్నారు. సోమవారం హనుమకొండ లోని యశోద క్లినిక్ లో మీడియా సమావేశం నిర్వహించి కన్సల్టెన్సీ కార్డియాలజీ ఎలక్ట్రో ఫిజియోలజిస్ట్ అండ్ హార్ట్ ఫెయిల్యూర్ స్పెషలిస్టు ఎమ్. ఎస్. చంద్రమౌళి మాట్లాడుతూ.. అత్యాధునిక మ్యాపింగ్ సిస్టం సహాయంతో నిర్వహించే ప్రత్యేక ప్రక్రియను మెట్రిక్లర్ టాకీ కార్డియా అబ్లేషన్ ప్రాణాపాయ గుండె స్పందన వ్యాధులకు అధునాతన చికిత్స ఫేస్ మేకర్ ఎంప్లాటేషన్ సిస్టం ఛాంబర్, డ్యూయల్ ఛాంబర్ కండక్షన్ సిస్టం ఫేసింగ్ పద్ధతులు లీడ్స్ ఫేస్ మేకర్ వైర్లు లేకుండా అమర్చే అత్యధిక ఆకస్మిక గుండె మరణాన్ని నివారించే ప్రాణ రక్షక పరికరం అని అన్నారు. గుండె స్పందనలో వచ్చే అసాధారణతలను చాలామంది సాధారణ సమస్యగా భావించి నిర్లక్ష్యం చేస్తానని అన్నారు. అయితే గుండె సమస్యకు ముందు తల తిరగడం స్పృహ కోల్పోవడం గుండె దడ లేదా శ్వాస ఇబ్బంది వంటి లక్షణాలు తీవ్రమైన రితం సమస్యలకు సంకేతాలు కావచ్చునని ఆధునిక ఎలక్ట్రో పిజియాలజీ చికిత్సల ద్వారా చాలామంది రోగులు పూర్తిస్థాయి ఆరోగ్యాన్ని తిరిగి పొందగలుగుతున్నారు. సరే అనే సమయంలో నిప్పులను సంప్రదించడం అత్యంత ముఖ్యమని అన్నారు. యశోద హాస్పిటల్ ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో సేవలు అందిస్తుందని అన్నారు. గుండె స్పందన సక్రమంగా ఉంటే జీవితం సురక్షితం ప్రతిస్పందన కాపాడటం మా బాధ్యత అని తెలిపారు.

# గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులు



బెల్లంపల్లి (లోకల్ గైడ్)మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి మండలంలోని తాళ్ల గురజాల గ్రామంలో సోమవారం సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా తాళ్ల గురజాల గ్రామ సర్పంచ్ వంగ రాములు మాట్లాడుతు గ్రామ అభివృద్ధే తమ లక్ష్యం అని,ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ముందుకు సాగుతామని అన్నారు.గ్రామ అభివృద్ధికి ఎమ్మెల్యే గడ్డం వినోద్ సహకారం మరువలేనిదని అన్నారు.గ్రామంలో ఎండి చాంద్ ఇంటి నుండి ఎండి ఇషాక్ ఇంటి వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించుకోవడం శుభ సూచకం అని అన్నారు.సీసీ రోడ్డు నిర్మాణానికి కృషి చేసిన తాళ్ళగురిజాల గ్రామ పాలకవర్గానికి మైనారిటీ సభ్యులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ డాకూరి సురేష్,పంచాయతీ కార్యదర్శి వరప్రసాద్,1వ వార్డు సభ్యులు ఆరెపల్లి వినీత్,3వ వార్డు సభ్యులు గొట్టిపర్తి కోటయ్య,కార్యకర్తలు సింగం బక్కన్న,ఎండి సలీం,మోటపోతుల శ్రీనివాస్ గౌడ్,గుమ్మడి దుర్గారాజు,ఒరెం లింగమూర్తి,మెరుగు బాపు తదితరులు పాల్గొన్నారు.

# వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అల్పాహారం పంపిణీ.




బెల్లంపల్లి (లోకల్ గైడ్)తిలక్ స్టేడియం వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత భాస్కర్ మనవరాలు కుమారి స్వర పుట్టినరోజు సందర్భంగా సభ్యులు సోమవారం అల్పాహారం పంపిణీ చేశారు.బెల్లంపల్లి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా మార్కెట్ ఏరియాలో భవన నిర్మాణ కార్మికులు,నిరుపేదలు,కూలీలు,ఆటో డ్రైవర్లు,బాటసారులు,చిరు వ్యాపారస్తులు సుమారు 300 మందికి ఉచితంగా అల్పాహారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తిలక్ గ్రౌండ్ వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు రంగ రామన్న,కంటెవాడ నాగేష్ కుమార్,కజ్జం రమేష్,గెల్లి జయరాం యాదవ్,పైడాకుల రాజన్న,ముత్తె వెంకట్ రాజం,బాల ప్రశాంత్,రేణుగుంట్ల నగేష్,కాసనగోట్ల శివ,మహేందర్ చౌదరి,పుల్లూరి వెంకటేష్,గురు స్వామి,గోరే బాయ్,భోగ శ్రీనివాస్,నాగుల లింగయ్య,భీముని కనకయ్యగౌడ్,కొయ్యడ శంకర్ గౌడ్,డోలి సుకుమార్,ఏనుగు నరేష్,పాంచాలపు శ్రీనివాస్,పుల్లూరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 22వ వార్డులో సిసి రోడ్డు పనులు ప్రారంభం.



బెల్లంపల్లి (లోకల్ గైడ్)బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని 22వ వార్డులో యుఐడిఎఫ్ నిధులు15లక్షలతో నూతన సీసీ రోడ్డు నిర్మాణ పనులను సోమవారం బెల్లంపల్లి మున్సిపల్ చైర్ పర్సన్ దావ స్వాతి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు వార్డులో పూర్తిస్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.వార్డుల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని,పూర్తిస్థాయిలో నాణ్యతతో కూడిన నిర్మాణ పనులు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ లు పీక ఎల్ల బాయ్,జంగం కల్పన,కాంగ్రెస్ నాయకులు దావ రమేష్,కంకటి శ్రీనివాస్,పీక లక్ష్మణ్,నీలీ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# కూలుతున్న పైకప్పు.. వణుకుతున్న పసిప్రాణాలు!







"మాకంటే చిన్న పిల్లలకైనా కొత్త బడి కట్టించండి సార్..!"

కన్నీరు పెట్టిస్తున్న కిషన్ నగర్ జెడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఆవేదన

కూలుతున్న పైకప్పు.. నెత్తిపై పడుతున్న పెచ్చులు

తరగతి గదిలో వాన.. బయట కోతుల భయం.. ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకుని చదువులు

ఇప్పటికే పలువురు విద్యార్థులకు, ఆయమ్మకు తీవ్ర గాయాలు

స్పందించి న్యాయం చేయాలని వేడుకుంటున్న పసిప్రాణాలు.. చోద్యం చూస్తున్న అధికారులు











## పదవ తరగతి విద్యార్థి రెహాన్

చదువుకోవాలా? లేక ఏ క్షణాన పైకప్పు మీద పడుతుందోనన్న ప్రాణ భయంతో బిక్కుబిక్కుమంటూ బతకాలా?




## తొమ్మిదో తరగతి విద్యార్థిని సాయి వైష్ణవి

"అన్ని స్కూళ్లలో వర్షం పడితే లోపలికి వెళ్లి చదువుకుంటారు, కానీ మా స్కూల్లో వర్షం పడితే బయటికి వెళ్లి చదువుకోవాలి"




## పదవ తరగతి విద్యార్థి విట్యాల హర్షవర్ధన్

"మాకైతే స్కూల్ లేకున్నా సరే గానీ, మా తర్వాత వచ్చే చిన్న పిల్లలకైనా మంచి కొత్త స్కూల్ కావాలి కదా సార్"

రంగారెడ్డి జిల్లా (లోకల్ గైడ్)ఫరూఖ్ నగర్ మండలం కిషన్ నగర్ గ్రామంలో బడికి వెళ్తే తిరిగి ప్రాణాలతో వస్తామో రామో అన్న భయం.. కూర్చొని చదువుకుందామంటే నెత్తి మీద ఉరుస్తున్న వాన, ఊడి పడుతున్న పైకప్పు పెచ్చులు.. ప్రాణభయంతో బయటకు పరుగులు తీస్తే కోతుల దాడులు.. ఇది రంగారెడ్డి జిల్లా, ఫరూక్ నగర్ మండలం కిషన్ నగర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (గ్రానా)లో విద్యార్థులు ఎదుర్కొంటున్న నరకం. పాలకుల నిర్లక్ష్యం, అధికారుల అలసత్వం వల్ల పసిపిల్లల ప్రాణాలు గాల్లో దీపాల్లా మారాయి. అధికారులు స్పందించి తమకు న్యాయం చేయాలని, సురక్షితమైన భవనం నిర్మించాలని ఆ చిన్నారులు కన్నీరుమున్నీరుగా వేడుకుంటున్న తీరు ప్రతి ఒక్కరినీ కలచివేస్తోంది."“మా తర్వాత వచ్చే పిల్లలకైనా భవిష్యత్తు ఉండాలి..”"మా బడి పైకప్పు పెచ్చులు ఊడిపడి ఇప్పటికే నలుగురైదుగురు విద్యార్థుల తలలు పగిలాయి. మొన్నటికి మొన్న ఆయమ్మ పై కూడా పడ్డాయి, ఆమెకు మెద దగ్గర తీవ్ర గాయమై ఆసుపత్రి పాలైంది. పది రోజులైనా ఆమె బడికి రాలేదు. మాకంటే చిన్న పిల్లల మీద ఈ స్లాబ్ పడితే వాళ్ళ పరిస్థితి ఏంటి? భయపడుతూ చదువుకోలేకపోతున్నాం. వెంటనే కొత్త భవనం మంజూరు చేయాలి" అని పదవ తరగతి విద్యార్థి రెహాన్ ఆవేదన వ్యక్తం చేశాడు.మరో టెన్త్ క్లాస్ విద్యార్థి హర్షవర్ధన్ మాట్లాడుతూ.. "పెచ్చులు ఊడిపడటంతో ఆయమ్మకు ఏకంగా మూడుసార్లు గాయాలయ్యాయి. మా కళ్లెదుటే ఇదంతా జరుగుతోంది. మాకు స్కూల్ లేకపోయినా పర్వాలేదు, కానీ మా తర్వాత వచ్చే చిన్న పిల్లలకైనా భవిష్యత్తులో ఓ మంచి కొత్త స్కూల్ కట్టించండి సార్" అని అధికారులను వేడుకున్నాడు. తమ ప్రాణాల కంటే తోటి పిల్లల భవిష్యత్తు కోసం ఆ విద్యార్థి పడుతున్న తపన అధికారుల నిర్లక్ష్యానికి చెంపపెట్టులాంటిది.

లోపల ఉంటే వాన.. బయటకొస్తే కోతులు'

తొమ్మిది, ఎనిమిదో తరగతులు చదువుతున్న విద్యార్థినులు సాయి వైష్ణవి, వైశాలి చెప్పిన మాటలు అక్కడి భయానక వాతావరణాన్ని కళ్లకు కడుతున్నాయి. "వాన పడితే అన్ని స్కూళ్లలో పిల్లలు లోపలికి వెళ్లి చదువుకుంటారు. కానీ మా స్కూల్ ఉరుస్తుంది కాబట్టి మేము వాన వస్తే బయటికి పరుగెత్తాలి. బయట కూర్చుందామంటే కోతుల గుంపులు వచ్చి భయపెడుతున్నాయి. ఉపాధ్యాయులకు, విద్యార్థులకు మస్తు గాయాలవుతున్నాయి. ఇంత కష్టంగా ఉన్న ఈ పురాతన కాలం నాటి బిల్డింగ్‌లో మేం ఎలా చదువుకోవాలి?" అని వారు అమాయకంగా అడుగుతున్న ప్రశ్నలకు బదులిచ్చే నాథుడే కరువయ్యాడు.

**బోర్డులకే పరిమితమైన చారిటబుల్ ట్రస్టులు**

బడి బయట గోడల మీద మాత్రం "బిల్డింగ్ బ్లాక్స్ – బంగారు తల్లి చారిటబుల్ ట్రస్ట్ వారి సహకారంతో.." అని పెద్ద అక్షరాలతో రంగులు వేసి రాసి ఉంది. ప్రాణాలు అరచేతిలో పెట్టుకుని చదువుకుంటున్న ఈ పిల్లల దుస్థితి, కూలడానికి సిద్ధంగా ఉన్న ఈ భవనం ఆ ట్రస్ట్ వారికి ఎందుకు కనిపించడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. కేవలం పేరు కోసం బోర్డులు వేసుకోవడం కాకుండా, నిజంగా సేవాభావం ఉంటే ఆ ట్రస్ట్ వారు ఈ భవన నిర్మాణానికి ఎందుకు ముందుకు రావడం లేదన్నది మిలియన్ డాలర్ల ప్రశ్న.

**అధికారుల్లో చలనం వచ్చేది ఎప్పుడు? న్యాయం జరిగేదెన్నడు?**

చిన్నారుల ఆవేదన చూస్తుంటే విద్యావ్యవస్థపైనే నమ్మకం సన్నగిల్లుతోంది. ఒక పక్క ఉపాధ్యాయులకు, విద్యార్థులకు గాయాలవుతున్నా విద్యాశాఖ అధికారులు కనీసం అటువైపు కన్నెత్తి చూడకపోవడం దారుణం. ఏదైనా ఘోరం జరిగి పసి ప్రాణాలు పోయాక తూతూ మంత్రంగా పరామర్శించడం కాదు.. తక్షణమే విద్యాశాఖ ఉన్నతాధికారులు, జిల్లా కలెక్టర్ స్పందించాలి. కిషన్ నగర్ జెడ్పీహెచ్ఎస్ కు నూతన భవనాన్ని మంజూరు చేసి, ఈ విద్యార్థుల ప్రాణాలకు రక్షణ కల్పించాలి. అప్పుడే ఈ పసిపిల్లలకు నిజమైన న్యాయం జరుగుతుంది.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\